పేజీలు :12
వెల :5/-
జాతీయ తెలుగు దినపత్రిక
www.mediatodaydaily.com

# మీడియా టుడే

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక :168 ఆదివారం 20-10-2025 పేజీలు 12 వేల 5/-

## దానంపై తీర్పు రాజ్యాంగ విజయం

**కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల ఫిరాయింపు**

**బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు కాంగ్రెస్ ఎంపీ టికెట్**

**ఎలా ఇచ్చారో రాహుల్ చెప్పాలి: కిషన్‌రెడ్డి**



**హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 19 మీడియా టుడే**
ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ విజయమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఈ తీర్పుతో ఫిరాయింపు రాజకీయాలకు పాల్పడుతున్న కాంగ్రెస్, బీఆర్ఎసల బండారం బట్టబయలైందని పేర్కొన్నారు. తమ రాజకీయ అవసరాల కోసం బరితెగించి చట్టాలను ఉల్లంఘించడం ఇప్పటికైనా మానాలని హితవు పలికారు. ఈ చరిత్రాత్మక తీర్పును 4 కోట్ల మంది తెలంగాణ ప్రజలు స్వాగతిస్తున్నారని పేర్కొన్నారు. శనివారం ఆయన మాదాపూర్‌లోని ఓ హోటల్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నాడు కేసీఆర్ కాంగ్రెస్ తరపున గెలిచిన సబితా ఇంద్రారెడ్డిని కనీసం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయించకుండానే బీఆర్ఎ?సలో చేర్చుకుని మంత్రి పదవి ఇచ్చారని, ఇప్పుడు కాంగ్రెస్ అదే అడుగుజాడల్లో నడుస్తోందన్నారు.

# సుప్రీంకు దానం

**హైకోర్టు అనర్హత వేటుపై స్పెషల్ లీవ్ పిటిషన్**

**ప్రతివాదిగా బీజేఎల్పీ నేత ఏలేటి పేరు**

**రేపు సుప్రీంకోర్టులో ప్రస్తావించే అవకాశం**

**శనివారమే కేవియట్ వేసిన ఏలేటి**

**స్పీకర్ కార్యాలయానికి హైకోర్టు తీర్పు కాపీ**

**2 రోజుల్లో ఎన్నికల సంఘానికి సమాచారం?**

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 19 మీడియా టుడే**
పార్టీ ఫిరాయించారంటూ తనపై తెలంగాణ హైకోర్టు వేసిన అనర్హత వేటును సవాలు చేస్తూ ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. శనివారం సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. ఇందులో బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డిని ప్రతివాదిగా చేర్చారు. ఈ అంశాన్ని సోమవారం దానం నాగేందర్ తరపు న్యాయవాదులు సీజేఐ ధర్మాసనం ముందు ప్రస్తావించే అవకాశం ఉంది. దానం దాఖలు చేసిన ఎస్ఎల్పీపై నిర్ణయం తీసుకునే ముందు తమ వాదనలు వినాలని శనివారం ఏలేటి మహేశ్వర్‌రెడ్డి కేవియట్ దాఖలు చేశారు. తమ వాదనల అనంతరం తీర్పు ఇవ్వాలని కేవియట్‌లో కోరారు. హైకోర్టు తీర్పు వచ్చిన రోజే బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి సుప్రీంకోర్టులో కేవియట్ వేశారు. బీఆర్ఎస్ నుంచి గెలిచిన దానం నాగేందర్ పార్టీ ఫిరాయించారని, ఆయనపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ 2024లో స్పీకర్‌కు ఫిర్యాదు చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ అంశంపై విచారణ జరిపిన స్పీకర్ ప్రసాదరావు ఎమ్మెల్యే దానం నాగేందర్ చట్ట పరంగా పార్టీ ఫిరాయింపులకు పాల్పడలేదని ఈ ఏడాది మార్చి 11న తీర్పు వెలువరించారు. దీన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బీజేపి ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డిలు హైకోర్టులో సవాల్ చేశారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు సీజే బెంచ్ దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేసింది.



**స్పీకర్‌కు అందిన హైకోర్టు కాపీ**
హైకోర్టు తీర్పు కాపీ అధికారికంగా స్పీకర్ కార్యాలయానికి చేరింది. స్పీకర్ కార్యాలయం తీర్పు కాపీని పరిశీలించి తదుపరి చర్యల నిమిత్తం రెండు రోజుల్లో ఎన్నికల సంఘానికి(ఈసీఐ)కి పంపే అవకాశం ఉంటుందని తెలిసింది.ఖ

## క్రైస్తవం నుంచి తిరిగొస్తే మళ్లీ ఎస్సీ హోదా

**పిటిషనర్‌కు ఆ సర్టిఫికెట్ పొందే హక్కు ఉందని**

**స్పష్టం చేసిన మద్రాస్ హైకోర్టు**



**చెన్నై,సెప్టెంబరు 19 : మీడియా టుడే**
క్రైస్తవ మతం నుంచి తిరిగి హిందూమతంలోకి మారిన వ్యక్తికి ఎస్సీ సర్టిఫికెట్ పొందే హక్కు ఉందని మద్రాస్ హైకోర్టు స్పష్టం చేసింది. ఎస్సీగా ఆయన కుల ధ్రువీకరణపత్రం చెల్లదంటూ జిల్లా విజిలెన్స్ కమిటీ జారీ చేసిన ఉత్తర్వులను హైకోర్టు రద్దు చేసింది. తిరువణ్ణామలైకి చెందిన రవికుమార్ ఎస్సీ రిజర్వేషన్ ఆధారంగా కస్టమ్స్ శాఖలో ఉద్యోగం పొంది అసిస్టెంట్ కమిషనర్‌గా పని చేశారు. ఈ ఏడాది మేలో ఆయన రిటైర్మెంట్ సమయంలో కులధ్రువీకరణ పత్రంపై విచారణ జరిగింది. రవికుమార్, అతని కుటుంబ సభ్యులు మంచి ఛాయ, పొడవు, దృఢమైన శరీరం కలిగి ఉన్నారని, తమిళం, ఇంగ్లీషు మాట్లాడుతున్నారని చెప్పి జిల్లా విజిలెన్స్ కమిటీ ఆయనను క్రైస్తవుడిగా ప్రకటించింది. ఆయన ఎస్సీ సర్టిఫికెట్ చెల్లదని ఉత్తర్వులు జారీ చేసింది. దీన్ని రవికుమార్ హైకోర్టులో సవాల్ చేశారు. విచారణ జరిపిన ధర్మాసనం.. పిటిషనర్ హిందూ దేవుళ్లను పూజిస్తున్నాడా? లేదా? హిందూ సమాజం ఆయనను అంగీకరించిందా? లేదా? అనే విషయాలపై విజిలెన్స్ కమిటీ విచారణ జరిపి ఉంటే సరైన నిర్ణయం వెలువడేదని పేర్కొంది.

# ప్రజా సేవే దేశ సేవ!

**'పౌరులే ఫస్ట్' అనే దృక్పథం అవసరం**

**సమర్థత, నిజాయితీతో వ్యవహరించాలి**

**ప్రజాసంక్షేమంపై ప్రధానంగా దృష్టి పెట్టాలి**

**కొత్తగా ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన వారికి ప్రధాని మోదీ సూచన**

**20వ రోజ్‌గార్ మేళాలో 51 వేల మందికి నియామక పత్రాలు అందజేత**



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 19: మీడియా టుడే**
దేశాన్ని 2047 నాటికి వికసిత్ భారత్‌గా మార్చే ప్రయాణంలో యువతదే కీలక పాత్ర అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రభుత్వంలో కొత్తగా ఉద్యోగాలు పొందిన వారు సమర్థత, నిజాయితీతో ప్రజలకు సేవలందించాలని, ప్రజా సంక్షేమంపై దృష్టి సారించాలని ఉద్బోధించారు. ప్రజా సేవను దేశ సేవగా భావించాలని, పౌరులకు ప్రాధాన్యతనిచ్చే దృక్పథం (సిటిజన్ ఫస్ట్ అప్రోచ్)తో విధులు నిర్వర్తించాలని కోరారు. శనివారం దేశవ్యాప్తంగా 45 ప్రాంతాల్లో నిర్వహించిన 20వ రోజ్‌గార్ మేళాలో 51వేల మందికిపైగా యువత కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల నియామకపత్రాలు అందుకున్నారు. రెవెన్యూ, ఆర్థిక, రైల్వే, హోం, ఆరోగ్యం తదితర కేంద్ర ప్రభుత్వ శాఖలు, విభాగాల్లో వీరు సేవలందించనున్నారు. రోజ్‌గార్ మేళా ద్వారా ఇప్పటి వరకూ ఉద్యోగాలు పొందిన వారి సంఖ్య సుమారు 12.75 లక్షలకు చేరింది. నియామకపత్రాల అందజేత కార్యక్రమానికి ప్రధాని వర్చువల్‌గా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ కొత్తగా ఉద్యోగాలు పొందిన అభ్యర్థులు, వారి కుటుంబాలకు అభినందనలు తెలిపారు. ఈ విజయానికి అభ్యర్థుల కఠోర శ్రమతో పాటు వారి కుటుంబాల త్యాగాలు కూడా కారణమని పేర్కొన్నారు. మారుతున్న ఆర్థిక వ్యవస్థ, పరిస్థితులకు అనుగుణంగా యువతను సిద్ధం చేయడంతో పాటు ఉపాధి కల్పనపై దృష్టి సారించామని మోదీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ విద్యా విధానం, స్కిల్ ఇండియా, పీఎం కౌశల్ వికాస్ యోజన వంటి కార్యక్రమాలను ఉదహరించారు. 'పీఎం సేతు' కార్యక్రమాన్ని కూడా ప్రస్తావించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో 7.8 శాతం వృద్ధి, పెట్టుబడుల్లో సుమారు 12 శాతం పెరుగుదల ఆర్థిక పురోగతికి సంకేతాలని ప్రధాని పేర్కొన్నారు.

## వికసిత్ భారత్‌లో తెలంగాణ కీలకం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 19:** వికసిత్ భారత్– 2047 లక్ష్య సాధనలో తెలంగాణ రాష్ట్రం కీలక పాత్ర పోషించేందుకు సిద్ధంగా ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. దేశం నిర్దేశించుకున్న భారీ ఆర్థిక లక్ష్యాలను సుదూర ఆశయాలుగా కాకుండా, తక్షణ కార్యాచరణ బాధ్యతగా తెలంగాణ భావిస్తోందని చెప్పారు. శనివారం ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన 'వికసిత్ భారత్ వైపు భారతదేశ ప్రయాణానికి ఆర్థిక సహకారం' సదస్సులో భట్టి మాట్లాడారు.

# నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించడం అభినందనీయం

**నేను ఎంపీగా గెలవడంలో ఉత్తమ్ దంపతులది కీలక పాత్ర: గుత్తా**

**యువత నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలి: గడ్డం ప్రసాద్**

**నా ప్రజాజీవితంలో బాధపెట్టింది నిరుద్యోగ సమస్య: ఉత్తమ్**

**కోదాడలో ఉత్తమ్ ఆధ్వర్యంలో జాబ్ మేళా**

**3,500 మందికి నియామక పత్రాలు**

**సూర్యాపేట, సెప్టెంబరు 19,: మీడియా టుడే**
నిరుద్యోగులకు ప్రైవేటు రంగంలో ఉద్యోగావకాశాలు కల్పించేందుకు మంత్రి ఉత్తమ్ జాబ్‌మేళా ఏర్పాటు చేయడం అభినందనీయం అని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లాలోని కోదాడలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాబ్‌మేళా ప్రారంభోత్సవానికి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రి ఉత్తమ్, జాబ్ మేళా ఆర్గనైజింగ్ చైర్మన్, కోదాడ ఎమ్మెల్యే పద్మావతితో కలిసి సుఖేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా గుత్తా మాట్లాడుతూ, ప్రభుత్వరంగంలో 11 లక్షల ఉద్యోగాలున్నాయని, ప్రైవేట్ రంగంలో లక్షలాది ఉద్యోగాలు ఉంటాయన్నారు. ప్రైవేట్ రంగంలోని ఉద్యోగాలను అందిపుచ్చుకోవడానికి సరైన అవకాశాలు లేవని, అందుకోసం మంత్రి ఉత్తమ్ జాబ్‌మేళాను ఏర్పాటు చేశారని తెలిపారు. తనను రెండుసార్లు ఎంపీగా గెలిపించడంలో ఉత్తమ్ దంపతులు కీలకంగా వ్యవహరించారని కొనియాడారు. యువత నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని విదేశీయులతో పోటీపడాలని గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్లలో 60వేల ఉద్యోగాలు భర్తీ చేసిందని, ఇంకా పలు నోటిఫికేషన్ల ద్వారా మరికొన్ని ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు తెలిపారు.

నిరుద్యోగుల జీవితాల్లో జాబ్‌మేళా కొత్త అధ్యాయానికి నాందిపలుకుతోందన్నారు. నైపుణ్యాలు కలిగిన వారికి ఉద్యోగాలు కల్పించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఎలాంటి రాజకీయ ఉద్దేశం, వ్యక్తిగత స్వార్థం లేకుండా ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి మెగా జాబ్‌మేళా నిర్వహించడం అభినందనీయమన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి కలిగిన కంపెనీలతో పాటు రాష్ట్రంలోని 350 కంపెనీలు జాబ్‌మేళాకు హాజరై ఉద్యోగాలు



కల్పించడం సంతోషదాయకమన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ, దేశంలోనే కోదాడలో నిర్వహించిన విధంగా జాబ్‌మేళా ఎక్కడా నిర్వహించలేదన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు పండించిన ప్రతి గింజను ఉత్తమ్ ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తున్నామన్నారు. తన 32 ఏళ్ల ప్రజా జీవితంలో అత్యంత బాధ కలిగించినది నిరుద్యోగ సమస్య అని ఉత్తమ్ అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు ఎంతో కష్టపడి, లక్షల్లో డబ్బు ఖర్చు చేసి వారి పిల్లలను చదివిస్తున్నారని.. ఆ పిల్లలకు ఉద్యోగాలు రాకపోవడంతో వారు చాలా నిరుత్సాహానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగ యువతకు ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో మెగా జాబ్‌మేళాను ఏర్పాటు చేసి 350 కంపెనీలను కోదాడ జాబ్‌మేళాకు రప్పించినట్లు స్పష్టం చేశారు. జాబ్‌మేళా ద్వారా 5,625 మందికి ఉద్యోగావకాశాలు వచ్చాయని, అందులో కొందరికి ఉద్యోగ నియామక పత్రాలు అందించగా, మరికొందరిని ఆయా కంపెనీలు వారి కంపెనీల వద్దకు రావాలని, అక్కడ చివరి ఇంటర్వ్యూ నిర్వహిస్తామని చెప్పాయని వెల్లడించారు. కాగా జాబ్‌మేళాకు 30వేలకు పైగా అభ్యర్థులొచ్చారు. తమ విద్యార్హత, నైపుణ్యాలకు సరిపోయే కంపెనీల వద్ద ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. జాబ్‌మేళాకు ప్రముఖ ఐఫోన్ల తయారీ సంస్థ ఫాక్స్‌కాన్‌తో పాటు పలు సాఫ్ట్‌వేర్, నిర్మాణరంగం, ఫార్మా, సిమెంట్ కంపెనీలతో పాటు 350 కంపెనీలు పాల్గొన్నాయి. ఉదయం నుంచి సాయంత్రం దాకా అభ్యర్థులను ఇంటర్వ్యూలు చేసి 5,625 మందిని షార్ట్ లిస్ట్ చేశారు. అందులో 3,500 మంఇ అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. మిగిలిన వారిని చివరి ఇంటర్వ్యూలకు వారి కంపెనీలకు రావాలని సూచించారు.

# నలుగురి ప్రాణాలు తీసిన నిద్రమత్తు!

**అదుపు తప్పి కల్వర్టును ఢీకొట్టిన కారు**

**వినాయక నిమజ్జనంలో పాల్గొని తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదం**

**దంపతులు సహా ఒకే కుటుంబానికి చెందిన నలుగురి మృతి**

**రంగారెడ్డి జిల్లా పాల్మాకుల వద్ద ఘటన**

**శంషాబాద్ రూరల్, సెప్టెంబరు 19: మీడియా టుడే**
వినాయక నిమజ్జన ఉత్సవంలో ఉత్సాహంగా పాల్గొని ఇంటికి వస్తుండగా కారు అదుపు తప్పి ఓ కల్వర్టును ఢీకొట్టింది. డ్రైవర్ నిద్రమత్తు, అతివేగం వల్ల జరిగిన ఈ ప్రమాదంలో ఆ కారులో ఉన్న దంపతులు సహా ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ప్రాణాలు కోల్పోయారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పాల్మాకుల వద్ద శుక్రవారం అర్ధరాత్రి తర్వాత జరిగిన ఈ ప్రమాదంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట్ మండలం మెట్టుగడ్డతండాకు చెందిన కేతావత్ లింబ్యా నాయక్ (54), కేతావత్ జమున(45), కాట్రవత్ మాన్‌సింగ్ (48), కేతావత్ వస్రాం(45) మరణించారు. మెట్టుగడ్డ తండాకు చెందిన లింబ్యా నాయక్, జమున దంపతులతోపాటు మాన్‌సింగ్, వస్రాం వ్యాపారం నిమిత్తం వచ్చి శంషాబాద్‌లో స్థిరపడ్డారు. వీరంతా డ్రైవర్ సబావత్ అశోక్‌తో కలిసి ఓ ఇన్నోవా కారులో శుక్రవారం తండాకు వెళ్లారు. అక్కడ వినాయక నిమజ్జన ఉత్సవాల్లో గ్రామస్థులతో కలిసి సంతోషంగా గడిపారు. అనంతరం అర్ధరాత్రి తిరిగి శంషాబాద్ బయలుదేరారు. అయితే, మార్గమధ్యలో హైదరాబాద్–బెంగుళూర్ జాతీయ రహదారిలో పాల్మాకుల పెట్రోల్ పంప్ సమీపంలో తెల్లవారుజామున కారు అదుపు తప్పి అతివేగంతో ఓ కల్వర్టును బలంగా ఢీకొట్టింది. డ్రైవర్ అశోక్ నిద్రమత్తు వల్ల వాహనం మీద నియంత్రణ కోల్పోయినట్టు చెబుతున్నారు. ప్రమాద తీవ్రతకు కారులో ఉన్న లింబ్యా నాయక్, జమున, మాన్‌సింగ్, వస్రాం అక్కడికక్కడే మరణించారు. పోలీసులు 4 గంటలు శ్రమించి కారులోని మృతదేహాలను బయటకు తీశారు. తీవ్రంగా గాయపడిన డ్రైవర్ అశోక్‌ను ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంలో మరణించిన లింబ్యా, జమున దంపతులకు ఇద్దరు కుమారులు, ఓ కుమార్తె ఉన్నారు. కుమారులిద్దరూ అమెరికాలో ఉన్నారని తెలిసింది. మాన్‌సింగ్, వస్రాంల భార్యలు జమునకు సొంత చెల్లెళ్లు.




# అటవీ భూములకు.. మీరెలా పట్టాలిస్తారు?

**రెవెన్యూ శాఖకు ఆ అధికారం లేదు: హైకోర్టు**

**ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్‌పై ఆగ్రహం**

**అటవీభూముల విషయంలో రెవెన్యూశాఖ**

**అనవసర జోక్యం అలవాటుగా మారిందని వ్యాఖ్య**

**హైదరాబాద్, సెప్టెంబరు 19: మీడియా టుడే**
అటవీ భూములపై కలెక్టర్ సహా రెవెన్యూ అధికారులెవరికీ అధికారం లేదని హైకోర్టు స్పష్టం చేసింది. అటవీ భూములకు పట్టాలు ఇవ్వడానికి రెవెన్యూ అధికారులు ఎవరని ప్రశ్నించింది. ఎవరో ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రి ఒత్తిడి తెచ్చారని అటవీ భూములకు పట్టాలు ఇవ్వడం సరికాదని తేల్చిచెప్పింది. అడవులను పరిరక్షించాల్సిన బాధ్యత అటవీశాఖపై ఉంటుందని.. ఆ శాఖను సంప్రదించకుండా రెవెన్యూ అధికారులు ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేరని స్పష్టం చేసింది. అటవీశాఖ అధికారులు తమను పట్టాభూముల నుంచి ఖాళీ చేయించాలని చూస్తున్నారని, వారిని అడ్డుకోవాలని పేర్కొంటూ కుమ్రంభీం




ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ మండలం రాజారాం గ్రామానికి చెందిన మౌల్కర్ విట్టల్ తదితరులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దానిపై జస్టిస్ జూకంటి అనిల్‌కుమార్ ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా అటవీ భూములకు రెవెన్యూ అధికారులు పట్టాలు ఇచ్చినట్టు గుర్తించింది. ఈ తీరుపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. అటవీ భూముల విషయంలో రెవెన్యూ శాఖ అనవసరంగా జోక్యం చేసుకోవడం అలవాటుగా మారిందని వ్యాఖ్యానించింది.

# కొండారెడ్డిపల్లి చెరువు వద్ద గణేష్ నిమజ్జన భద్రతా ఏర్పాట్ల పరిశీలన

**ముందస్తు ప్రణాళికతో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించిన జిల్లా కలెక్టర్**

**-భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలి.**

**- కలెక్టర్ ప్రియాంక, ఎస్పీ డాక్టర్ వినీత్.**



**నారాయణపేట,జిల్లా, సెప్టెంబర్ 19 మీడియా టుడే ప్రతినిధి:**

జిల్లా కేంద్రంలోని కొండారెడ్డిపల్లి చెరువు వద్ద గణేష్ నిమజ్జనం సందర్భంగా చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ప్రియాంక, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గణేష్ నిమజ్జనానికి పెద్ద సంఖ్యలో భక్తులు, విగ్రహాల నిర్వాహకులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రణాళికతో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని కలెక్టర్, ఎస్పీ అధికారులను ఆదేశించారు. కొండారెడ్డిపల్లి చెరువులో ప్రస్తుతం నీటిమట్టం తక్కువగా ఉన్నందున నిమజ్జనం సమయంలో భక్తులు ప్రమాదవశాత్తు చెరువులోకి వెళ్లకుండా చెరువు అంచు వరకు అవసరమైన బారికేడింగ్, రక్షణ ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే స్పందించేలా గజ ఈతగాళ్లు, క్రేన్లు, బోట్లు/పుట్టీలు, ఇతర రక్షణ పరికరాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్సులు, అగ్నిమాపక వాహనాలు, ఇతర అత్యవసర సేవల వాహనాలు సులభంగా చేరుకునేలా మార్గాలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. కొండారెడ్డిపల్లి చెరువులో నీటిమట్టం తక్కువగా ఉన్నందున 15 అడుగులకు పైగా ఎత్తు కలిగిన గణేష్ విగ్రహాలను చెరువులో నిమజ్జనం చేయకుండా కృష్ణా నది లేదా అధికారులు గుర్తించిన ప్రత్యామ్నాయ నిమజ్జన ప్రాంతాలకు తరలించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్, ఎస్పీ సూచించారు. అలాంటి విగ్రహాలను తరలించే సమయంలో నిర్వాహకులకు ఇబ్బందులు కలగకుండా రూట్, ట్రాఫిక్, పోలీసు బందోబస్తు, రవాణా తదితర ఏర్పాట్లను ముందుగానే సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమేశ్, డీఎస్పీలు మహేష్, నల్లపు లింగయ్య, సీఐ శివశంకర్, మున్సిపల్ కమిషనర్ శంకర్, ఎస్ ఐ వెంకటేశ్వర్లు, పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎస్సీ డిపార్ట్మెంట్ అబ్జర్వర్లుగా గజ్జల రాంచందర్, నందిగామ నర్సింహ

**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 19 న్యూస్**

రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్, మాజీ కార్పొరేటర్ గజ్జల రాంచందర్, నందిగామ నర్సింహను ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎస్సీ డిపార్ట్మెంట్ అబ్జర్వర్లుగా నియమించారు. ఈ సందర్భంగా గజ్జల రాంచందర్, నందిగామ నర్సింహ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం నియోజకవర్గంలోని దళితుల అభ్యున్నతి, ఎస్సీ వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా తీసుకోవాల్సిన చర్యలపై ఎమ్మెల్యేతో చర్చించారు. ఈ సందర్భంగా గజ్జల రాంచందర్ మాట్లాడుతూ.. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని దళితుల సమస్యల పరిష్కారం, వారి అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తానని పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎస్సీ డిపార్ట్మెంట్ అబ్జర్వర్‌గా బాధ్యతలు అప్పగించిన మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్‌కు గజ్జల రాంచందర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దళితుల అభ్యున్నతి, వారి సమస్యల పరిష్కారమే ప్రధాన



లక్ష్యంగా పనిచేస్తామని గజ్జల రాంచందర్, నందిగామ నర్సింహ తెలిపారు.

## కోదాడలో జరిగే మెగా జాబ్ మేళా




**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే, సెప్టెంబర్ 19 రామన్నపేట, ప్రతినిధి**

పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి కోదాడ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి కోదాడకు తరలిరావాలని యువతీ యువకులు కోరారు. నకిరేకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆదేశాల మేరకు రామన్నపేట మండలం వివిధ గ్రామాలను నుండి జాబ్ మేళాకు నిరుద్యోగ యువకులకు గొప్ప అవకాశం అని బస్సు ప్రారంభించుతూ రామన్నపేట తహసిల్దార్ లాల్ బహదూర్ శాస్త్రి అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ కోట ఉమారాణి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరోద్దీన్, మొహమ్మద్ నాసర్, జెల్లా వెంకటేశం, గురికె శేఖర్, కేశవ దాస్ వెంకటేశం, మొహమ్మద్ మన్సూర్, జి పి ఓ కొమ్ము నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## సుందరయ్య నగర్‌లో అన్నదాన కార్యక్రమం

**పాల్గొన్న 14వ వార్డు మెంబర్ కొమరం సావిత్రి**



**సారపాక, మీడియా టుడే, సెప్టెంబరు 19:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలం, సారపాక గ్రామ పంచాయతీ పరిధిలోని సుందరయ్య నగరంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కమిటీ సభ్యులు ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు సారపాక సర్పంచ్ శ్రీ గూగులోత్ కిషోర్ శివరాం నాయక్ ఆదేశాల మేరకు సారపాక మేజర్ గ్రామ పంచాయతీ 14వ వార్డు మెంబర్ శ్రీమతి కొమరం సావిత్రి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొమరం సావిత్రి–ఆదినారాయణ దంపతులు ముందుగా వినాయక స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వయంగా ప్రసాదాలు, అన్నదానం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ --- గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఎంతో నిష్ఠతో, భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. విఘ్నేశ్వరుడి కృపాకటాక్షాలతో సుందరయ్య నగర్ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు, స్థానిక నాయకులు, పెద్దలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేలకొండపల్లి సొసైటీఅభివృద్ధికి నావంతుకృషి చేస్తా

**సొసైటీ చైర్మన్ తీగ రమణయ్య**



**నేలకొండపల్లి సెప్టెంబర్ 19 మీడియా టుడే ప్రతినిధి**

నేలకొండపల్లి ప్రాథమిక సహకార సంఘం మహాజన సమావేశం నేలకొండపల్లి రైతు వేదికలో శనివారం జరిగింది. సొసైటీ జమ ఖర్చులను సొసైటీసి ఇ ఓ వెంకటేశ్వర్లు చదివి వినిపించారు. ఈ సందర్భంగా సోసైటీ చైర్మన్ తీగ రమణయ్య మాట్లాడుతూ నేను చైర్మన్ గా ఉన్నంతకాలం సొసైటీ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తారని అందుకు సిబ్బంది డైరెక్టర్లు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కనకరాజు డైరెక్టర్లు మన్నె కృష్ణ. నంబూరు సత్యనారాయణ. మైసాశంకర్. అనిల్. నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## యూపీఐ చెల్లింపులపై ఛార్జీలను తక్షణమే రద్దు చేయాలి

**– సీపీఐ (మీా) మాస్ లైన్ డిమాండ్ అశ్వారావుపేట బస్టాండ్**

**సెంటర్లో నిరసన మోడీ దిష్టిబొమ్మను దగ్ధం దగ్ధం చేయటం జరిగింది**




**అశ్వారావుపేట, మీడియా టుడే, సెప్టెంబర్ 19:**

కేంద్రంలోని మోదీ ప్రభుత్వం డిజిటల్ లావాదేవీల పేరుతో సామాన్య ప్రజలు, చిరు వ్యాపారులపై ఛార్జీల భారం మోపడాన్ని నిరసిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండల కేంద్రంలో శనివారం సిపిఐ (ఎం ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్లో నిర్వహించిన నిరసన కార్యక్రమాల్లో కేంద్ర ప్రభుత్వం ఈ సందర్భంగా నాయకులు కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా సెక్రటేరియట్ సభ్యులు గోకినపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ.. "భవిష్యత్తు అంతా డిజిటల్ మయం, క్యాష్‌లెస్ ఎకానమీ" అని గొప్పలు చెప్పిన కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు ఫోన్ పే, గూగుల్ పే వంటి యూపీఐ చెల్లింపులపై ఛార్జీలు విధించి ప్రజలను నిలువునా దోపిడీ చేస్తోందని మండిపడ్డారు. రూ. 2,000 వరకు వసూళ్లు లేవని చెబుతున్నప్పటికీ, అంతిమంగా అది ప్రజలు మరియు చిరు వ్యాపారులపై తీవ్ర ఆర్థిక భారంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒత్తిళ్లకు తలొగ్గి కేంద్ర ప్రభుత్వం ఇలాంటి ప్రజావ్యతిరేక నిర్ణయాలు తీసుకోవడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. ఒకవైపు బడా కార్పొరేట్లకు లక్షల కోట్ల రూపాయల రాయితీలు ఇస్తూ, మరోవైపు సామాన్యులపై పన్నులు, ఛార్జీల పేరుతో భారం మోపడం దుర్మార్గమన్నారు. తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే అన్ని వర్గాల ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకుడు కంగాల కల్లయ్య, పార్టీ మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు, అఖిల భారత ఐక్య రైతు సంఘం నాయకులు కంగాల కన్నయ్య, కణితి జగ్గారావు, తెల్లం సత్యం, టి యు సి ఐ నాయకులు జుజ్జూరి శ్రీనివాసరావు, కుమారస్వామి, ఇ. మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమికపాఠశాలఆవరణలో అమ్మపేరుతో మొక్కలు నాటిన సర్పంచ్ తేజావత్ శివాజీ

**నేలకొండపల్లి సెప్టెంబర్ 19 మీడియా టుడే ప్రతినిధి**



నేలకొండపల్లి మండల పరిధిలోని బూసిగుట్టతండ (అజయ్ తండ) ప్రాథమిక పాఠశాల ఆవరణలో అమ్మ పేరుతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని అజయ్ తండా గ్రామపంచాయతీ సర్పంచ్ తేజ శివాజీప్రారంభించారు. మొక్కలు పేరెంట్స్ కమిటీ మీటింగ్ జరిగింది. ఈకార్యక్రమంలోగ్రామపంచాయతీ ఉపసర్పంచ్ పూల్ సింగ్. విద్యా కమిటీ చైర్మన్ భూక్య సక్కుబాయి. పాఠశాల హెడ్మాస్టర్ బానోత్ రామారావు. అజయ్ తండా గ్రామ పంచాయితీ కార్యదర్శి బైరం దినేష్ కుమార్. గ్రామ పెద్దలు తేజవోత్ నరేష్. ఆశా వర్కర్ విజయ. గ్రామ దీపిక బానోత్ కవిత. ఫీల్డ్ అసిస్టెంట్ భానోత్ వెంకటేశ్వర్లు. గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్ తేజవత్ కోటమ్మ. గ్రామపంచాయతీ సిబ్బంది నాగేశ్వరరావు కొండ వాలంటరీ సల్మా తదితరులుపాల్గొన్నారు.

## మండలస్థాయిబాలికలకబడ్డీపోటీల్లోప్రథమస్థానదక్కించుకున్న రాయిగూడెం బాలికలు

**నేలకొండపల్లి సెప్టెంబర్ 19 మీడియా టుడే ప్రతినిధి**



నేలకొండపల్లిమండలపరిధిలోని బోదులబండలో జరిగిన మండల స్థాయి క్రీడా పోటీల్లో రాయిగూడెంఉన్నత పాఠశాల జూనియర్ బాలికల జట్టు ఘన విజయంసాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా శనివారం రాయి గూడెంపాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రధానఉపాధ్యాయుడుబి. వెంకటేశ్వర్లు. మాట్లాడుతూ, క్రీడలతో క్రమశిక్షణఅలవాటుఅవుతుందని అన్నారు. క్రీడల వల్ల శారీరక వికాసం మానసిక ఉల్లాసం కలుగుతుందని తెలిపారు. ముఖ్యఅతిథిగాపాల్గొన్న రాయి గూడెంగ్రామ పంచాయతీ సర్పంచ్ బోయిన వేణు పాల్గొని విజేతలకు ట్రోఫీ ,మెడల్స్ ను విద్యార్థులకుఅందజేశారు. అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు. సుంతరమోని నాగార్జున, సత్యనారాయణ,రా జు,నాగేశ్వరరావు ,తిరుమలప్రసాద్, మాధవిలతపాల్గొన్నారు ఈసందర్భంగాపాఠశాలపిఈటిటీ. నాగరాజును ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రశాంతి హిల్స్ డివిజన్‌లో రోడ్ల మరమ్మతులకు శ్రీకారం

**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 19 న్యూస్**



ప్రశాంతి హిల్స్ డివిజన్–58 పరిధిలోని రోడ్ల మరమ్మతు పనులకు శ్రీకారం చుట్టారు. ప్రశాంతి హిల్స్ నుంచి బీఎన్ రెడ్డి రూట్‌లోని నందిహిల్స్ బస్టాప్ నుంచి టీకేఆర్ రూట్ వరకు రోడ్లు గుంతలమయంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను పలువురు కాలనీ సభ్యులు టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. సమస్యపై వెంటనే స్పందించిన గోపాల్ రెడ్డి ఉన్నతాధికారుల దృష్టికి విషయాన్ని తీసుకెళ్లారు. దీంతో అధికారులు స్పందించి ఆయా ప్రాంతాల్లో ప్యాచ్ వర్క్ పనులు చేపట్టి పూర్తి చేశారు. రోడ్లపై గుంతలు పూడ్చి రాకపోకలకు అనుకూలంగా మార్చడంతో వాహనదారులు సంతోషం వ్యక్తం చేశారు. రోడ్ల మరమ్మతు పనులను దగ్గరుండి పర్యవేక్షించిన మట్ట సత్యనారాయణ, చరణ్ సామిడి, సార్ల రవిలను సామిడి గోపాల్ రెడ్డి అభినందించారు. స్థానికుల సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవడంపై కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.

## అనారోగ్య బాధితుడికి అండగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి-రూ.5 లక్షల ఎల్ఓసీ అందజేత

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 19 న్యూస్ :



జల్పల్లి సర్కిల్ పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన మహమ్మద్ జాంగిర్ తండ్రి మహమ్మద్ ఖాజామీయా అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్య చికిత్సకు భారీగా ఖర్చు అవుతుండటంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. బాధిత కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చొరవ తీసుకుని వైద్య చికిత్స కోసం రూ. 5 లక్షల విలువైన ఎల్ఓసీ (ౘవ్‌వతీ శీట జతీవఎఞ) మంజూరు చేయించారు. అనంతరం మంజూరైన ఎల్ఓసీని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, అనారోగ్య సమయంలో తమకు ఆర్థికంగా అండగా నిలిచి, వైద్య చికిత్సకు సహాయం అందించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతి హిల్స్‌లో గణనాథుడిని దర్శించుకున్న సామిడి గోపాల్ రెడ్డి

**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) , సెప్టెంబర్ 19**



: ప్రశాంతి హిల్స్ డివిజన్--58 పరిధిలోని లెనిన్ నగర్‌లోకాంటెస్టెడ్ కార్పొరేటర్ నక్క బాల కృష్ణ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుడిని తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, గణనాథుని ఆశీస్సులు పొందారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో సామిడి గోపాల్ రెడ్డి పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. ఈ కార్యక్రమంలో యువజన అధ్యక్షులు వరికుప్పల శివ, గుడేటి నర్సింహా, బస్తీవాసులు, అసోసియేషన్ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానకార్యక్రమాన్నిప్రారంభించిన మంత్రి పొంగులేటి పిఏ దయాకర్ రెడ్డి



**నేలకొండపల్లి సెప్టెంబర్ 19 మీడియా టుడే ప్రతినిధి**
నేలకొండపల్లి పట్టణంలోని శ్రీ రామ్ ఫైనాన్స్ పక్క వీధిలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగాశనివారంఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ.గృహనిర్మాణంసమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిఎ దయాకర్ రెడ్డి ప్రారంభించారు. సుమారు 3000 మందికి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు అతిధులను శాలువా కప్పి ఘనంగాసత్కరించారు.ఈ కార్యక్రమంలోసహేలజావిద్,నేలకొండపల్లిఎస్ఐ.శ్రీనివాసరెడ్డి,నేలకొండపల్లిఎంఈఓ.చలపతిరావు,కొడాలిగోవిందరావు,వెన్నపూసలసీతారాములు,శాఖమూరిరమేష్,నెల్లూరిభద్రయ్య,బచ్చలకూరినాగరాజు,జెర్రిపోతులసత్యనారాయణ,పసుపులేటి శ్రీలత,మామిడివెంకన్న,యడవల్లిసైదులు,యడవల్లినాగరాజు,దోసపాటి శేఖర్,నేఁగురి హనుమంతరావు,బోయిన వేణు,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు యూత్ సభ్యులు జెర్రిపోతులఅంజని,సోమనబోయిన సాయి నవీన్,లక్కం శ్యామ్, గొలుసుపవన్,కైలాసపు గోపి,ప్రజాపత్ విశాల్, రాకేష్,పిట్టల సాయి,గొలుసు వంశీ,యడవల్లి సూర్య,జంగిలి హర్షవర్ధన్,పెరుమళ్ళ సాయి వెంకట్ ,ప్రజాపతిశ్రీరామ్,ప్రజాపతి.లలిత్.ప్రజాపతికృష్ణ,ప్రజాపతిదిలీపు,కందిబండలోకేష్,ప్రజాపత్ ఆకాష్,కారంశెట్టి అద్విక్.తదితరులుపాల్గొన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో దాదాపు 300 మంది భక్తులు పాల్గొన్నారు.

## దేవదారి కుంట తండాలో ఘనంగా పోషణ మాసం వేడుకలు



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 19):**
నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలం దేవదారి కుంట తండా గ్రామపంచాయతీ సర్పంచ్ మూడవ మంగమ్మ రతన్ సింగ్ ఆధ్వర్యంలో పోషణ మాసం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పోషణ మాసంలో భాగంగా శనివారం అంగన్వాడి సూపర్వైజర్ పావని మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా రక్తహీనత నివారించి ఆరోగ్యా వంతమైన సమాజాన్ని నిర్మించవచ్చునని ఐసిడిఎస్ సూపర్వైజర్ పావని అన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పరామర్శించిన కేటీఆర్



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 19):**
నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి కుటుంబంలో విషాదం చోటు చేసుకున్న విషయం తెలుసుకున్న బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శనివారం కొల్లాపూర్ పట్టణంలోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బస్సు--ఇసుక టిప్పర్ ఢీ.. ఇద్దరు డ్రైవర్లకు గాయాలు.

### 50 మంది ప్రయాణికులకు తప్పిన పెను ప్రమాదం.



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 19):
నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని బస్ డిపో సమీపంలో తాండూరు నుంచి శ్రీశైలం వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఇసుక టిప్పర్ ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో ఇరు వాహనాల డ్రైవర్లకు గాయాలయ్యాయి. పెద్ద ప్రమాదం తప్పడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పటేల్ ప్రమాదం గురించి పోలీసులను అడిగి తెలుసుకున్నారు.బస్ డ్రైవర్లను జిల్లా జనరల్ ఆసుపత్రికి తరలించారు.

## ప్రజల మదిలో చెరగని ముద్ర వేసిన రుణబోతు బిక్షారెడ్డి ఐదవ వర్ధంతి



**నడిగూడెం , సెప్టెంబర్ 19(మీడియా టుడే)-:**
ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాటాలు చేసిన వ్యక్తి కామ్రేడ్ రణబోతు భిక్షారెడ్డి అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నారు బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ సిపిఎం మాజీ గ్రామ శాఖ కార్యదర్శి గా మాజీ కో-ఆపరేటివ్ బ్యాంకు సభ్యులుగా రైతు సంఘం మండల నాయకుడిగా పనిచేశారు కామ్రేడ్ రణబోతు భిక్షారెడ్డి ఐదవ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలు పరిష్కారం చేసినందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆనందించే ప్రజావ్యతిరేక విధానాలపై పార్టీ చేసే పోరాటంలో క్రియాశీలకంగా పనిచేసే వారన్నారు సిపిఎం పార్టీ అనుబంధం కార్మిక సంఘాన్ని నిర్మాణం చేయడంలో ప్రముఖ బాధ్యత వహించారని వారి ఆశయ సాధన కోసం ముందుకు రావాలని అన్నారు ఈ కార్యక్రమంలో కోరట్ల శ్రీనివాస్ ఎస్కే మస్తాన్ పుచ్చ అంజయ్య ఎస్.కె సర్దార్ హుస్సేన్ శాఖ కార్యదర్శి రణబోతు సతీష్ రెడ్డి రంగారెడ్డి శాఖ కార్యదర్శి కేసగాని భద్రయ్య గ్రామస్తులు పాల్గొన్నారు

## అధికార పక్షాన్ని ప్రతిపక్షాన్నీ తెలంగాణ ప్రజలే బర్త రఫ్ చేయాలి

**విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ అశోక్**



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 19:రామన్నపేట,ప్రతినిధి**
ప్రజా పాలన వదిలేసి సొంత ఆస్తుల కోసం పాటుపడుతున్న అధికార పక్షాన్ని ప్రతిపక్షాన్ని తెలంగాణ ప్రజలే బర్తరఫ్ చేయాలి .విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎన్ అశోక్ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాలన గాలికి వదిలేసిన ప్రభుత్వం. ప్రజల పక్షాన కొట్లాడే ప్రధాన ప్రతిపక్షం రెండు ఒక్కటై డ్రామాలాడుతూ ఒకరిపై ఒకరు ఆదిపత్యం కోసం ప్రజలను మోసం చేస్తూ సొంత ఆస్తులను కూడబెట్టుకొని పాలన గాలికి వదిలేసి ప్రజలకు మాత్రం పనులు చేయక సంక్షేమం లేక అభివృద్ధి లేక తెలంగాణ మొత్తం పాలన లేక తెలంగాణ ప్రజలు తీవ్ర ఇబ్బంది కి గురవుతున్నారు.వెంటనే గవర్నర్ చొరవ తీసుకొని తెలంగాణలో రాష్ట్రపతి పాలన పెట్టాలని డాక్టర్ అశోక్ డిమాండ్ చేశారు. తెలంగాణలో ప్రజలు చాలా ఇబ్బందుల్లో ఉన్నారని రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి లేక అన్ని శాఖలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్న చందంగా ఉంటే ప్రజల పక్షాన కొట్లాడే ప్రతి పక్షం ప్రజల పక్షాన కొట్లాడకుండా రాష్ట్రంలో రాక్షసంగా వ్యవహరిస్తుంది రాష్ట్రంలో పాలన గాడి తప్పి నడుస్తుందని రానున్న రోజులలో కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలను తెలంగాణ నుండి తరిమి వేయాలని ప్రజలను కోరాడు.

## భూభారతి రీ-సర్వేపై గ్రామస్థులకు అవగాహన కల్పించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్/ నల్లబెల్లి, సెప్టెంబర్ 19 ( మీడియా టుడే):**
నల్లబెల్లి మండలం అర్షనపల్లి గ్రామంలో భూభారతి రీ-సర్వేపై నిర్వహించిన గ్రామ సభలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూభారతి రీ-సర్వే ప్రక్రియ, భూ వివరాల నమోదు, సర్వే సమయంలో భూ యజమానులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రీ-సర్వే ద్వారా కలిగే ప్రయోజనాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. రీ-సర్వే ప్రక్రియలో గ్రామస్థులు సహకరించాలని, తమ భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవాలని కలెక్టర్ సూచించారు. భూ వివరాల్లో ఏవైనా తేడాలు, అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. గ్రామ సభలో నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, ఏడి సర్వే రికార్డ్స్ అధికారి శ్రీనివాసులు, నల్లబెల్లి తహసిల్దార్ కృష్ణ, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ శాఖకు ప్రత్యేక అధికారిని నియమించాలి

**అంతరించిపోతున్న మ భాషా సంస్కృతి కాపాడుకోవాలి...**

**అందుకోసం విద్యా బోధన సిబ్బందిని కూడా ఆదివాసీలనే నియమించాలి...**

**ప్రజా ప్రతినిధులు అధికారులు చొరవ తీసుకోవాలి..**




**జగిత్యాల మీడియా టుడే- సెప్టెంబర్ 19**
తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని కులాలకు సంఘాలకు ప్రత్యేకమైన బోర్డు దానికి ఒక చైర్మన్ అంతేకాకుండా సాంఘిక సంక్షేమ శాఖలో ఉన్న బీసీ సంక్షేమ శాఖ ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ, మైనార్టీ సంక్షేమ శాఖలకు ప్రత్యేకమైన బోర్డులు ఉన్నాయి కానీ గిరిజన సంక్షేమ శాఖ లకు ఎలాంటి ప్రత్యేకమైన బోర్డు గానీ దానికి చైర్మన్ గాని లేకపోవడం ఏ కాకుండా జగిత్యాల జిల్లా ఏర్పడిన నాటి నుండి కూడా ఇప్పటివరకు గిరిజన సంక్షేమ శాఖకు ప్రత్యేక అధికారి లేకపోవడం వలన మాకు రావాల్సిన నిధులు, ఫలాలు పక్కదారి పడుతున్నాయి.. ఇప్పటివరకు ప్రత్యేక అధికారి లేక ఇన్చార్జిలతో నెట్టుకొస్తున్నారు.. గతంలో మేము గిరిజనులం పోరాటం వలన ఒక కార్యాలయం మాత్రమే మాకు ఏర్పాటు చేశారు కానీ రావాల్సిన సంక్షేమ నిధులు రావడం లేదు.. అంతేకాకుండా మా గూడాలకు తాగు నీరు సాగునీరు విద్య వైద్యము లాంటి సౌకర్యాలు అందుబాటులో లేవు.. ఇప్పటివరకు మన జిల్లా పరిధిలోనే ఉన్న లోయగూడెం అనే గ్రామానికి విద్యుత్ సౌకర్యం లేదు అంటే మీరు నమ్ముతారా...? ఈ విషయంపై మాజీమంత్రి జీవన్ రెడ్డికి కి, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు ఎన్నో సందర్భాలలో వారి దృష్టికి తీసుకురావడం జరిగింది.. అయినా ఎలాంటి ప్రయోజనం లేదు.. మంత్రి లక్ష్మణ్ కుమార్ మా బాధలను కనీసం పట్టించుకోవడం లేదు.. కనీస రోడ్డు సదుపాయాలు లేవు.. అధికారికంగా పండుగలకు చేసుకోవడానికి నిధులు కూడా విడుదల చేయడం లేదు. అర్హత కలిగిన మా యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదు.. గిరిజన భాష పూర్తిగా అంతరించిపోయే ప్రమాదం నెలకొంది.. పి వి టి బి గ్రూప్ నామమేత్రంగా మాత్రమే ఉన్నట్టుగా భావిస్తున్నారు.. కనీసం మాకు ఇవ్వాల్సిన సదుపాయాలు కానీ నిధులు కానీ విడుదల చేయడం లేదు..

**వెంటనే ప్రత్యక్ష అధికారిని నియమించాలి..**
రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు మాకు ఇన్చార్జిలతో కాలం నెట్టుకు రావడం వలన మాకు సరైన న్యాయం జరగలేదు.. ఇన్చార్జులు వారి యొక్క పరిమితులు మాత్రమే పనులు చేస్తారు.. ప్రత్యేక అధికారిని నియమించినట్లయితే ఆయన ప్రత్యేకమైన చొరవతో సమస్యలు పరిష్కరిస్తాడు అని ఆశిస్తున్నాం..
ఈ విషయంపై గతంలో ఎన్నో సందర్భాలలో జిల్లా పాలన అధికారులకు మరియు ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేయడం జరిగింది..కానీ ఎలాంటి ప్రయోజనం లేదు..ఇప్పటికైనా మా గోడు ఆలకించి మాకు ప్రత్యేక అధికారిని నియమించాలి..

**విద్య బోధన సిబ్బందిని నియమించాలి...**
ఆదివాసులకు ప్రత్యేకమైన భాష ఉంది రాను రాను భాష అంతరించిపోయే ప్రమాదం ఏర్పడుతుంది.. మా భాష పై అవగాహన లేనివారు ఉపాధ్యాయులుగా ఉంటూ మా పిల్లలకు విద్యాబోధన చేయడం వలన భాష అంతరించిపోయే అవకాశం లేకపోలేదు.. అందువలన విద్యా బోధన సిబ్బందిని కూడా ఆదివాసులనే నియమించి మా ఆదివాసి పీవీ టి జి లకే మొదటి ప్రాధాన్యత కల్పించాలి.. అటెండర్లు, స్వీపర్లు , బోధనేతర మరియు బోధన సిబ్బంది కూడా ఆదివాసీలే ఉండాలి.. అని నియమాలు ఉన్నప్పటికీ ప్రత్యేక అధికారి లేకపోవడం వలన ఇన్చార్జిలకు బాధ్యతలు అప్పగించడం వలన వారికి అవగాహన లేక నిబంధనలను నీళ్లకు వదిలేస్తున్నారు.. కుర్చీలు బల్లులు మాత్రమే కార్యాలయంలో ఉన్నాయి కానీ అందులో సరిపడా సిబ్బందిని మాత్రం ప్రభుత్వం నియమించడం లేదు.. సిబ్బంది నియమిస్తే మాకు కొంతలో కొంత మేలు జరుగుతుందని మా విన్నపం ఆదివాసి తోటి పివి టీజీలను ప్రత్యేక సర్వే ద్వారా గుర్తించి నాలుగు జిల్లాలలో నాలుగు గ్రామాలలో నివసిస్తున్న వారి కుటుంబాల అభివృద్ధి ప్రణాళిక చేపట్టాలని పివిటిసిలకు ఒక ప్రత్యేక అధికారిని కేటాయించాలని, గిరి పౌష్టికాహారం అందించడమే కాకుండా అంతరించిపోతున్న ఆదివాసి తెగను మరియు సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వంపై మరి ప్రజా ప్రతినిధులపై అధికారులపై ఉంది..ఈ కార్యక్రమంలో ఆదివాసి తోటి జాతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ మెంబర్ కురిసెంగ వేణు, ఆదివాసి తోటి రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి మాత్రం ధనుంజయ్ జగిత్యాల జిల్లా తోటి మహిళా సంఘం అధ్యక్షురాలు ఆత్రం కృష్ణకుమారి మరియు పెద్ద పెల్లి జిల్లా ఆదివాసి దళిత కుల పోరాట సమితి మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు రత్న కవిత తదితరులు పాల్గొన్నారు

## మల్లూరు లక్ష్మీనరసింహస్వామి దేవాలయ అభివృద్ధి పనులపై మంత్రి సీతక్క సమీక్ష

**త్వరలో మల్లూరు క్షేత్రంలో పర్యటించి అభివృద్ధి పనుల డిజైన్ ఖరారు చేయాలని నిర్ణయం**

**కళ్యాణ మండపం, డార్మిటరీ, అన్నదాన సత్రం తదితర సౌకర్యాల అభివృద్ధికి చర్యలు**

**దేవాలయ పవిత్రతకు, ప్రస్తుత నిర్మాణానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా అభివృద్ధి పనులు చేపట్టాలని ఆదేశం**

**ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు సెప్టెంబర్19(మీడియా టుడే)**
ములుగు జిల్లాలోని ప్రసిద్ధ మల్లూరు లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేసి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క దేవాలయ అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో రాష్ట్ర సచివాలయంలో సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్ష సమావేశంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావుతో పాటు ప్రముఖ ఆర్కిటెక్టులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. మల్లూరు లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ప్రస్తుత పరిస్థితి, భక్తుల రాకపోకలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, భవిష్యత్ అవసరాలు తదితర అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.దేవాలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు, మల్లూరు క్షేత్ర ప్రాశస్త్యం, చారిత్రక మరియు ఆధ్యాత్మిక ప్రాధాన్యతకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని మంత్రి సీతక్క సూచించారు. అభివృద్ధి పనులలో భాగంగా కళ్యాణ మండపం, డార్మిటరీ, అన్నదాన సత్రం వంటి అవసరమైన మౌలిక వసతులను ఏర్పాటు చేయడంపై సమావేశంలో చర్చించి, వాటి అభివృద్ధికి చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. అదేవిధంగా, దేవాలయ ప్రధాన నిర్మాణానికి ఎలాంటి ఇబ్బంది లేదా డిస్టర్బెన్స్ కలగకుండా, క్షేత్ర పవిత్రతను కాపాడుతూ అభివృద్ధి పనులు చేపట్టాలని మంత్రి స్పష్టం చేశారు. దేవాలయ నిర్మాణ స్వరూపం, పరిసర ప్రాంతాల ప్రత్యేకత, భక్తుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని సమగ్ర ప్రణాళిక రూపొందించాలని ఆర్కిటెక్టులు, అధికారులను ఆదేశించారు.అభివృద్ధి పనులకు సంబంధించిన డిజైన్‌ను ఖరారు చేసేందుకు త్వరలో మల్లూరు లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించి, అక్కడి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించాలని సమావేశంలో నిర్ణయించారు.



క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం దేవాలయ అభివృద్ధికి అనువైన డిజైన్‌ను ఖరారు చేయనున్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగా చేపట్టాల్సిన నిర్మాణాలకు సంబంధించిభూమి స్థితిగతులు, నిర్మాణ సామర్థ్యం తదితర అంశాలను నిర్ధారించేందుకు రాక్ టెస్ట్‌ను త్వరితగతిన చేపట్టాలని నిర్ణయించారు. రాక్ టెస్ట్ నివేదిక ఆధారంగా తదుపరి నిర్మాణ పనులకు సంబంధించిన సాంకేతిక అంశాలను ఖరారు చేయనున్నారు. మల్లూరు లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతితో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా సమగ్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. అభివృద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలతో, సమన్వయంతో, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చేపట్టాలని అధికారులకు సూచించారు.

# శాసన మండలి పట్టభద్రుల నియోజకవర్గం ఓటరు జాబితా పునఃసిద్ధీకరణకు షెడ్యూల్ విడుదల

**అర్హత కలిగిన పట్టభద్రులు ఫారం--18లో దరఖాస్తు చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు**

**ములుగు జిల్లా సెప్టెంబర్19(మీడియా టుడే)** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తెలంగాణ శాసన మండలిలోని పట్టభద్రుల నియోజకవర్గాల ఓటరు జాబితా పునఃసిద్ధీకరణ కార్యక్రమానికి సంబంధించిన షెడ్యూల్ విడుదలైనట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు తెలిపారు.ఓటరు జాబితా పునఃసిద్ధీకరణలో భాగంగా అర్హత కలిగిన పట్టభద్రులు తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకునేందుకు నిర్ణీత గడువులోగా ఫారం--18లో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ ప్రక్రియలో అర్హులైన గ్రాడ్యుయేట్ ఓటర్ల వివరాలతో జాబితాను సిద్ధం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 28నుండి నవంబర్ ఆరో తేదీ వరకూ 01/11/2026 నాటికి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి కనీసం 3 సంవత్సరాలు పూర్తవ్వాలిని తెలిపినారు. సాధారణ శాసనసభ/సార్వత్రిక ఎన్నికల్లాగా ఈ ఓటర్ల జాబితా శాశ్వతం కాదని ప్రతి ఎన్నికకూ మునుపటి ఓటర్ల జాబితా రద్దవుతుంది, కాబట్టి గతంలో ఓటు హక్కు ఉన్నవారైనా తప్పనిసరిగా కొత్తగా ఫారం-18 ద్వార దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపినారు. అర్హత కలిగిన పట్టభద్రులు తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారి అధికారిక వెబ్‌సైట్ ceotelangana.nic.ఐఅ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం కార్యక్రమం ఈ విధంగా కొనసాగుతుంది1 .ప్రజా నోటీసు జారీ తేదీ.28.09. 2026.2. వార్తాపత్రికలోమొదటపునఃప్రచురణ .15. 10. 20263. వార్తాపత్రికల్లోరెండవపునః ప్రచురణ25. 10.20264.ఫారం--18లో దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ.06.11.2026. 5.ముసాం ఖదా ఓటరు జాబితాల ముద్రణ పూర్తి 20.11. 20266 .ముసాయిదా ఓటరు జాబితాల ప్రచురణ 25.11.2026.7 .క్లెయిమ్‌లు, అభ్యంతరాల దాఖలు 25.11.2026 నుండి 10.12.2026 వరకు.8. క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారం25 .12.2026. 9.తుది ఓటరు జాబితా ప్రచురణ 30.12.2026ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్




మాట్లాడుతూ, పట్టభద్రుల నియోజకవర్గం ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేందుకు అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు నిర్ణీత గడువులోగా ఫారం--18 సమర్పించాలని కోరారు. అర్హత కలిగిన పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.దరఖాస్తులను సంబంధిత అధికారుల ద్వారా ఎన్నికల సంఘం నిర్దేశించిన విధానంలో సమర్పించాలని, ఓటరు జాబితా పునఃసిద్ధీకరణకు సంబంధించి ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ తెలిపారు.

# భారత రెడ్‌క్రాస్ సొసైటీ, ములుగు జిల్లా శాఖ నిర్వహణ కమిటీ ఎన్నికలకు నోటీసు

**ఎన్నికల అధికారి, డా. ఎ. ధర్మ నాయక్.**

**ములుగు జిల్లా సెప్టెంబర్19(మీడియా టుడే)** భారత రెడ్‌క్రాస్ సొసైటీ, ములుగు జిల్లా శాఖ నిర్వహణ కమిటీ ఎన్నికలు జిల్లా కలెక్టర్, ములుగు జిల్లా ఆదేశాల మేరకు 04.10.2026న నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి డా. ఎ. ధర్మ నాయక్ తెలిపారు.ఎన్నికల కార్యక్రమం వివరాలు ఈ విధంగా ఉన్నాయి తేదీసమయం కార్యక్రమంస్థలం 24.09.2026 ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకునిర్వహణ కమిటీ సభ్యుల పదవులకు నామినేషన్ల స్వీకరణ భారత రెడ్‌క్రాస్ సొసైటీ, గది నం. 03, సమావేశ మందిరం, సంక్షేమ భవనం, ములుగు జిల్లా25.09.2026 ఉదయం 10.00 గంటల నుంచి నామినేషన్ల పరిశీలన మరియు చెల్లుబాటు అయ్యే నామినేషన్ల జాబితా ప్రచురణభారత రెడ్‌క్రాస్ సొసైటీ, గది నం. 03, సమావేశ మందిరం, సంక్షేమ భవనం, ములుగు జిల్లా 26.09.2026 ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు నామినేషన్ల ఉపసంహరణ, తుది నామినేషన్ల జాబితా ప్రచురణ మరియు గుర్తుల కేటాయింపు భారత రెడ్‌క్రాస్ సొసైటీ, గది నం. 03, సమావేశ మందిరం, సంక్షేమ భవనం, ములుగు జిల్లా 04.10.2026 ఉదయం 8.00 గంటల నుంచి మధ్యాహ్నం 3.00 గంటల వరకు అవసరమైతే ఎన్నికల నిర్వహణ, పోలింగ్ భారత రెడ్‌క్రాస్ సొసైటీ, గది నం. 03, సమావేశ మందిరం, సంక్షేమ భవనం, ములుగు జిల్లా 04.10.2026 సాయంత్రం 4.00 గంటల నుంచి ఓట్ల లెక్కింపు -ఓట్ల లెక్కింపు పూర్తయిన అనంతర-ఫలితాల ప్రకటనఫలితాల ప్రకటన అనంతరం పదాధికారుల ఎన్నికనా మినేషన్ ఫీజు రూ.10,000 (పది వేల రూపాయలు మాత్రమే)గా నిర్ణయించ బడింది. ఈ ఫీజు తిరిగి చెల్లించ బడదు. నామినేషన్ ఫారాలను ఎన్నికల అధికారి వద్ద వ్యక్తిగతంగా లేదా ఆయనచే అధికారం పొందిన వ్యక్తి ద్వారా లిఖితపూర్వక అభ్యర్థనపై 24.09.2026న ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు పొందవచ్చు. మరిన్ని వివరాల కోసం ఎన్నికల అధికారి ఫోన్ నంబర్ 7032153610ను సంప్రదించవచ్చు. సొసైటీ జారీ చేసిన ఫోటో గుర్తింపు కార్డుతో పాటు ఫోటో గుర్తింపుకు సంబంధించిన ఆధారాన్ని సభ్యులు పోలింగ్ కేంద్రానికి తప్పనిసరిగా తీసుకు రావాలని ఎన్నికల అధికారి సూచించారు.

# గణిత, గణాంక శాస్త్రంలో ఎం.నాగేష్ కు పీహెచ్.డీ

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 19 :** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత, గణాంక శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి ఎం. నాగేష్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'ఫైనాన్షియల్ టైమ్ సిరీస్ ఫోర్ కాస్టింగ్ కోసం హైబ్రిడ్ మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్ మోడల్స్'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత, గణాంక శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి. మల్లికార్జునరెడ్డి శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ నాగేష్ పరిశోధన, ఫైనాన్షియల్ మార్కెట్ల లోని నాన్ లీనియారిటీ (అసరళత), వోలటిలిటీ (అస్థిరత), స్ట్రక్చరల్ బ్రేక్స్ (నిర్మాణాత్మక విఘాతాలు), టైమ్-వేరియింగ్ డిపెండెన్సీస్ (కాలంతో పాటు మారే వాటిపై ఆధారపడటం) వంటి సవాళ్లను పరిష్కరించడానికి, స్టాటిస్టికల్, మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్ పద్ధతులను ఏకీకృతం చేసి ఒక హైబ్రిడ్ ఫోర్ కాస్టింగ్ ఫ్రేమ్ వర్కును అభివృద్ధి చేస్తుందని తెలియజేశారు. ఈ అధ్యయనం, అరిమా , SVR , లాస్టమ్ , GRU , అండ్ బీడీరెక్షనల్ లాస్టమ్ మోడల్స్ , అలోంగ్ విత్ హైబ్రిడ్ ARIMA-SVR, ARIMA-LSTM, అండ్ ARIMA-GRU విధానాలను ఉపయోగించి, నాలుగు ఫైనాన్షియల్ టైమ్ సిరీస్ లను- ప్రపంచ ముడి చమురు ధరలు, భారతదేశంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్డీఐ) ప్రవాహాలు, నిఫ్టీ ఆటో ఇండెక్స్, నిఫ్టీ ఐటీ ఇండెక్స్ విశ్లేషిస్తుందని వివరించారు. అధిక అస్థిరత గల డేటా సెట్లపై డీప్ లెర్నింగ్ నమూనాలు బలంగా పనిచేస్తాయని, అయితే స్థూల ఆర్థిక, రంగాల సూచికలకు హైబ్రిడ్ నమూనాలను అధిక కచ్చితత్వం, స్థిరత్వాన్ని అందిస్తాయని ఈ పరిశోధన ఫలితాలు నిరూపిస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా, స్టాక్-ఇండెక్స్ అంచనా కోసం ARIMA-GRU ఒక పటిష్టమైన నమూనాగా నిలుస్తుందన్నారు. ఈ అధ్యయనం డేటా సెట్లకు ప్రత్యేకమైన నమూనా



ఎంపిక ప్రాముఖ్యతను విశదీకరిస్తోందని, కచ్చితమైన, అనుకూలమైన, పటిష్టమైన ఆర్థిక అంచనాల కోసం హైబ్రిడ్ విధానాల సామర్థ్యాన్ని ప్రదర్శిస్తుందని వివరించారు. డాక్టర్ నాగేష్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం.రెజా, గణిత, గణాంక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జాదవ్ గణేష్, విషయ నిపుణులు ప్రొఫెసర్ బి.ఎం. నాయుడు, డాక్టర్ కృష్ణ కుమ్మరి, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించడమే గాక, ఆర్థిక టైమ్-సిరీస్ అంచనాలకు చేసిన గణనీయమైన కృషిని అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఘనంగా మూల నక్షత్రం పూజలు



**జగిత్యాల మీడియా టుడే- సెప్టెంబర్ 19** జగిత్యాల పట్టణానికి అతి సమీపంలో నూకపెల్లి గ్రామంలోని కొండ పై కోలువై ఉన్న చదువుల తల్లి శ్రీ జ్ఞాన ధ్యాన విజ్ఞాన సరస్వతి దేవాలయం లో ఘనంగా మూల నక్షత్రం పూజలు నిర్వహించారుఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారి హోమం, అక్షరాబ్యాసలు వివిధ పూజలు నిర్వహిం చారు తదుపరి విచ్చేసినటువంటి భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కేతరాజు లక్ష్మీ నరసింహాశర్మ మాట్లాడుతూ మూల నక్షత్రం రోజున సరస్వతీ దేవిని పూజించడం, అలాగే మూల నక్షత్ర దోష శాంతి పూజలు చేయడం చాలా ముఖ్యం.సరస్వతీ దేవి మాతను తెల్లని వస్త్రాలు ధరించి, తెల్లని పూలతో (మల్లెలు, తెల్ల తామర) పూజించాలి. పుస్తకాలు, పెన్నులు, సంగీత పరికరాలను ఉంచి ఆరాధించాలి.నైవేద్యంగా దధ్యోదనం (పెరుగన్నం) సమర్పించాలి.మంత్రం: "ఓం ఐం సరస్వత్యై నమః" లేదా "యా కుందేందు" శ్లోకాన్ని పఠించాలి.విశేషం అని తెలిపారు పిల్లలు చదువులో ముందంజలో వుండాలి అనుకుంటే అమ్మ వారిని ప్రాతినిధ్యం ఉదయం స్మరిస్తు ఉండాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండారి వేణుగోపాల్ రావు,వెన్నమమేని కృష్ణారావు, ఎలిమిల్ల సత్తయ్య,కాలాగిరి బాపురెడ్డి,గంప రాములు, ఏన్నాకుల శ్రీకాంత్, చకినం ప్రసాద్, బోనగిరి సురేష్ కుమార్, ఆలయ మేనేజర్ గోపాలరావు, గంగన్న,చందు భక్తులు తదితరులు పాలుగొన్నారు.

# రామవరం చెరువును సందర్శించిన ఏసీపీ

**-వర్ధన్నపేట- గణేష్ విగ్రహాల నిమజ్జన ప్రక్రియను ప్రశాంతంగా పూర్తి చేయాలి**

**జనగామ జిల్లా కొడకండ్ల మీడియాటుడే సెప్టెంబర్ 19:** కొడకండ్ల మండలం రామవరం గ్రామం లో చెరువును సందర్శించి వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య, స్థానిక ఎస్ హెచ్ ఓ చింత రాజు లు గణేష్ విగ్రహాల నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా నిమజ్జన ప్రక్రియ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా, సురక్షితంగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు.నిమజ్జనం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని, నిమజ్జన ప్రక్రియ సజావుగా జరిగేలా అధికారులు, పోలీస్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఏసీపీ సూచించారు.భక్తులు పోలీసులకు సహకరించి గణేష్



నిమజ్జన కార్యక్రమాన్ని శాంతియుత వాతావరణంలో విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# చినరాయిగూడెంలో డిజిటల్ పంటల సర్వే పరిశీలన

**- ఖచ్చితంగా పంటల వివరాలు నమోదు చేయాలి: ఏఈఓ లక్ష్మణరావు**



**మణుగూరు, సెప్టెంబర్ 19(మీడియా టుడే):** మణుగూరు మండలం చినరాయిగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న డిజిటల్ పంటల సర్వేను వ్యవసాయ విస్తరణ అధికారి డా. కొమరం లక్ష్మణరావు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.సర్వేలో భాగంగా ప్రతి సర్వే నంబర్‌కు సంబంధించిన పొలానికి వెళ్లి సాగులో ఉన్న పంటను పరిశీలించి, పంట ఫొటోతో పాటు వివరాలను డిజిటల్ సర్వే యాప్‌లో నమోదు చేస్తున్నారు. ఈ ప్రక్రియను పరిశీలించిన ఏఈఓ లక్ష్మణరావు పంటల వివరాలు సర్వే నంబర్ వారీగా ఖచ్చితంగా నమోదు చేయాలని వాలంటీర్లకు సూచించారు.సర్వేను పారదర్శకంగా నిర్వహించి, రైతుల పంట వివరాల్లో ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్వే వాలంటీర్ కొమరం మధుకిరణ్, రైతులు తెల్లం నర్సింహారావు, కుంజ భద్రయ్య, కుంజ క్రిస్టయ్య, సత్యం, బత్తుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన మర్రి నిరంజన్‌రెడ్డి



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 19 (మీడియాటుడే)** : ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్‌రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తారామతిపేట గ్రామానికి చెందిన అచ్చిన శ్రీవాణికి రూ.60 వేల,ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి గ్రామానికి చెందిన గుండ్ల విక్రమ్‌కు రూ.60 వేల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం అందించారు.తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం మంజూరైనట్లు మర్రి నిరంజన్‌రెడ్డి తెలిపారు.అనారోగ్యంతో వైద్య ఖర్చులు భరించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ అవసరమైన సహాయం అందేలా కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఆర్థిక సహాయం మంజూరు చేయడంలో సహకరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

# అచ్చంపేటలో లడ్డువేలం రికార్డు ధర



**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 19):** అచ్చంపేట పట్టణంలోని రామ్ నగర్ కాలనీలో జరిగిన వినాయక నిమజ్జన వేడుకల్లో భాగంగా లడ్డు వేలం పాట నిర్వహించారు. ఈ సందర్భంగా లడ్డువేలం రికార్డు సృష్టించింది 26 కేజీల లడ్డును మాజీ కో-ఆప్షన్ సభ్యులు సాత్పత్తి రాములు లక్ష 30 వేల రూపాయలకు కైవసం చేసుకున్నారు. ఇది 25 ఏళ్ల గణేష్ ఉత్సవ చరిత్రలో అత్యధిక ధర పలికిందని, అలాగే 11 కేజీల లడ్డును ట్రాన్స్ జెండర్ తనూజ 50వేల రూపాయలకు దక్కించుకుంది. ఈ లడ్డు వేలం పాటలో పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# అచ్చంపేట హోటల్లో తనిఖీ నిర్వహించిన ఫుడ్ ఇన్స్పెక్టర్



**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 19):** అచ్చంపేట పట్టణంలోని పలు హోటల్లోను ఇన్స్పెక్టర్ శ్రీలత అకస్మికంగా తనిఖీ చేశారు. పట్టణంలోని నవ బృందావన్ ఫ్యామిలీ రెస్టారెంట్ నేషనల్ రెస్టారెంట్ ను తనిఖీ చేశారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని నాణ్యత గల ఆహారం అందించాలని హోటల్ యజమానులకు సూచించారు. టెస్టింగ్ స్టాల్ ను వినియోగించవద్దని నిర్వాహకులను హెచ్చరించారు. ఫ్రెజర్ లో చికెన్, మటన్, కూరగాయలు, ఆకుకూరలు, పెట్టొద్దని హోటల్ నిర్వాహకులకు సూచించారు.

# పాఠశాలలో విపత్తుల నిర్వహణపై అవగాహన కలిగించిన ఫైర్ అధికారులు.

## -పాలకుర్తి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ సిహెచ్ శ్రీ రాములు






**జనగామ జిల్లా మీడియాటుడే సెప్టెంబర్ 19:** దేవరుప్పుల మండలం,జడ్పీహెచ్ఎస్ చిన్నమడూరు పాఠశాలలో శుక్రవారం నాడు విపత్తుల నిర్వహణపై ఫైర్ డిపార్ట్మెంట్ వారు రెండుగంటల పాటు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.పాలకుర్తి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ సిహెచ్ శ్రీరాములు స్వయంగా విద్యార్థులకు,టీచర్లకు అవగాహన కలిగించారు .ఇండ్లలో ఉండే గ్యాస్ సిలిండర్ నుండి మంటలు వచ్చినపుడు ఎలా ఆర్పాలో వివరిస్తూ, ఖాళీ బకెట్ ను సిలిండర్ పై బోర్లించడం,చెద్దరు, బ్లాంకెట్,గోనె సంచులు వంటివి సిలిండర్ పై కప్పడం ద్వారా అవేవీ అందుబాటులో లేకుంటే కర్చీఫ్ తడిపి దానితో వేగంగా సిలిండర్ నుండి గ్యాస్ బయటకు వచ్చే రంధ్రాన్ని మూయడం ద్వారా మంటలు ఆర్పవచ్చని ప్రాక్టికల్ గా చేసి చూపించారు.ఏ కారణంగానైనా ఇంట్లో గానీ,షాపులలో గానీ,ఎక్కడైనా పెద్ద ఎత్తున అగ్ని ప్రమాదం జరిగితే ఫైర్ డిపార్ట్మెంట్ వారు ఎలా ఆ మంటలు ఆర్పడానికి తొమ్మిది రంధ్రాలు గల పైపు బ్రాంచ్ ను ఉపయోగించి బలమైన ఫోర్స్ తో నీళ్ళు చిమ్మడాన్ని పాఠశాల ఆవరణలో ప్రదర్శించారు. ఎక్కడైనా పెట్రోల్,డీజిల్ వంటి ఇంధనాలు పెద్ద మొత్తంలో లీకై మంటలు అంటుకున్నప్పుడు ఆ మంటలు ఆర్పడానికి ఇంధనం వ్యాపించిన ప్రదేశమంతటా నురగతో ఫోమ్ బెడ్ ఏర్పడేలా పైపుతో వేగంగా స్ప్రే చేయడాన్ని ప్రదర్శించారు.వంట చేసేటప్పుడు కాటన్ దుస్తులు ధరించడం,కాటన్ ఆప్రాన్ ధరించడం,గ్యాస్ లీకైనపుడు కిటికీలు, తలుపులు తెరవడం, గ్యాస్ యొక్క స్టవ్ యొక్క నాజిల్ ఆఫ్ చేయడం, ఎలక్ట్రిక్ స్విచ్ లు ఆన్ లేదా ఆఫ్ చేయకుండా ఉండటం, మొబైల్ ఫోన్లను చార్జింగ్ లో ఉంచినపుడు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆపరేట్ చేయకపోవడం, రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త వహించడం, మద్యం, డ్రగ్స్ వంటి వాటి బారిన పడకుండా ఉండటం, భారీ వర్షాలు, తుఫానులు, వరదలు, భూకంపాలు వంటి సహజ విపత్తుల సమయంలో పాటించవలసిన నియమాలు మొదలగు వాటిని విద్యార్థులకు వివరంగా తెలియజేసారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపా ధ్యాయులు డా. జి.కళావతి మాట్లాడుతూ గౌరవ కలెక్టర్,జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశానుసారం విపత్తుల నిర్వహణ గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశామని, ఫైర్ స్టేషన్ అధికారులకు విజ్ఞప్తి చేసి పిలిపించామని, జెడ్పీహెచ్ఎస్ చిన్న మడూర్ కాంప్లెక్స్ పరిధిలో నాలుగు పాఠశాలలు ఈ అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్నాయని, 250 మంది విద్యార్థులు, 20 మంది టీచర్లు ఈ కార్యక్రమం ద్వారా అవగాహన పొందారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫైర్ డిపార్ట్మెంట్ సిబ్బంది కె. నాగరాజు, సిహెచ్. శ్రీనివాస్, ఎ. కరుణాకర్, బి. గణేష్ విద్యార్థులకు గుర్తుండిపోయే విధంగా చక్కటి ప్రద్రర్శనలు చేసారు. కార్యక్రమంలో చిన్నమందూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. మాధవి, ఉపాధ్యాయులు ఎ. విజయలక్ష్మి, ఎ.మాధవి, సోని, హరిజన కాలనీ చిన్నమడూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు ఎన్. మాలతీ లత, బంజర ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. సుహాసిని, జడ్పీహెచ్ఎస్ చిన్నమడూరు పాఠశాల ఉపాధ్యాయులు కె. ఆనంద్ ప్రసాద్, పి. ప్రవీణ్, ఆర్. సుమతి, ఎం. వరలక్ష్మి, ఎన్. నళిని, సిహెచ్. వసంత, బి. రజనీకాంత్, డి. అంజిరెడ్డి, సరిత ఆర్, డి. రాజేశ్వరి, బి. రాజమణి మరియు సిబ్బంది దేవేంద్ర, అంజమ్మ, పుష్ప, యాకలక్ష్మి, గీత, ఉప్పలయ్య పాల్గొన్నారు.

# భూ రీ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలి

## - అంజనాపురంలో డిజిటల్ రీ సర్వే పనులను పరిశీలించిన కలెక్టర్ అంకిత్.

**బూర్గంపాడు, సెప్టెంబర్ 19(మీడియా టుడే):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొనసాగుతున్న భూ రీ సర్వే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శనివారం బూర్గంపాడు మండలం పినపాక పట్టీనగర్ రెవెన్యూ గ్రామ పరిధిలోని అంజనాపురంలో జరుగుతున్న డిజిటల్ భూ రీ సర్వే పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.సర్వేలో అనుసరిస్తున్న విధానం, భూముల కొలతలు, వివరాల నమోదు ప్రక్రియపై తహసీల్దార్ ప్రసాద్‌ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు పూర్తయిన పనుల పురోగతిని సమీక్షించి, నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా రీ సర్వేను వేగంగా పూర్తి చేయాలని లైసెన్సు సర్వేయర్లు యుగేందర్, అనూషలను ఆదేశించారు.118వ సర్వే నంబర్‌లోని 1,863 ఎకరాలకు గాను ఇప్పటివరకు 1,698 ఎకరాల్లో రీ సర్వే పూర్తయినట్లు సర్వేయర్లు కలెక్టర్‌కు వివరించారు. అటవీశాఖకు చెందిన సుమారు 200 ఎకరాలకు అనుమతులు లభించిన వెంటనే సరిహద్దుల సర్వే పూర్తి చేస్తామని తెలిపారు. అనంతరం స్థానిక రైతులు తమ్మినేని వెంకటేశ్వర్లు, తిరుపతయ్య, కొట్టె వెంకటే శ్వర్లు, భానోత్ రాజు, దాసరి ఆదినారా యణలతో కలెక్టర్ మాట్లాడి రీ సర్వేపై వారి అభిప్రా యాలు, సమస్యలు, సందేహాలను తెలుసుకున్నారు. భూ యజమానులు తమ భూములకు



సంబంధించిన వివరాలను అధికారులకు అందించి సర్వేకు సహకరిం చాలని కోరారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేపడుతున్న రీ సర్వే ద్వారా భూముల వివరాలను కచ్చితంగా నమోదు చేయడంతో పాటు భవిష్యత్‌లో భూ వివాదాలను తగ్గించే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అధికారులు, సర్వే సిబ్బంది, రైతులు సమన్వయంతో పనిచేసి ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరి ంచాలని ఆదేశించారు.కార్యక్రమంలో పినపాక పట్టీనగర్ సర్పంచ్ బాణోత్ పద్మ, ఉపసర్పంచ్ వెంకటరమణ, అధికారులు, సిబ్బంది, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# కీర్తిశేషులు స్వర్ణగంటి కమలమ్మ జ్ఞాపకార్థ కూడిక కార్యక్రమం

## పాల్గొని నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) , సెప్టెంబర్ 19:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలోని కాకి ఈశ్వర్ ముదిరాజ్ ఫంక్షన్ హాల్‌లో శనివారం కీర్తిశేషులు స్వర్ణగంటి కమలమ్మ జ్ఞాపకార్థం నిర్వహించిన కూడిక కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొని ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు.కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ సమన్వయకర్త, ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్ మాతృమూర్తి కీర్తిశేషులు స్వర్ణగంటి కమలమ్మను స్మరించుకుంటూ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం మండల అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, మహేశ్వరం మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కున యాదయ్య, తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, ఫ్యూచర్ సిటీ జేఏసీ చైర్మన్ వత్తుల రఘుపతి, శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ మహేశ్వరం మండల చైర్మన్ మహమ్మద్ ఇర్షాద్, మహేశ్వరం పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వర్ణగంటి ఆకాష్, మన్సాన్‌పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీశైలం, గంగారం గ్రామ శాఖ అధ్యక్షుడు రవి నాయక్, మహేశ్వరం గ్రామ 10వ వార్డు ఇన్‌చార్జి కాకి మల్లేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.అలాగే పినమోని శ్రీకాంత్ ముదిరాజ్, గ్రామ పెద్దలు దత్తు నాయక్, కటికల శ్రీహరి ముదిరాజ్ తదితరులు హాజరై కీర్తిశేషులు స్వర్ణగంటి కమలమ్మకు నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి దుఃఖంలో భాగస్వాములమని నాయకులు తెలిపారు.

# నిమజ్జనానికి పటిష్ట బందోబస్తు.. రౌడీషీటర్లపై నిఘా

## - ప్రశాంతంగా నిమజ్జనం నిర్వహణకు చర్యలు -నేరాలకు దూరంగా ఉండాలని సూచించిన పోలీసు అధికారులు





**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 19 (మీడియా టుడే):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గణేష్ నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా పోలీసు శాఖ పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు భద్రాచలం డీఎస్పీ అరుణ్‌కుమార్ నిమజ్జన ప్రాంతాన్ని పరిశీలించి భద్రతా ఏర్పాట్లపై పోలీసు అధికారులకు సూచనలు చేశారు. నిమజ్జన బందోబస్తు కోసం సుమారు 200 మంది పోలీసు అధికారులు, సిబ్బందిని నియమించడంతో పాటు డీడీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. డీజేలు, క్రాకర్స్‌కు అనుమతి లేదని, మద్యం సేవించి నిమజ్జనానికి రావడం, వాహనాలు నడపడం చేయరాదని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఇదే సమయంలో ఎస్పీ ఆదేశాల మేరకు ఇల్లందు పోలీస్‌స్టేషన్‌లో సబ్‌డివిజన్ పరిధిలోని రౌడీషీటర్లకు డీఎస్పీ వెంకన్నబాబు కౌన్సెలింగ్ నిర్వహిం చారు. ఎలాంటి నేర కార్యకలాపాలకు పాల్పడకుండా సత్ప్రవర్తనతో మెలగాలని, శాంతిభద్ర తలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. రౌడీషీటర్ల కదలికలు, ప్రవర్తనపై పోలీసుల నిఘా కొనసాగుతుందని తెలిపారు. కుటుంబ సభ్యులతో ప్రశాంతంగా జీవిస్తూ సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా మెలగాలని సూచించారు.ఈ కార్యక్రమాల్లో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నషా(మత్తు) ముక్త్ యువ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్




**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 19 :** పటాన్‌చెరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "నశా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్" కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర సంకల్ప్ సమారోహ్ -- యువ ప్రతిజ్ఞ మరియు సంతకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ నాయకులు, ఎండీర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి నశా(మత్తు) రహిత సమాజ నిర్మాణానికి ప్రతిజ్ఞ చేసి, సంతకాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, చదువు, నైపుణ్యాలు, క్రీడలపై దృష్టి పెట్టాలి. మంచి లక్ష్యాలతో ముందుకు సాగుతూ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలి. నశా రహిత యువతే మన సమాజానికి బలం అని అన్నారు. యువత తమ భవిష్యత్తును సన్మార్గంలో తీర్చిదిద్దుకుని, సమాజ అభివృద్ధిలో బాధ్యతాయుతంగా భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, పోలీసులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తులేకలాన్ విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 19 (మీడియాటుడే):** తులేకలాన్ (పెత్తుల్ల) గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామస్తులు ుఃత్రాణజూ ఏడీకి వినతిపత్రం అందజేశారు.గ్రామంలోని సీసీ రోడ్డు వద్ద రెండు ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకర స్థాయిలో తక్కువ



ఎత్తులో ఉన్నాయని, గతంలో విద్యుత్ షాక్‌తో రెండు మూగజీవాలు మృతి చెందాయని నాయకులు తెలిపారు. ప్రజలు, చిన్నారులకు ప్రమాదం జరగకుండా ట్రాన్స్‌ఫార్మర్ల ఎత్తు పెంచి కాంక్రీట్ బేస్‌మెంట్లు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే రహదారికి అడ్డంగా, శిథిలావస్థలో ఉన్న సుమారు 20 పాత విద్యుత్ స్తంభాలను తొలగించి కొత్త స్తంభాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్, గ్రామ అధ్యక్షుడు అచ్చన శివశంకర్, దీజ సెల్ అధ్యక్షుడు కోడూరి మహేష్, ుజ సెల్ అధ్యక్షుడు బోడ సంజీవ, పంబలి ప్రభు, బత్తుల శ్రీనివాస్, కోడూరి జంగయ్య, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన డీసీపీ వెస్ట్ జోన్



**జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం సెప్టెంబర్ 19::** డీసీపీ వెస్ట్ జోన్ రాజా మహేంద్ర నాయక్, ఐపీఎస్ శని వారం రోజు తొర్రూరు (జె) గ్రామంలోని చెరువు గణేష్ నిమజ్జన ప్రదేశాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. నిమజ్జనం సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన భద్రతా, ట్రాఫిక్ ఏర్పాట్లు చేపట్టాలని పోలీసు సిబ్బందికి, నిర్వాహకులకు సూచించారు.అనంతరం పాలకుర్తిలోని గణేష్ మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఐ భరత్, ఎస్ఐ పావన్ కుమార్, పాలకుర్తిలో పాల్గొన్నారు.పాలకుర్తి గ్రామంలో ప్రతి సంవత్సరం నిమజ్జనం నిర్వహించే కోనమ్మకుంటలో నీరు లేని కారణంగా, ఈ సంవత్సరం గణేష్ నిమజ్జనం తొర్రూరు (జె) చెరువు వద్ద నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రజలు, గణేష్ మండపాల నిర్వాహకులు ఈ విషయాన్ని గమనించి పోలీసులకు సహకరించాలని కోరారు.

# సిఎంర రిలీఫ్ ఫండ్ చెక్కు అందుకుంటున్న ప్రవంతి



**నేలకొండపల్లి సెప్టెంబర్ 19 మీడియా టుడే ప్రతినిధి**

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కునుమంత్రి పొంగులేటి పిఏ దయాకర్ రెడ్డి చేతుల మీదుగా అందుకుంటున్న దామలప్రవంతి.

శనివారం నేలకొండపల్లి కాంగ్రెస్‌పార్టీ కార్యాల యంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిఏ దయాకర్ రెడ్డి. నేలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. అనాసాగరం గ్రామానికి చెందిన దామల ప్రవంతికి పదిహేను వేల రూపాయల చెక్కు ,షేక్ సైదులు సాహెబ్,కి 14వేల 500 రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు, నేలకొండపల్లి ఏఎంసీ మాజీ చైర్మన్ సీతారాములు. అనాసాగరం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ షేక్ మాదర్ సాహెబ్, జోగుపర్తి వెంకన్న. గ్రామం కాంగ్రెస్ పార్టీ నాయకులు ,మెళ్ళాచేరువు నాగేశ్వరరావు,కర్రి నర్సయ్య, తాటికొండ.కిష్టయ్య,తుమ్మలపల్లివెంకటనారాయణ,బొడ్డు నాగేశ్వరరావు,ఉటుకురి ప్రభాకర్,తదితరులుపాల్గొన్నారు.

## నూతన ఉపాధ్యాయుడు రజనీకాంత్‌కు ఘన సన్మానం

### సర్పంచ్ బానోతు రాఘవేంద్ర ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం

పాలడుగుల నాగరాజు,మీడియా టుడే,
గీసుకొండ,సెప్టెంబర్ 19



సూర్య తండ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాలకు వర్క్ అడ్జస్ట్మెంట్ డిప్యూటేషన్‌పై విధుల్లో చేరిన నూతన ఉపాధ్యాయుడు రజనీకాంత్‌ను సర్పంచ్ బానోతు రాఘవేంద్ర ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.గత 20 సంవత్సరాలుగా మూతపడిన పాఠశాలను పునఃప్రారంభించడంతో పాటు, అతి తక్కువ వ్యవధిలోనే ఇద్దరు ఉపాధ్యాయులు అందుబాటులోకి వచ్చేలా సర్పంచ్ రాఘవేంద్ర ప్రత్యేకంగా కృషి చేశారు.విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు మంచి నడవడి, క్రమశిక్షణను అందించేందుకు పాఠశాల అభివృద్ధిపై సర్పంచ్ చేస్తున్న కృషిని గ్రామ ప్రజలు అభినందించారు. పాఠశాలకు అవసరమైన సదుపాయాల కల్పనకు మరింత సహకారం అందించాలని గ్రామస్తులు కోరారు.

## చేయూత పింఛన్ దరఖాస్తుదారుల వివరాలు పరిశీలించిన ఎంపీడీవో : జలంధర్ రెడ్డి

మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 19





యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో శనివారం రోజు చేయూత పెన్షన్ దరఖాస్తుదారుల వివరాలను క్షేత్రస్థాయి పరిశీలన నిమిత్తం చేయూత పింఛన్ దరఖాస్తుదారుల నివాసాల వద్దకు వెళ్లి వారి వివరాలను పరిశీ లించిన ఎంపీడీవో జలంధర్ రెడ్డి. చేయూత పింఛన్ లబ్ధిదారుల దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలించినలో వలిగొండ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ మలుగ మాధవి వెంకటేశం గ్రామపం చాయతీ కార్యదర్శి ఎస్.కె. రసూల్ వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## అద్భుతమైన చికిత్స అందించి..పసి ప్రాణానికి పునర్జన్మనిచ్చిన శిశురక్ష ఆసుపత్రి వైద్యులను అభినందించిన జగ్గారెడ్డి



సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, సెప్టెంబర్ 19.

నెలలు నిండకముందే పుట్టిన తమ బాబు ఆరోగ్యం అత్యంత విషమంగా ఉందని జగ్గారెడ్డి వద్దకు వచ్చిన తల్లిదండ్రులు,కేవలం 980 గ్రాముల బరువు ఉండటంతో పాటు లంగ్స్ కూడా డెవలప్ కాకపోవడంతో ఆవేదన వ్యక్తం చేసిన తల్లిదండ్రులు,వెంటనే ఆ పసిబిడ్డను సంగారెడ్డిలోని శిశురక్ష చిల్డ్రన్స్ ఆసుపత్రిలో చేర్పించిన జగ్గారెడ్డి,50 రోజులపాటు చికిత్స అందించి బిడ్డకు పునర్జన్మ నిచ్చిన శిశురక్ష ఆసుపత్రి వైద్యులుఆరోగ్యం గణనీయంగా మెరుగుపడి 980 గ్రాముల బిడ్డ ప్రస్తుతం 1.6కిలోల బరువుకు చేరిందిఈ విషయం తెలిసి స్వయంగా ఆసుపత్రికి వచ్చి శురక్ష ఆసుపత్రి డాక్టర్లను, యాజమాన్యాన్ని అభినందించిన జగ్గారెడ్డి, సంగారెడ్డిలో ఇలాంటి అరుదైన చికిత్స అందించి పసిబిడ్డ ప్రాణాలు కాపాడటం గొప్ప విషయమని తెలిపిన జగ్గారెడ్డి,సంగారెడ్డి పట్టణంలోని శిశురక్ష చిల్డ్రన్స్ హాస్పిటల్ డాక్టర్లు అరుదైన చికిత్స అందించి నవజాత శిశువు ప్రాణాలను కాపాడారు. నెలలు నిండకముందే, కేవలం 980 గ్రాముల బరువుతో జన్మించిన శిశువుకు పునర్జన్మనిచ్చారు. ఊపిరితిత్తులు డెవలప్ కాకపోవడంతో పాటు కిడ్నీలు పనిచేయకపోవడంతో డయాలసిస్ చేయాల్సి వచ్చింది. వెంటిలేటర్ పై శిశువును ఉంచి విజయవంతంగా చికిత్స అందించారు. 50 రోజుల చికిత్స తర్వాత ఆ పసి బిడ్డ బరువు 1.6 కిలోలకు పెరిగింది.అత్యంత విషమంగా ఆరోగ్య పరిస్థితి ఉన్న నవజాత శిశువును శిశు రక్ష ఆసుపత్రి డాక్టర్లు బతికించారని తెలుసుకున్న జగ్గారెడ్డి స్వయంగా అక్కడికి వెళ్లారు. నవజాత శిశువును చూసి, డాక్టర్లను ఆసుపత్రి యాజమాన్యాన్ని అభినందించారు. హైదరాబాద్ కి వెళ్లాల్సిన అవసరం లేకుండా సంగారెడ్డి లోనే అత్యాధునిక వైద్య సేవలు అందించి, పసిబిడ్డకు ప్రాణం పోసిన తీరును ఆయన ప్రశంసించారు. శిశు రక్ష ఆసుపత్రి డాక్టర్లు ఆ శిశువును కంటికి రెప్పలా కాడి, ఆ తల్లిదండ్రుల కళ్ళల్లో సంతోషం నింపారని ఆయన వివరించారు.సగం బిల్లు మాత్రమే తీసుకున్న ఆసుపత్రి యాజమాన్యం,50 రోజుల చికిత్స కు గాను దాదాపు నాలుగు లక్షల పైగా బిల్లు అయింది. శిశువు తల్లిదండ్రులు రెండు లక్షల వరకు చెల్లించారు. మిగతా మొత్తాన్ని తాను చెల్లిస్తానని జగ్గారెడ్డి తెలిపారు. కానీ ఆసుపత్రి యాజమాన్యం బిల్లులో సగం మినహాయింపు ఇచ్చింది.

## ప్రకాష్ నగర్ నంది విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన వితరణ

మిర్యాలగూడ, సెప్టెంబర్ 19
(మీడియా టుడే):



మిర్యాలగూడ పట్టణ తొమ్మిదవ వార్డు ప్రకాష్ నగర్ లో నంది విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణ టూటౌన్ సీఐ సోమ నరసయ్య, ఎస్సై రమేష్, ఏఎస్ఐ చంద్రయ్య, 8వ వార్డు కౌన్సిలర్ ఆంగోత్ చక్రి నాయక్, 9వ వార్డు కౌన్సిలర్ అవుట శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణనాథునికి ఏర్పాటు చేసిన మహామండపంలో స్వామి వారికి ధూపదీప నైవేద్యాలు సమర్పించి, వార్డు ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.? పూజా కార్యక్రమాల అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి, భక్తులకు స్వయంగా ప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నార్ల రవి, ఇటికాల శివ, చిలువేరు కళ్యాణ్, ఇటికాల దశరథ, ఈశ్వర్, అర్జున్, సత్యనారాయణ, రామకృష్ణ, కూరపాటి సైదులు, డాక్టర్ అంజిబాబు, రాంబాబు, నరేష్, రవి, ఉపేందర్, అమర్, సుమన్, తేజ, చందు, రోహిత్, లక్ష్మణ్, కమిటీ మహిళలు, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమక్షంలోనే భూముల రీసర్వే పకడ్బందీగా నిర్వహించాలి

### రీసర్వే ద్వారా భూసమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్న కలెక్టర్ చిత్రా మిశ్రా

### ఉల్లంపల్లిలో రీసర్వే,ఆయిల్ పామ్ నర్సరీ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్



చిగురుమామిడి మండల రిపోర్టర్
మీడియా టుడే , సెప్టెంబర్ 19

భూముల రీసర్వేను నిబంధనల ప్రకారం అత్యంత పకడ్బందీగా నిర్వహిస్తూ,రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూముల రీసర్వే ప్రక్రియను కరీంనగర్ ఆర్డీవో షర్మిలతో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా సర్వే అధికారులతో మాట్లాడి ఇప్పటివరకు జరిగిన పురోగతిపై పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రీసర్వే ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు.సర్వే నిర్వహించే ముందు సంబంధిత రైతులకు తప్పనిసరిగా ముందస్తు సమాచారం అందించాలని, వారి సమక్షంలోనే సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేశారు.అధునాతన సాంకేతిక పరికరాలతో సర్వే చేస్తున్నందున,హద్దుల వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా రికార్డు చేయాలని ఆదేశించారు.కాగా గ్రామంలో రెండు బృందాలు రీసర్వే నిర్వహిస్తున్నా యని, ఇప్పటివరకు 605ఎకరాల సర్వే పూర్తయిందని తహసీల్దార్ కనకయ్య కలెక్టర్‌కు వివరించారు. అనంతరం ఉల్లంపల్లిలోని ఓదెల మల్లన్న గుట్ట వద్ద ఆయిల్ పామ్ నర్సరీ ఏర్పాటుకు ప్రతిపాదించిన ప్రభుత్వ స్థలాన్ని కలెక్టర్ చిత్రా మిశ్రా పరిశీలించారు. ఈ సందర్భంగా స్థలానికి సంబంధించిన వివరాలను ఆర్డీవో షర్మిల,తహసీల్దార్ కనకయ్యలను అడిగి తెలుసు కున్నారు. పోటోకాల్ పాటిస్తూ, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నర్సరీ ఏర్పాటు ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కనకయ్య, సర్పంచ్ అలువాల శంకర్,ఆర్ఐ నాగరాజు ,సర్వే సిబ్బంది,పలువురు మండల అధికారులు పాల్గొన్నారు.

# లింగాల కేదారి--పుష్పలత దంపతుల పదవ రోజు కార్యక్రమం

### కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితుల ఘన నివాళి

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ సెప్టెంబర్ 19(మీడియా టుడే న్యూస్ )

లింగాల కేదారి, పుష్పలత దంపతుల పదవ రోజు కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు మరియు సన్నిహితుల సమక్షంలో భావోద్వేగ వాతావర ణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాన్ని పూలతో అలంకరించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. కేదారి, పుష్పలత దంపతులు తమ కుటుంబ సభ్యులతో పాటు బంధుమిత్రులతో ఎంతో ఆప్యాయంగా మెలిగేవారని, వారి మరణం కుటుంబానికి తీరని లోటుగా మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వారు భౌతికంగా దూరమైనప్పటికీ, వారి జ్ఞాపకాలు ఎప్పటికీ కుటుంబ సభ్యుల హృదయాల్లో నిలిచిపోతాయని తెలిపారు.పదవ రోజు కార్యక్రమంలో పాల్గొన్న బంధువులు, స్నేహితులు దంపతుల చిత్రపటానికి నివాళులర్పించి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు."వారి ఆత్మకు శాంతి చేకూరాలి.. కుటుంబ సభ్యులకు



మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాం" అని పలువురు పేర్కొన్నారు.

# మహ్మదాపూర్‌లో పాడి పశువుల మెగా హెల్త్ క్యాంప్

### కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో నిర్వహణ -- పశుపోషకులకు అవగాహన



మహ్మదాపూర్ గ్రామంలో పాడి రైతుల సంక్షేమం, పాడి పశువుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో మహ్మదాపూర్ గ్రామంలో పాడి పశువుల మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రేమ్ కుమార్ డిడిహెచ్ పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన చికిత్సలు, మందులు అందించారు.పశువుల ఆరోగ్యం, పాడి పరిశ్రమ అభివృద్ధి కోసం రైతులు పశువుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని కార్యక్రమ నిర్వాహకులు సూచించారు. పశువులకు సకాలంలో టీకాలు, వైద్య పరీక్షలు చేయించడంతో పాటు పౌష్టికాహారం అందించడం ద్వారా అధిక పాల ఉత్పత్తిని సాధించవచ్చని అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎంపీఐ అధ్యక్షుడు పిట్టల క్రాంతి కుమార్ సూపర్వైజర్ రవి మాట్లాడుతూ పాడి రైతులకు అండగా నిలవడం, పశువులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఇలాంటి ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పశు వైద్య సేవలను రైతులకు మరింత చేరువ చేయాల్సిన అవసరం ఉందన్నారు. మెగా హెల్త్ క్యాంప్‌కు గ్రామంలోని పాడి రైతులు, పశుపోషకులు హాజరై తమ పశువులకు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమం పట్ల రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రవి డైరెక్టర్ పిట్టల శ్రీనివాస్ విఏ తిరుపతి విఏ నరేష్ సెక్రటరీ బుర శ్రీకాంత్ టెస్టర్ సంఘం వెంకటేష్ గ్రామ రైతులు పాల్గొన్నారు

# కుంటలుగా మారిన రోడ్లు

### మున్సిపల్ కార్యాలయం ముట్టడిస్తాం - కోస్గి బిఆర్ఎస్ ఇంచార్జ్ వెంకట్ నర్సిములు హెచ్చరిక

కోస్గి మీడియా టుడే, సెప్టెంబర్ 19:

కోస్గి మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డు ప్రధాన రహదారి దుస్థితిపై స్థానిక ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు మొత్తం పెద్ద పెద్ద గుంతలుగా మారి, వర్షపు నీరు నిలవడంతో చెరువులను తలపిస్తోంది. ఈ దారుణ పరిస్థితిపై అధికారులు, పాలకులు ఎన్నిసార్లు విన్నవించినా స్పందించకపోవడంపై వార్డు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ రహదారి గుండా నిత్యం ప్రయాణించే స్కూల్ బస్సులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర నరకయాతన అనుభవిస్తున్నారు. కనీసం అత్యవసర సమయాల్లో 108 అంబులెన్స్ వాహనాలు కూడా రాకపోకలు సాగించలేని విధంగా రోడ్డు ధ్వంసమైంది. నిలిచిన నీటితో దోమలు వ్యాప్తి చెంది రోగాల బారిన



పడే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.ఈ సందర్భంగా కోస్గి బిఆర్ఎస్ ఇంచార్జ్ వెంకట్ నర్సిములు మాట్లాడుతూ.. అధికారులు వెంటనే స్పందించి యుద్ధప్రాతిపదికన రోడ్డు పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.



లేనిపక్షంలో వార్డు ప్రజలతో కలిసి మున్సిపల్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నారాయణ, వెంకటేష్, బాల్ రాజ్, శ్రీను నాయక్, క్రిష్ణ, తిరుపతి, బాలయ్య, సత్తయ్య మరియు వార్డు ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన ఎక్సైజ్ ఎస్సై సీఐ లను కలిసి శుభాకాంక్షలు తెలిపిన గీత పనివారల సంఘం

**గీత పని వారల సంఘం ఆధ్వర్యంలో రామన్నపేట ఎక్సైజ్ ఆఫీస్ కి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన**

**సి.ఐ ఏడుకొండలు, ఎస్సై అరుణ్ కుమార్ కి సన్మానం**

**గీత పని వారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్,సొసైటీ ఉపాధ్యక్షులు**

**,గీత పని వారల మండల నాయకులు లగ్గోని యాదయ్య**

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియాటుడే, సెప్టెంబర్ 19: రామన్నపేట,ప్రతినిధి

రామన్నపేట సర్కిల్‌కి ఎక్సైజ్ సి.ఐ గా ఏడుకొండలు, ఎస్సైగా అరుణ్ కుమార్ నూతనంగా బాధ్యతలు స్వీకరించినందున గీత పనివారల సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో వారికి ఘనంగా శాలువతో సన్మానించి వారు మాట్లాడుతూ,కల్లుగీత సహకార సంఘం సొసైటీలకు ప్రభుత్వం తరఫున వచ్చే ఎక్స్ గ్రేషియాలను,ఫించను ఇతర సమస్యలను త్వరగా పరిష్కారం అయ్యేలా చేయాలని, బెల్ట్ షాపులను నివారించి,కల్తీ మధ్యాన్ని ,కల్తీ కల్లును అరికట్టేలా చర్యలు తీసుకోవాలని సీ.ఐ, ఎస్.ఐ లను కోరారు, దానికి సిఐ స్పందించి మాట్లాడుతూ కల్తీ మధ్యాన్ని, కల్తీకల్లును సహించేది లేదని,గీత పని వారల సమస్యలు త్వరితగతిన పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో గీత పనివారల సంఘం మండల అధ్యక్షులు గంగాపురం వెంకటయ్య, సినియర్ నాయకులు గంగాపురం, యాదయ్య, సొసైటీ మెంబర్లు చెరుకు శివరాజ్, నోముల వెంకటేశం, భూపతి నరసింహ,చెరుకు సత్యనారాయణ,వీరమల్ల లక్ష్మీనారాయణ, బండారపు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# 136మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులపంపిణీచేసినదయాకర్ రెడ్డి



**నేలకొండపల్లి సెప్టెంబర్ 19 మీడియా టుడే ప్రతినిధి** రాష్ట్రరెవెన్యూమంత్రిపొంగులేటి చొరవతో మంజూరైనా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను. శనివారంనేల కొండపల్లిలోనిక్యాంపుకార్యాలయంలో.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిఏ దయాకర్ రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు.పేదలకు మెరుగైన వైద్యంఅందించడంతోపాటు,ఆర్థికంగాఅండగా లిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారాసహాయం అందిస్తోందని దయాకర్‌రెడ్డిచెప్పారు.నేలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాలకుచెందినదాదాపు136మందిలబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. అర్హులందరికీసంక్షేమఫలాలుఅందుతాయనిఇందిరమ్మఇళ్లను మంజూరుచేస్తున్నామని దయాకర్‌రెడ్డి చెప్పారు. నేలకొండపల్లి మండలంలో త్వరలోనే ఇళ్ల కేటాయిం పుప్రక్రియపూర్తవుతుందని. వర్షాభావ పరిస్థితులు నెలకొన్నప్పటికీ పంటలు సాగు జేపట్టినరైతులకు ఇబ్బందులు కలగకుండాపాలేరు రిజర్వాయర్‌ద్వారాసాగునీరుఅందించినట్లు ఆయన చెప్పారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధిఫలాలు అందించడమే మంత్రి పొంగులేటి లక్ష్యమని వివరించారు. ఈకార్యక్రమంలో నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు కొడాలి గోవిందరావు, జెర్రి పోతుల సత్యనారాయణ. బాబురెడ్డి. రాయిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్.బోయినవేణు.మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్. సీతారాములు.ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మామిడి వెంకన్న, పసుపులేటి శ్రీలతపలువురుప్రజాప్రతినిధులు, కాంగ్రెస్. పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

### ఎస్ బిఎం జిల్లా కోఆర్డినేటర్ కరుణాకర్



**జనగామ జిల్లా కొడకండ్ల**
**మీడియాటుడే సెప్టెంబర్ 19:**

స్వచ్ఛతా హి సేవా - 2026 కార్యక్రమం లో భాగంగా మండల కేంద్రంలోని నీ టీఎస్ ఆర్ఎస్ పాఠశాలలో ప్రిన్సిపాల్ స్రవంతి అధ్యక్షతన ఎస్ బి ఎం రూల్స్ పై ఏర్పాటు చేసిన అవగాహన ఈ కార్యక్రమశీ లో స్థానిక సర్పంచ్ కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అధ్యక్షులు ప్రిన్సిపల్ , మండల అధికారులు ఎంఆర్ఓ, ఎంపీడీఓ , ఎస్ బిఎం కా రుణాకర్ , ఏపిఓ, కార్యదర్శి అధికారులు అందరికి, ఉపాధ్యాయులకు ,ప్రియమైన విద్యార్థులకు నా యొక్క నమస్కారం.శనివారం రోజు మనం జరుపుకుంటున్న స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం కేవలం ఒక పండుగ కాదు, ఇది మన బాధ్యత.మన గాంధీజీ కన్న కల - స్వచ్ఛ భారత్. అది మన ఇంటి నుంచే మొదలవ్వాలి. దీనికోసం మనం చేయాల్సిన 4 పనులు:1. ఇంటి పరిసరాల్లో చెత్త వేయవద్దు - తడి చెత్త, పొడి చెత్త వేరు చేయండి.2. ప్లాస్టిక్ వాడకం తగ్గించండి - గుడ్డ సంచులు వాడండి.3. ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి వాడకం - బహిరంగ మల విసర్జన లేని గ్రామంగా చేద్దాం.4. మన గ్రామ చెరువు, వీధులను శుభ్రంగా ఉంచుకుందాం. మన కొడకండ్ల గ్రామాన్ని తెలంగాణలోనే ఆదర్శ స్వచ్ఛ గ్రామంగా నిలబెట్టడం మన లక్ష్యం. ఇందుకోసం ప్రతి ఒక్కరూ శ్రమదానంలో పాల్గొనాలని కోరుతున్నాను.స్వచ్ఛత ఉంటేనే ఆరోగ్యం, ఆరోగ్యం ఉంటేనే అభివృద్ధి.

## ప్లాట్ ఆ లేదా గుంటన లోటస్ ఫామ్ ల్యాండ్ చెప్పాలి

**-ఫార్మ్ ల్యాండ్ గుంటల వారిగా రిజిస్ట్రేషన్ నిలిపివేయాలి**

**-గుంటల వారిగా అమ్మితే కొనరాదని అధికారులు ప్రెస్ మీట్ పెట్టి చెప్పాలి**



**నారాయణఖేడ్ జెట్ న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 18.న**

నారాయణఖేడ్ మండలంలోని,నాగల్గిద్ద మండలంలోని,లోటస్ ఫార్మ్ ల్యాండ్ పై చర్యలు తీసుకొని గుంటల వారిగా రిజిస్ట్రేషన్ నిలిపివేయాలని సిర్గాపూర్ తాసిల్దార్ గారికి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం నారాయణఖేడ్ ఏరియా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ సిర్గాపూర్ మండల పరిధిలో లోటస్ ఫార్మ్ ల్యాండ్ పేరుతో రైతుల దగ్గర తక్కువ ధరకే ఇస్తున్నామంటూ సోషల్ మీడియాలో వైరల్ చేస్తూ పట్టణవాసులకు మోసం చేస్తూ గుంటలవారీగా రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుంది కాబట్టి ఇలా మరోవైపు ఫ్లాట్లు అంటూ గుంటలవారీగా రిజిస్ట్రేషన్ చేయడం సరైంది కాదని ప్లాట్ అయితే డెడిసీపీ లేవట్టు పర్మిషన్ ఇవన్నీ ఉండాలి కానీ అవేమీ లేకుండా ప్రచారంకు ప్లాట్లు గుంటలవారీగా రిజిస్ట్రేషన్ చేస్తున్న లోటస్ ఫార్మ్లాండే చర్యలు తీసుకొని గుంటలవారీగా రిజిస్ట్రేషన్ నిలిపివేయాలని అన్నారు

## కొరటికల్ జిపఉపాలో నో నాగ్ డే



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు19(మీడియా టుడే):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కొరటికల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బ్యాగ్లెస్ డేను తేది: 19.09.2026 మూడవ శనివారం రోజున నిర్వహించారు.విద్యార్థులు నెల రోజుల పాటు పాఠశాలకు బ్యాగ్ లతో హాజరై ఒత్తిడికి లోనూ కాకుండా ప్రతి నెల మూడవ శనివారం జాయ్ ఫుల్ లెర్నింగ్,ఒత్తిడి లేని విద్య అందించడంలో భాగంగా క్విజ్ పోటీలు నిర్వహించి ఆటలు ఆడించారు.చదువులో వెనుకబడిన విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ప్రతి మూడవ శనివారం ఇలాంటి కార్యక్రమాలను ప్రభుత్వం ప్రవేశ పెట్టినదని పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు డి వెంకన్న తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వామి, రవి,వర ప్రసాద్, శ్రీనివాస చారి,అనురాధ, వెంకటేశం, మాధవి,విద్యార్థులు పాల్గొన్నారు.

# కాచికల్‌లో ఎస్‌బీఐ మినీ బ్యాంక్ ప్రారంభం

**గ్రామంలోనే బ్యాంకింగ్ సేవలకు శ్రీకారం-రైతులు, కూలీలు, విద్యార్థులకు అందుబాటులోకి సేవలు.**

**నెల్లికుదురు, తొర్రూరుకు వెళ్లే అవసరం లేకుండా సౌకర్యం.**

**నెల్లికుదురు, సెప్టెంబర్ 18(మీడియా టుడే)** గ్రామ ప్రజలు, రైతులు, వ్యవసాయ కూలీలు, విద్యార్థులకు బ్యాంకింగ్ సేవలను చేరువ చేయాలనే ఉద్దేశంతో కాచికల్ గ్రామంలో ఎస్‌బీఐ మినీ బ్యాంక్ పాయింట్‌ను ప్రారంభించారు. నగదు ఉపసంహరణ, డిపాజిట్, కొత్త ఖాతాల ప్రారంభం తదితర సేవలు ఇకపై గ్రామంలోనే పొందవచ్చని నిర్వాహకులు తెలిపారు. నెల్లికుదురు, తొర్రూరుకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి రావడంతో గ్రామస్తులకు సౌకర్యం కలగనుంది.మినీ బ్యాంక్ పాయింట్ ఏర్పాటుకు సహకరించిన గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇట్టే దేవేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాదవ రెడ్డి, నెల్లికుదురు ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ తోట ప్రవీణ్ కుమార్‌కు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామస్తులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో సర్పంచ్ ఇట్ట లీలా దేవేందర్ రెడ్డి, తోట ప్రవీణ్ కుమార్, యాదవ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ హెచ్. వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షుడు బాలాజీ నాయక్, మాజీ ఎంపీటీసీ ప్రకాష్, మాజీ సర్పంచ్ గూగులోత్ శ్రీనివాస్, పీఏసీఎస్ డైరెక్టర్ రావుల సతీష్, ఉపసర్పంచ్ కుమార్, వార్డు సభ్యులు గట్టు ఉపేందర్, ఇడపక ముత్తయ్య, రెడ్డబోయిన యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



# వినాయక నిమజ్జన ఏర్పాట్లపై అధికారుల సంయుక్త పరిశీలన

**నిమజ్జనం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా చర్యలు -గీసుగొండ సీఐ విశ్వేశ్వర్**



**పాలడుగుల నాగరాజు,మీడియా టుడే ,గీసుగొండ, సెప్టెంబర్ 19**

రానున్న వినాయక నిమజ్జన ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు కట్ట మల్లన్న చెరువు కట్ట, నిమజ్జన ప్రదేశాలను స్థానిక తహసీల్దార్‌తో పాటు వివిధ శాఖల అధికారులు సంయుక్తంగా పరిశీలించారు.ఈ పరిశీలనలో ఫిషరీస్, మున్సిపల్, ఆర్అండ్‌బీ, దేవాదాయ, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖల అధికారులు పాల్గొన్నారు. నిమజ్జన సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు, సీసీ కెమెరాల ఏర్పాటు, మౌలిక సదుపాయాలు, విద్యుత్, రహదారి సౌకర్యాలు, చెరువు కట్ట భద్రత, నీటిలో భద్రతా చర్యలు వంటి అంశాలను శాఖల వారీగా పరిశీలించారు.గుర్తించిన సమస్యలపై ఆయా శాఖల అధికారులు తక్షణమే చర్యలు చేపట్టి, నిమజ్జన ఉత్సవాల నాటికి అవసరమైన పనులన్నీ త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఇప్పటికే చెరువులో పూడికతీత పనులు ప్రారంభమయ్యాయని, మిగిలిన పనులను కూడా పూర్తిస్థాయిలో చేపట్టి అన్ని శాఖల సమన్వయంతో నిమజ్జన కార్యక్రమం ఎలాంటి అవాంతరాలు లేకుండా సజావుగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.

**అధికారుల విజ్ఞప్తి**

ప్రజలు, వినాయక మండపాల నిర్వాహకులు, భక్తులు అధికారులకు సహకరించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు తోడ్పడాలని గీసుగొండ సీఐ విశ్వేశ్వర్ కోరారు.

## విఘ్నేశ్వరుడి సేవలో మాజీ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి



**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ సెప్టెంబర్ 19:**

శంకర్ నగర్ ఫేస్-1లో వినాయక చవితి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలు, ఆధ్యాత్మిక శోభ నడుమ అత్యంత వైభవంగా జరిగాయి..నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణనాథుడికి మహిళలు విశేష పూజలు నిర్వహించారు..ఈ సందర్భంగా స్వామివారికి భక్తిప్రపత్తులతో తయారుచేసిన 108 రకాల వైవిధ్యభరితమైన ప్రసాదాలు,కమ్మని పిండివంటలను నైవేద్యంగా సమర్పించి,ప్రత్యేక మహామంగళ హారతి ఇచ్చారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ మంజుల రఘునాథరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా చందానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ఆ విఘ్న నివారకుడైన గణపతి అనుగ్రహంతో ప్రజలందరూ సకల సుఖసంతోషాలతో,అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు.కాలనీలో ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు జరుపుకోవడం ఐక్యతకు,సౌభ్రాతృత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు.ఈ వేడుకల్లో స్థానిక మహిళలు భక్తిపారవశ్యంతో విశేష సంఖ్యలో పాల్గొన్నారు.స్వయంగా తమ హస్తాలతో ఎంతో నిష్ఠతో తయారుచేసి తెచ్చిన రకరకాల నైవేద్యాలను వినాయకునికి సమర్పించి,తమ భక్తిని చాటుకున్నారు.

## రైతులకు 24 గంటల కరెంటు ఇవ్వాలని ధర్నా




**యాచారం:** రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం యాచారం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సాగర్ రహదారిపై ర్యాలీ నిర్వహించారు.అనంతరం విద్యుత్ ఏఈ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి ఏఈకి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రైతు సంఘం మండల అధ్యక్షుడు బాలరాజ్, ప్రధాన కార్యదర్శి తావు నాయక్ మాట్లాడుతూ.. వర్షాలు సకాలంలో కురవక పత్తి, జొన్న పంటలు ఎండిపోయాయని తెలిపారు. మిగిలిన వరి పంటకు కూడా విద్యుత్ సరఫరా సక్రమంగా లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు 24 గంటల విద్యుత్ అందించాలని, రైతులకు ప్రత్యేక విద్యుత్ లైన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కరువు పరిస్థితుల్లో ఉన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే అన్ని గ్రామాల రైతులను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆలంపల్లి నరసింహ, పి. అంజయ్య, ఆలంపల్లి జంగయ్య, సభావత్ చందునాయక్, ఎం. ఐలయ్య, బి. శ్రీశైలం, ఎస్సార్ ఆంజనేయులు, భాషయ్య, బుగ్గ రాములు, గడ్డం యాదగిరి, రామ్‌రెడ్డి, సత్యనారాయణ, జగన్‌కుమార్, మల్లేష్, జంగయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు డిజిటల్ పంట నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు19(మీడియా టుడే):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలోని ఆత్మకూరు రెవెన్యూ గ్రామాల్లో ప్రభుత్వం చేపట్టిన పంట వివరాల నమోదు (డిజిటల్ పంట సర్వే) కార్యక్రమాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి బి. రాజశేఖర్ తెలిపారు. ప్రభుత్వం నియమించిన పంట నమోదు సర్వేయర్లు కొసన మల్లేశం , గణేష్ ,ఏ మహేష్ రైతుల పొలాలను సందర్శించి రైతు సాగు చేస్తున్న పంట, సర్వే నంబర్, సాగు విస్తీర్ణం మరియు ఇతర వివరాలను డిజిటల్ విధానంలో నమోదు చేస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా సన్న రకాల వరి సాగు చేస్తున్న రైతులు తాము సాగు చేస్తున్న వరి రకం మరియు సాగు విస్తీర్ణాన్ని పంట నమోదు సిబ్బందికి ఖచ్చితంగా తెలియజేయాలని, పంట నమోదులో నమోదైన వివరాల ఆధారంగానే సన్న రకాల వరికి ప్రభుత్వం ప్రకటించిన క్వింటాలుకు రూ.500 బోనస్ అందించే ప్రక్రియలో పరిగణన జరుగుతుందని తెలిపారు. అలాగే పంట నమోదు వివరాల ఆధారంగానే ప్రభుత్వం పంటల ఉత్పత్తులను కొనుగోలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అందువల్ల రైతులు పంట నమోదు సిబ్బంది తమ గ్రామానికి వచ్చినప్పుడు తమ పొలాల వద్ద అందుబాటులో ఉండి, తాము సాగు చేస్తున్న పంటకు సంబంధించిన సరైన వివరాలను తెలియజేసి పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. పంట నమోదు చేయించుకోవడం ప్రతి రైతుకు ఎంతో ముఖ్యమైనదని, ఇప్పటివరకు తమ పంట వివరాలను నమోదు చేయించుకోని రైతులు సంబంధిత పంట నమోదు సిబ్బందిని సంప్రదించి వెంటనే నమోదు చేయించుకోవాలని కోరారు. పంట నమోదు కార్యక్రమానికి సంబంధించి ఏవైనా సందేహాలు, సమస్యలు లేదా ఫిర్యాదులు ఉన్నట్లయితే సమీప రైతువేదికను సంప్రదించాలని తెలిపారు. పంట నమోదు చివరి తేదీ 30-09-2026 అని, గడువులోగా ప్రతి రైతు తమ పంట వివరాలను నమోదు చేయడం జరుగుతుంది వ్యవసాయ విస్తరణ అధికారి . బి రాజశేఖర్ రైతులను కోరారు.

## మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ



**ఆలేరు ఆర్సీ,సెప్టెంబరు19(మీడియా టుడే):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో హిందూ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి దగ్గర మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ చైర్మన్ మబ్బు మహేష్ గణపతికి ప్రత్యేక పూజలు చేసి భక్తులకు మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణపతి ఆశీస్సులు అందరిపై ఉండాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమం సర్పంచ్ తండ మంజుల నర్సింహా గౌడ్ వార్డు మెంబర్లు మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ సభ్యులు హిందూ యువసేన నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో నేడు రేపు జరిగే పాదయాత్రలను విజయవంతం చేయాలి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు19(మీడియా టుడే):** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆత్మకూరు(ఎం) మండల సమితి ఆధ్వర్యంలో లో లెవెల్ బ్రిడ్జిలపై హై లెవెల్ బ్రిడ్జిలను నిర్మించాలని ఈనెల 20 21 తేదీలలో ఆత్మకూరు(ఎం)మండల వ్యాప్తంగా జరిగే పాదయాత్రలను విజయవంతం చేయాలని. ఈ పాదయాత్ర రాయిపల్లి గ్రామంలో ప్రారంభమవుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి పాల్గొని ప్రారంభిస్తారు. కావున సిపిఐ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు పిలుపునిచ్చారు.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ నిర్మాణ పనులను పరిశీలించిన పొడుగు వెంకటేశం



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు19(మీడియా టుడే):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో పల్లెర్ల మిశ్రమ చేనేత సహకార సంఘ భవన ఆవరణలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్న సందర్భంగా విగ్రహ నిర్మాణ పనులను చేనేత సహకార సంఘం అధ్యక్షులు పొడుగు వెంకటేశం పరిశీలించారు . వారి వెంట చేనేత సహకార సంఘం కోశాధికారి సాయిని పురుషోత్తం , చేనేత సహకార సంఘం డైరెక్టర్ గుర్రం మల్లేష్ తదితరులు ఉన్నారు .


## పల్లెర్ల అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు19(మీడియా టుడే):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తండ మంజుల నర్సింహ గౌడ్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని కోరారు . మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులను కోరారు . పోషణ మాసం సందర్భంగా పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించారు . ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ జి వాణిశ్రీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి కృష్ణవేణి వార్డు సభ్యురాలు పొడుగు భార్గవి సత్యనారాయణ , అంగన్వాడీ టీచర్లు మేడి మాధవి , నాయిని అండాలు కానుకట్ల మేఘలత , ఆశ కార్యకర్తలు పొడుగు చంద్రకళ , ఏలూరి కవిత , గర్భిణీ స్త్రీలు , బాలింతలు , చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు .


## తెలంగాణ చౌక్, మంచిర్యాల చౌరస్తాలో నూతన ట్రాఫిక్ ఔట్‌పోస్ట్ బూత్‌లు ప్రారంభించిన: - సీపీ గౌష్ ఆలం





**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , సెప్టెంబర్ 19 :** కరీంనగర్ నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రయాణికుల భద్రతే ధ్యేయంగా తెలంగాణ చౌక్, మంచిర్యాల చౌరస్తాలో ఏర్పాటు చేసిన నూతన ట్రాఫిక్ ఔట్‌పోస్ట్ బూత్‌లను పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం శనివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ట్రాఫిక్ ఏసీపీ యాదగిరి స్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ. నగరంలోని రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలను నియంత్రించడంతో పాటు నిరంతరం పర్యవేక్షించేందుకు ఈ ఔట్‌పోస్ట్ బూత్‌లు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రయాణికులు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ యాదగిరి స్వామితో పాటు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు సంజీవ్, అంజయ్య, సబ్-ఇన్‌స్పెక్టర్లు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## నవోదయలో 9, 11వ తరగతుల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం


parents about the infrastructure and quality education available at JNVs, all offered at no cost. Further the District Public Relation Officer, Nirmal is requested to release a press note in local news papers could greatly enhance awareness among eligible students and their families.

Yours Faithfully,

Digitally signed by
RATHOD RAMESH
Date: 18-09-2026
14:46:36
For Collector, Nirmal.

Copy to the Additional Collector(LB), Nirmal for information.

**నిర్మల్ జిల్లా (మీడియా టుడే)సెప్టెంబర్ 19** సిర్పూర్ కాగజ్‌నగర్‌లోని జవహర్ నవోదయ విద్యాలయంలో మిగిలిన సీట్ల భర్తీ కోసం 9వ, 11వ తరగతుల్లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పాలన విభాగం తెలిపింది. దరఖాస్తు చేసుకునేందుకు సెప్టెంబర్ 30 చివరి తేదీగా పేర్కొంది. ప్రవేశ పరీక్ష 2027 ఏప్రిల్ 10న నిర్వహించనున్నట్లు వెల్లడించింది. 9వ తరగతిలో ప్రవేశం కోసం ఆసక్తి ఉన్న విద్యార్థులు cbseitms.nic.in/2026/nvsix_9/ వెబ్‌సైట్‌లో, 11వ తరగతి ప్రవేశం కోసం cbseitms.nic.in/2026/nvsxi_11/ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.

# శ్రీ విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలకు సర్వశుభాలు చేకూరాలి

### గణనాధుని సేవలో పాల్గొన్న ప్రముఖ నాయకులు



**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ సెప్టెంబర్ 19:** గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లిలోని మంజీర డైమండ్ హైట్స్‌లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక మండపంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ ,గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సకల విఘ్నాలను నశింపచేసే విఘ్నాధిపతి వినాయకుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, ప్రతి కుటుంబంలో శాంతి, సౌభాగ్యం, ఐశ్వర్యం వెల్లివిరియాలని కోరుకున్నారు. గణనాథుడి కృపతో శేరిలింగంపల్లి నియోజకవర్గం, గచ్చిబౌలి డివిజన్ మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంజీర డైమండ్ హైట్స్ ప్రెసిడెంట్ అతుల్,సీనియర్ నాయకులు సుమన్, సుశాంత్, సుమంత్, సందీప్, వంశీ, స్థానిక నేతలు, భక్తులు, మహిళలు, పిల్లలు, కాలనీ వాసులు, కార్యకర్తలు, గణేష్ మండపాల నిర్వాహకులు, గణేశ భక్తులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి నిరంతర మంచినీరు విద్యుత్ సరఫరా ఉండేలా తక్షణ చర్యలు చేపట్టాలి

### భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి వీడియో టుడే సెప్టెంబర్ 19** ప్రభుత్వ ఆసుపత్రికి నిరంతర మంచినీరు,విద్యుత్ సరఫరా ఉండేలా తక్షణ చర్యలు చేపట్టాలని శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలో మౌలిక వసతులు, నీటి సరఫరా, విద్యుత్ సమస్యలపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి శనివారం ఐడిఓసి కార్యాలయంలో వైద్య, మున్సిపల్, మిషన్ భగీరథ, ఎన్‌హెచ్, విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు నీటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే సూచించారు. జాతీయ రహదారిపై పైప్‌లైన్ క్రాసింగ్ సమస్యను పరిష్కరించి, మిషన్ భగీరథ లేదా మున్సిపల్ పైప్‌లైన్ ద్వారా ఆసుపత్రికి ప్రత్యేక నీటి సరఫరా లైన్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నీటి సరఫరా మోటార్ల సామర్థ్యాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు, కేబుల్ లైన్ల మరమ్మతులు, అవసరమైన చోట్ల అదనపు విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ విద్యుత్ సరఫరా నిలిచిపోకుండా భూగర్భ కేబుళ్లు లేదా ప్రత్యామ్నాయ విద్యుత్ లైన్ల ఏర్పాటును పరిశీలించి త్వరగా ఏర్పాటు చేయాలని స్పష్టంచేశారు. ఆసుపత్రి మౌలిక వసతుల సమస్యలన పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించి, అవసరమైన పనులను గుర్తించి వేగంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్పిసిరిశెట్టి సంకీర్త్, మున్సిపల్ చైర్మన్ బుర్ర



కొమురయ్య గౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కమిషనర్ ఉదయ్ కుమార్,మున్సిపల్ ఈఈ,విద్యుత్,మిషన్ భగీరథ, జాతీయ రహదారుల శాఖ ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహం బానిసత్వం కాదు

### ఇద్దరు సమాన వ్యక్తుల జీవిత భాగస్వామ్యం - వి. రవికృష్ణ, న్యాయవాది, సామజిక కార్యకర్త



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 19:** వివాహం అంటే ఒక వ్యక్తి మరొకరిపై అధికారం సంపాదించడం కాదు. రెండు వేర్వేరు కుటుంబాల్లో, వేర్వేరు పరిస్థితుల్లో, వేర్వేరు ఆలోచనలతో పెరిగిన ఇద్దరు వ్యక్తులు పరస్పర ప్రేమ, నమ్మకం, గౌరవం, బాధ్యతతో కలిసి జీవితాన్ని నిర్మించుకోవడానికి ఏర్పడే పవిత్రమైన బంధం. భర్త యజమాని కాదు... భార్య బానిస కాదు. ఇద్దరూ సమానమైన జీవిత భాగస్వాములు. మన ఆడపిల్లలను చదివిస్తున్నాం, ఉద్యోగాలు చేయిస్తున్నాం, ఆర్థికంగా స్వతంత్రంగా ఎదగాలని కోరుకుంటున్నాం. కానీ అదే సమయంలో మన మగపిల్లలకు స్త్రీని తనతో సమానమైన వ్యక్తిగా గౌరవించడం ఎంతవరకు నేర్పిస్తున్నాం అనే ప్రశ్న ప్రతి తల్లిదండ్రులు తమను తాము వేసుకోవాలి. మగతనం అంటే ఆధిపత్యం కాదు. భార్య తన అభిప్రాయం చెప్పడం అవిధేయత కాదు. ఆమె స్వతంత్రంగా ఆలోచించడం అహంకారం కాదు. భార్య ఉద్యోగం, స్నేహాలు, అభిరుచులు, వ్యక్తిత్వం, ఆమె తల్లిదండ్రులతో ఉన్న అనుబంధం, ఇవన్నీ వివాహం జరిగిన రోజుతో అంతరించిపోవు. తాళి కట్టడం ద్వారా ఒక స్త్రీపై యాజమాన్య హక్కు ఎవరికీ సంక్రమించదు. అలాగే కట్నం అనే ఆలోచననే మనం ప్రశ్నించాలి. ఒక అమ్మాయిని పెంచి, చదివించి, జీవితంలో నిలబడేలా చేసిన ఆమె తల్లిదండ్రులు, ఆమెకు పెళ్లి చేస్తున్నందుకు మళ్లీ అబ్బాయి కుటుంబానికి లక్షల రూపాయలు, బంగారం, కారు, ఆస్తులు ఎందుకు ఇవ్వాలి? కూతురికి పెళ్లి చేస్తున్నారా? లేక డబ్బు చెల్లించి వరుడిని కొనుగోలు చేస్తున్నారా? కూతురు ఆర్థిక భారం కాదు; కొడుకు కూడా పెంచిన ఖర్చును కట్నం రూపంలో తిరిగి వసూలు చేసుకునే పెట్టుబడి కాదు. ప్రతి మగపిల్లవాడి తల్లిదండ్రులు తమలో తాము ఒక మాట అనుకోవాలి: “మా కొడుకును చదివించింది అతను తన కాళ్లపై తాను నిలబడటానికి; అతన్ని పెంచిన ఖర్చును అతను పెళ్లి చేసుకునే అమ్మాయి తల్లిదండ్రుల నుంచి వసూలు చేసుకోవడానికి కాదు.” ఈ ఒక్క ఆలోచన ప్రతి ఇంట్లో బలంగా నాటుకుంటే కట్నం అనే సామాజిక దురాచారం చాలా వరకు అంతరించిపోతుంది. “సాంప్రదాయం”, “లాంఛనాలు”, “అమ్మాయికి ప్రేమతో ఇస్తున్నాం” అనే పేర్లతో మొదలయ్యే వ్యవహారం కొన్నిసార్లు తరువాత “ఇంకా డబ్బు తీసుకురా, బంగారం తీసుకురా, మీ వాళ్లు ఏమీ ఇవ్వలేదు” అనే వేధింపులకు దారితీస్తుంది. ఒక మహిళ తన అత్తింట్లో గౌరవాన్ని పొందడానికి డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదు. ఒక కూతురికి పెళ్లి చేయడానికి ఆమె తల్లిదండ్రులు జీవితాంతం సంపాదించిన ఆస్తులు అమ్ముకోవడం, అప్పుల పాలవడం కూడా సహజమైన విషయంగా మనం అంగీకరించకూడదు. అదే సమయంలో ఆడపిల్లలకు కూడా “ఏం జరిగినా భరించాలి, సర్దుకుపోవాలి, కుటుంబ పరువు కోసం మౌనంగా ఉండాలి, పెళ్లిని ఎలాగైనా కాపాడుకోవాలి” అని నేర్పించడం మానేయాలి. సర్దుబాటు ఇద్దరిదీ కావాలి; త్యాగం కూడా ఒకరిదే కాకూడదు. ఒకరి ఆత్మగౌరవం, స్వేచ్ఛ, భద్రతను నాశనం చేసి నిలబెట్టే బంధాన్ని విజయవంతమైనవివాహం అనలేం. లింగ సమానత్వం చట్ట పుస్తకాలలోనో, సభలలోనో, సోషల్ మీడియా పోస్టుల్లోనో మొదలవదు, మన ఇంట్లోనే మొదలవుతుంది. తండ్రి తల్లితో ఎలా మాట్లాడుతున్నాడు, తల్లి తండ్రిని ఎలా గౌరవిస్తోంది, ఇంటి పనులను ఎవరు చేస్తున్నారు, కుటుంబ నిర్ణయాల్లో ఎవరి మాటకు విలువ ఉంది, ఎవరి ఉద్యోగం ముఖ్యమని భావిస్తున్నారు, భార్య తల్లిదండ్రులకు భర్త తల్లిదండ్రులతో సమానమైన గౌరవం ఇస్తున్నారా, ఇవన్నీ పిల్లలు నిశ్శబ్దంగా గమనిస్తుంటారు. అదే వారికి వివాహం గురించి మొదటి పాఠం. ఇద్దరు వ్యక్తులు కలిసి జీవిస్తున్నప్పుడు అభిప్రాయ భేదాలు సహజం. ప్రతి విషయంలో ఇద్దరూ ఒకేలా ఆలోచించడం సాధ్యం కాదు. కానీ విభేదాలను మాట్లాడుకొని పరిష్కరించుకోవడం పరిపక్వత. అవసరమైన చోట ఒకరికొకరు సర్దుబాటు చేసుకోవడం దాంపత్యం. కోపం, అనుమానం, అసూయ, అహం, తిరస్కరణ, వీటిలో ఏదీ అవమానించడానికి,నియంత్రించడానికి, బెదిరించడానికి లేదా హింసించడానికి హక్కు ఇవ్వదు. కలిసి జీవించడం సాధ్యం కాకపోతే కూడా చట్టబద్ధంగా, గౌరవప్రదంగా విడిపోవచ్చు; హింస ఎప్పటికీ పరిష్కారం కాదు. మన కూతురిని పెళ్లి చేసేటప్పుడు “అత్తింట్లో అన్నింటికీ సర్దుకుపోతావా?” అని అడిగే ముందు, మన కొడుకును పెళ్లి చేసేటప్పుడు “నీ భార్యను నీతో సమానమైన మనిషిగా గౌరవిస్తావా?” అని కూడా అడగాలి. పెళ్లి సంబంధం చూస్తున్నప్పుడు “నా బిడ్డకు ఎలాంటి భార్య లేదా భర్త దొరుకుతారు?” అని ఆలోచించడం మాత్రమే కాదు...“నేను నా బిడ్డను ఎలాంటి భర్తగా లేదా భార్యగా తయారు చేస్తున్నాను?” అని ప్రతి తల్లిదండ్రులు తమను తాము ప్రశ్నించుకోవాలి. వివాహంయాజమాన్యం కాదు. వివాహం పురుషాధిక్యత కాదువివాహం ఆర్థిక లావాదేవీ కాదు. వివాహం బానిసత్వం కాదు. వివాహం ఇద్దరు సమాన వ్యక్తుల జీవిత భాగస్వామ్యం. పిల్లల పెంపకంలో మార్పు రావాలి.. ఆలోచనా విధానంలో మార్పు రావాలి.. .అప్పుడే సమాజంలో మార్పు వస్తుంది.

# మాజీ మేయర్ కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ కాంస్య విగ్రహాన్ని అంబర్ పేటలో ఏర్పాటు చేయాలి

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, అంబర్పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ లకు వినతి పత్రాలను సమర్పించిన ముదిరాజ్ సంఘం నేతలు

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 19:** స్వాతంత్ర సమరయోధుడు, మాజీ మేయర్ స్వర్గీయ కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ కాంస్య విగ్రహాన్ని అంబర్ పేటలో ఏర్పాటు చేయాలని ముదిరాజ్ సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు అంబర్ పేట ముదిరాజ్ సంఘం ప్రతినిధులు శనివారం కేంద్రమంత్రి గంగాపురం కిషన్ రెడ్డి, శాసనసభ్యులు కాలేరు వెంకటేష్ లను కలిసి వినతి పత్రాలను సమర్పించారు. స్వాతంత్ర పోరాటంలో కృష్ణ స్వామి ముదిరాజ్ కీలకపాత్ర పోషించారని, అదేవిధంగా హైదరాబాద్ నగర మొట్టమొదటి మేయర్ గా నగర అభివృద్ధికి, పేద ప్రజల సంక్షేమానికి ఆయన ఎంతో కృషి చేశారని వారు పేర్కొన్నారు. జర్నలిస్టుగా పత్రికా రంగంలో ఆయన ఎనలేని సేవలందించారని,ఎన్నో పుస్తకాలను ఆయన రచించారని వారు గుర్తు చేశారు. ఆ మహనీయుడి విగ్రహాన్ని అంబర్ పేట చే నెంబర్ చౌరస్తా, శ్రీ రమణ చౌరస్తా, అలీ కేఫ్ చౌరస్తా మూడు ప్రాంతాల్లో ఎక్కడైనా ఏర్పాటు చేయగలరని వారు కేంద్ర మంత్రి, ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు సతీష్ ముదిరాజ్, చింతల శ్రీనివాస్ ముదిరాజ్, చింతల శ్రీనివాస్





ముదిరాజ్,గిరవేణి మహేష్ ముదిరాజ్, తవిటి వెంకటేష్ ముదిరాజ్ , కృష్ణంరాజు ముదిరాజ్, వి.లక్ష్మి ముదిరాజ్, డి.భరత్ ముదిరాజ్,శాతం సూరి ముదిరాజ్,డొప్ప అంజయ్య, ఎన్.మహేష్ గోవింద్ మురళి, గోవింద్ అర్జున్, మోర బోజీ ముదిరాజ్, మోర నాగులు, జిట్టా కృష్ణ, తూర్పు దీక్షిత్ ముదిరాజ్ లు తదితరులు పాల్గొన్నారు.


## అచ్చంపేట పట్టణంలో కొత్త పింఛన్లకు ధ్రువీకరణ.



**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 19):**
అచ్చంపేట మున్సిపాలిటీ పరిధిలోని కొత్త పింఛన్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతోంది. మున్సిపల్ మేనేజర్ రమేష్ ఆధ్వర్యంలో వివిధ వార్డుల్లో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి క్షేత్రస్థాయి పరిశీలన చేస్తున్నారు. అర్హులైన వారి నుంచి ప్రభుత్వం నూతన దరఖాస్తులను ఆహ్వానించింది అక్టోబర్ మొదటివారం నుంచి కొత్త పింఛన్లు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు అందనున్నాయి.

## గణనాథుని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే.భూపాల్ రెడ్డి.

**నారాయణఖేడ్ ఎవ. సెప్టెంబర్ 19.**



పెద్ద శంకరంపేట్ పట్టణంలో హిందు వాహిని యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాధుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి అనంతరం యూత్ సభ్యులు మాజీ ఎమ్మెల్యే గారిని శాలువాతో సన్మానించారు.వారితోపాటు మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సురేష్ గౌడ్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, సుభాష్, మాజీ ఎంపీటీసీ దత్తు, వెంకన్న, సాయిలు హిందు వాహిని యూత్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## శాతవాహనలో పరిశోధనా ప్రతిపాదనలు, సమగ్ర ఫలితాల సమర్పణపై సదస్సు

**మెరుగైన ఆలోచనా వ్యూహాలను క్రమపద్ధతిలో ఆచరణలో**

**పెట్టాలని పిలుపునిచ్చిన రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ .**




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , సెప్టెంబర్ 19 :**
కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయంలోని అంతర్గత నాణ్యత హామీ విభాగం (ఐక్యూఏసి) ఆధ్వర్యంలో "100 రోజుల ప్రత్యేక కార్యాచరణ" భాగంలో "పరిశోధనా ఫలితాల సమర్పణ, ప్రభావవంతమైన పరిశోధనా ప్రతిపాదనల రచన" అనే అంశంపై ప్రత్యేక నిపుణుల ప్రసంగ కార్యక్రమం విశ్వవిద్యాలయ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ లైబ్రరీ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించబడింది .మొట్టమొదటిసారిగా విశ్వవిద్యాలయాన్ని పరిశోధనలలో ముందుకు తీసుకువెళ్లడం కోసం, విశ్వవిద్యాలయం తరఫున వివిధ కళాశాల అధ్యాపకులు తమ యొక్క ప్రాజెక్టులను వివిధ సంస్థలకు సంబంధించి ప్రణాళికలు చేపట్టడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టిన విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ పెద్దపెల్లి ముఖ్య వక్తగా,కీలక ఉపన్యాసకులుగా హాజరై ప్రసంగించారు. ఈ సదస్సుకు డాక్టర్ వి. శ్రీరంగ ప్రసాద్ సమన్వయకర్తగా వ్యవహరించారు.పరిశోధనపై విస్తృతమైన అనుభవం కలిగి ప్రఖ్యాత దేశాలైన జపాన్ చైనా స్లోవేనియా, ఆస్ట్రేలియా మొదలైన దేశాలలోని విశ్వవిద్యాలయాలతో కలిసి పరిశోధన చేసిన ఆచార్య సతీష్ కుమార్ దిశానిర్దేశం చేస్తూ నాణ్యమైన పరిశోధనా ప్రతిపాదనను రూపొందించడానికి అనుసరించాల్సిన వివిధ కీలక దశలను లోతుగా వివరించారు. విషయ ఎంపిక: సమాజానికి, సైన్స్‌కు ఉపయోగపడే సవాలుతో కూడిన నూతన విషయాలను ఎంచుకోవాలని సూచించారు.ప్రాజెక్టు డిజైన్: ప్రాజెక్టును స్పష్టమైన ప్రణాళికతో ఎలా రూపకల్పన చేయాలో వివరించారు.సాహిత్య సమీక్ష: ఇప్పటి వరకు జరిగిన పరిశోధనలపై సమగ్ర అవగాహన కలిగి ఉండటం వల్ల పరిశోధనలోని లోటుపాట్లను సులభంగా గుర్తించవచ్చని తెలిపారు.లక్ష్యాలు: పరిశోధనా లక్ష్యాలు అత్యంత స్పష్టంగా, కొలవదగినవిగా ఉండాలని స్పష్టం చేశారు.కార్యచరణ విధానం: సరైన పరిశోధనా పద్ధతులు, డాటా సేకరణ, విశ్లేషణ విధానాలను అనుసరించడం వల్ల పరిశోధన ప్రామాణికత పెరుగుతుందని, పరిశోధన ద్వారా వచ్చే ఫలితాలు సమాజానికి లేదా విద్యా రంగానికి ఉపయోగపడేలా ఉండాలని కార్యక్రమాన్ని రెండు భాగాలుగా చేసి చాలా వివరంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాయ అధికారులు, వివిధ విభాగాల అధిపతులు అధ్యాపకులు పాల్గొనగా డాక్టర్ డి. హరికాంత్ విసి- ఒఎస్డి, ఆచార్య జాఫర్ (డీన్, సీడీసీ), డాక్టర్ ఎస్. రమాకాంత్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్, ఆచార్య కె. పద్మావతి ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్, డాక్టర్ సురేష్ కుమార్ పరీక్షల నియంత్రణాధికారి,ఆచార్య జయంతి, ఆచార్య నమ్రత, డాక్టర్ మనోహర్,విశ్వవిద్యాలయ అధ్యాపకులతో పాటు విశ్వవిద్యాలయ అనుబంధ డిగ్రీ కళాశాలల అధ్యాపకులు, వివిధ కళాశాలల విషయ నిపుణులు, పరిశోధక విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకొనగా అభిప్రాయ ప్రతిస్పందన, సమీక్షలు,సర్టిఫికెట్ పంపిణీతో కార్యక్రమం ముగిసింది.

## హైదర్ నగర్ లో డిజిటల్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు హబీబ్ భాయ్.



**కూకట్పల్లి, సెప్టెంబర్ 19,(మీడియా టుడే ప్రతినిధి)**
హైదర్ నగర్ లోని రేషన్ షాప్ దగ్గర రేషన్ డిజిటల్ కార్డులను పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హబీబ్ భాయ్ పాల్గొని డిజిటల్ కార్డులను పంపిణీ చేసి ఎన్నో సంవత్సరాల నుంచి రేషన్ కార్డు లేని వారందరికీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి పేద ప్రజలకు ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందాలని ఆలోచనతో కొన్ని లక్షల రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగినది, రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఈ డిజిటల్ రేషన్ కార్డుని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ యాసిన్, పోతుల రాజేందర్ పటేల్ , సత్యనారాయణ, షరీఫ్, ఫసి, తదితరులు పాల్గొన్నారు.

# విగ్నేశ్వరుడి పూజలో పాల్గొన్న. మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి




**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ సెప్టెంబర్ 19:**
గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల హుడా కాలనీలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయకుని మండపంలో గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు వారిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరికీ ఆరోగ్యం, ఆనందం, శాంతి, శ్రేయస్సు కలగాలని కోరుకున్నారు. గణేశ నవరాత్రి వేడుకలు మన సాంప్రదాయాలకు ప్రతీకగా నిలవడమే కాకుండా, సమాజంలో ఐక్యత, స్నేహభావాలు, ఆధ్యాత్మికతను పెంపొందించే వేదికలుగా నిలుస్తాయని పేర్కొన్నారు.విఘ్నేశ్వరుని కరుణా కటాక్షం ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ఆ గణనాథుడు ప్రతి మనిషిలోని అజ్ఞానాన్ని తొలగించి మంచి జ్ఞానాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. హిందూ బంధువులందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చే గొప్ప పండుగ వినాయక చవితి అని అన్నారు.అనంతరం నిర్వహించిన లడ్డూ వేలం పాటలో పాల్గొన్న గంగాధర్ రెడ్డి , మొదటి లడ్డూను ?1,99,999 (ఒక లక్ష తొంభై తొమ్మిది వేల తొమ్మిది వందల తొంభై తొమ్మిది రూపాయలుకు కైవసం చేసుకున్న నల్లగండ్ల హుడా కాలనీ వాసి చారి కి, రెండవ లడ్డూను ?70,000కు కైవసం చేసుకున్న నల్లగండ్ల హుడా కాలనీ వాసి జవీద్ కి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో సుమారు 2,500 మంది భక్తులు, కాలనీ వాసులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు స్వయంగా అన్నదానం చేస్తూ గంగాధర్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నల్లగండ్ల హుడా కాలనీ వాసులు జలేందర్ రెడ్డి, రంజిత్ పూరి, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు భారత, తిరుమల్, మనోజ్, వివేక్, ఉమ, శ్రవణ్, నరేందర్, అనిల్, సురేష్, ప్రవీణ్, హరి, ప్రమోద్, ధనుంజయ్, ఆకాష్, హర్ష, విశ్వనాథన్, ప్రకాష్, మూర్తి, సీనియర్ నాయకులు శేఖర్, శ్రీశైలం, తిరుపతి, రాజు, శ్రీను, గోవింద్, యాదయ్య, సాయినాథ్, జీవన్ రెడ్డి, స్థానిక నేతలు, భక్తులు, మహిళలు, పిల్లలు, కాలనీ వాసులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# నరకప్రాయంగా నేషనల్ హైవే 65 - గడువు దాటినా పూర్తి కాని జాతీయ రహదారి పనులు

**అత్యవసరసేవలకు అంతరాయంప్రయాణికులు స్థానికుల తీవ్ర ఇక్కట్లు**

**అసంపూర్తి నిర్మాణాలు, నాణ్యతా లోపాలపై పర్యవేక్షణ కరువు -26 నెలలుగా పూర్తి చేసింది 32 శాతం మాత్రమే**








**పటాన్‌చెరు ప్రతినిధి , మీడియా టుడే, సెప్టెంబర్ 19:**
పటాన్ చెరు, సంగారెడ్డి నుంచి మదీనగూడ వరకు ఎన్‌హెచ్-65పై చేపట్టిన 6 వరుసల రహదారి విస్తరణ పనులు నిర్ణయించిన గడువు దాటినా పూర్తికాకపోవడంపై వాహనా దారులుతీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఎక్కడ చూసినా సగం పనులు చేసి వదిలేయడం, పూర్తి స్థాయిలో రహదారి పనులు చేపట్టకపోవడం వల్ల ప్రయాణికులు, స్థానిక ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రద్దీ సమయాల్లో కొద్ది కిలోమీటర్ల ప్రయాణానికే గంటల తరబడి సమయం పడుతోందని, అంబులెన్సులు వంటి అత్యవసర సేవలకు కూడా తీవ్ర అంతరాయం కలుగుతోంది. అదేవిధంగా సర్వీస్ రోడ్ల నిర్మాణంలోనూ నాణ్యతా ప్రమాణాలపై ప్రజల్లో ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. నిర్మాణ ప్రాంతాల్లో భారీగా దుమ్ము లేవడంతో వాహనదారులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దుమ్ము నియంత్రణకు క్రమం తప్పకుండా నీటిని చల్లడం వంటి చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరు తున్నారు. ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు క్షేత్రస్థాయిలో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి, పనుల నాణ్యతను పరిశీలించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నాణ్యతా లోపాలు గుర్తిస్తే కాంట్రాక్టర్‌ను హెచ్చరించడంతో పాటు, నిబం. రహదారి, సర్వీస్ రోడ్లు, బాక్స్లైన్, నిర్మాణ సామగ్రి తదితర పనులపై నాణ్యతా పరీక్షలు నిర్వహించి, లోపాలు ఉన్నట్లు తేలితే వాటిని కాంట్రాక్టర్‌తో సరిచేయించాలి, అసంపూర్తిగా ఉన్న పనులను వేగంగా పూర్తి చేసి ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన రహదారిని అందించాలని, ప్రజాధనం భారీగా ఖర్చు చేస్తున్న ఈ ప్రాజెక్టులో నాణ్యత, భద్రత, సమయపాలన విషయంలో అధికారులు కఠినంగా వ్యవహరించాలి ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు : మెట్టు శ్రీధర్ నవనిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితి ప్రధాన కార్యదర్శిమాదాపూర్ నుంచి సంగారెడ్డి వరకు జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయి. నిత్యం రోడ్డుపై ఏదో ఒక ప్రమాదం జరుగుతుంది. వాహనాదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. కిలోమీటర్ 493/000 నుంచి 524/000 వరకు 29.35 కిలోమీటర్ల మేర చేపట్టిన ఈ ప్రాజెక్టుకు రూ. 1,297.75 కోట్ల వ్యయం మంజూరైంది. అసలు పూర్తి గడువు 03-జులై -2026 కాగా, అనంతరం కేంద్ర ప్రభుత్వ పార్లమెంటరీ సమాచారంలో 31 మార్చ్ 2027 గడువు పొడిగించినట్లు తెలిసింది. అదే సమాచారంలో ప్రస్తుత ప్రాజెక్టు పనులు 32 శాతం మాత్రమే పూర్తయింది. రూ. 1,297 కోట్లకు పైగా ప్రజాధనంతో చేపట్టిన 29.35 కిలోమీటర్ల పనుల్లో ఇప్పటివరకు 32 శాతం మాత్రమే భౌతిక పురోగతి నమోదవడం, మిగిలిన పనులు ఇంకా కొనసాగుతుండటం ఆందోళన కలిగించే విషయం. నరకప్రాయంగా నేషనల్ హైవే 65 -- గడువు దాటినా పూర్తి కాని జాతీయ రహదారి పనులు

# విశ్వకర్మ జయంతికి క్రీడా కిరీటం!

**పాట్ మార్కెట్‌లో బెంగాలీ కార్మికుల క్రికెట్ జోష్.. రాక్ స్టార్‌పై రాయల్ స్టార్ ఘన విజయం!**

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 19:**
విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని సికింద్రాబాద్ పాట్ మార్కెట్‌లో పనిచేస్తున్న బెంగాలీ కార్మికుల ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఏకే టోర్నమెంట్ ఆధ్వర్యంలో అన్సర్ అలీ మాలిక్ నేతృత్వంలో నిర్వహించిన ఈ క్రీడా పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి. పలు జట్లు పోటాపోటీగా పాల్గొని తమ క్రీడా ప్రతిభను చాటుకున్నాయి.

**ముఖ్య అతిథులుగా 95 న్యూస్ ప్రతినిధులు**

ఈ కార్యక్రమానికి 95 న్యూస్ ఛానల్ చైర్మన్ ఎస్కే సిరాజుల్, 95 న్యూస్ బ్యూరో హెడ్ ఖమ్మం పార్టీ సాయి చంద్ర గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని క్రీడాకారులను అభినందించారు. టోర్నమెంట్‌ను వీక్షిస్తూ క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు. యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవడంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, సమిష్టి భావనను అలవర్చుకోవాలని సూచించారు.

**రాక్ స్టార్ -- రాయల్ స్టార్ మధ్య హోరాహోరీ పోరు**

టోర్నమెంట్‌లో భాగంగా రాక్ స్టార్, రాయల్ స్టార్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. ఇరు జట్ల క్రీడాకారులు విజయం కోసం హోరాహోరీగా పోరాడటంతో మ్యాచ్‌ను తిలకించిన అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది. చివరకు రాయల్ స్టార్ జట్టు విజయం సాధించడంతో క్రీడాకారులు, అభిమానులు, నిర్వాహకుల్లో సంబరాలు నెలకొన్నాయి.

**యువతలో క్రీడా స్ఫూర్తి పెంపే లక్ష్యం**

ప్రతి సంవత్సరం విశ్వకర్మ జయంతి సందర్భంగా ఇలాంటి క్రీడా కార్యక్రమాలను నిర్వహిస్తున్న అన్సర్ అలీ మాలిక్‌కు టీం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల మధ్య స్నేహభావం, ఐక్యతను పెంపొందించడంతో పాటు యువతలో క్రీడా స్ఫూర్తిని పెంచేందుకు ఇలాంటి టోర్నమెంట్లు దోహదప డతాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా అన్సర్ అలీ మాలిక్ మాట్లాడుతూ.. యువతలో క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు, క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు ఏకే టోర్నమెంట్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహిస్తామని తెలిపారు. యువతను క్రీడల వైపు



ప్రోత్సహించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.విశ్వకర్మ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ క్రికెట్ టోర్నమెంట్‌తో పాట్ మార్కెట్ పరిసరాల్లో పండుగ వాతావరణం నెలకొంది. క్రీడాకారులు, నిర్వాహకులు, అభిమానుల సందడితో కార్యక్రమం ఉత్సాహంగా సాగింది.

# ఎస్‌ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు ఉచిత శిక్షణ శిబిరం

**అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి: టూ టౌన్ సీఐ సోమ నరసయ్య**

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 19 (మీడియా టుడే):**
తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖలో త్వరలో నిర్వహించనున్న పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్, పోలీస్ కానిస్టేబుల్ నియామక ప్రక్రియలో పోటీ పడుతున్న నిరుద్యోగ యువతకు నాణ్యమైన శిక్షణ అందించేందుకు నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టిందని, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆధ్వర్యంలో ఇంచార్జ్ డీఎస్పీ రవి ఆదేశాల మేరకు టూ టౌన్ సిఐ సోమ నరసయ్య తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అర్హత కలిగిన 500 మంది నిరుద్యోగ యువతి, యువకులను ఎంపిక చేసి, నల్లగొండ పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో వారికి ఉచితంగా శిక్షణ అందించనున్నట్లు తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమంలో అభ్యర్థులకు పోలీస్ నియామక పరీక్షల్లో విజయం సాధించేందుకు అవసరమైన శారీరక దారుఢ్య శిక్షణ ఫిజికల్ ట్రైనింగ్, రాత పరీక్షకు సంబంధించిన సిలబస్‌పై బోధన, మాక్ టెస్టులు, పరీక్షా విధానంపై అవగాహన, నిపుణుల మార్గదర్శకత్వం తదితర అంశాలపై ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు వసతి, భోజన సౌకర్యాలను కూడా ఉచితంగా కల్పించనున్నట్లు పేర్కొన్నారు. అనుభవజ్ఞులైన శిక్షకులు, నిపుణుల ఆధ్వర్యంలో అభ్యర్థులకు క్రమశిక్షణతో కూడిన శిక్షణ అందిస్తూ, రాత పరీక్షతో పాటు ఫిజికల్ ఈవెంట్లలో కూడా



మెరుగైన ప్రతిభ కనబరిచేలా అభ్యర్థులను తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. సబ్ డివిజన్ అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకుని, స్క్రీనింగ్ టెస్ట్‌కు హాజరు కావాలనీ సూచించారు. మిర్యాలగూడ సబ్ డివిజన్ అభ్యర్థులు ఆదివారం మీనా ఇంజినీరింగ్ కళాశాల చేరుకోవాలన్నారు. నిరుద్యోగ యువతకు పోలీస్ శాఖ అందిస్తున్న ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకుని, క్రమశిక్షణతో శిక్షణ పొంది పోలీస్ ఉద్యోగం సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆధ్వర్యంలో టూ టౌన్ సిఐ సోమ నరసయ్య ఆకాంక్షించారు.

# మహిళపై దాడి చేసిన కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేయాలి

## చట్టపరమైన చర్యలు తీసుకోవాలి: డాక్టర్ దిగ్గే బాబు




**నారాయణఖేడ్, సెప్టెంబర్ 19:**
హఫీజ్‌పేట్‌లో మహిళపై దాడికి పాల్పడినట్లు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న వీడియోలో కనిపిస్తున్న ఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్‌ను వెంటనే సస్పెండ్ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ దిగ్గే బాబు డిమాండ్ చేశారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. శుక్రవారం రాత్రి హఫీజ్‌పేట్‌లో ఓ మహిళపై ఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్ దాడి చేసినట్లు ఆరోపణలు వచ్చాయని తెలిపారు. మహిళను కొట్టడంతో పాటు, ఆమెను జుట్టు పట్టుకుని రోడ్డుపై ఈడ్చుకెళ్లినట్లు ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు.ప్రజలకు రక్షణ కల్పించాల్సిన సిబ్బందిపై ఇలాంటి ఆరోపణలు రావడం ఆందోళనకరమని అన్నారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి, ఆరోపణలు నిజమని తేలితే సంబంధిత కానిస్టేబుల్‌పై కఠినమైన శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళల గౌరవం, భద్రతకు భంగం కలిగించే ఘటనలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ రాష్ట్ర నాయకులు డాక్టర్ డి.ఓంప్రకాష్, సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి యం.ఏ ఖైసర్ పాల్గొన్నారు.

# శ్రీకరి జ్యువెలర్స్ ఆధ్వర్యంలో పూజలు అందుకున్న గణపయ్య

**శ్రీకరి జ్యువెలర్స్, పాన్ బ్రోకర్స్ పూర్తి సహకారంతో మార్కెట్ యార్డ్ గణనాథుడి ఏర్పాటు**

**ముఖ్య అతిలుగా హాజరైన కౌడిపల్లి సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్, ఎస్సై అమరేందర్ రెడ్డి,**

**కౌడిపల్లి సెప్టెంబర్ 19, ( మీడియా టుడే)**





మెదక్ జిల్లా మండల కేంద్రమైన కౌడిపల్లి మార్కెట్ యార్డులో శ్రీకరి జ్యువెలర్స్ సహకారంతో ఏర్పాటు చేసిన గణనాధునికి శ్రీకరి జ్యువెలర్స్ యజమాని ఆవుసుల నాగరాజు చారి, శివాని దంపతులు పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా కౌడిపల్లి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు, మెదక్ జిల్లా ఉపాధ్యక్షుడు, కౌడిపల్లి సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్, ఎస్ ఐ అమరేందర్, హాజరయ్యారు. గ్రామ పురోహితులు కొలచాల సుమన్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్,కి నాగరాజు దంపతులకు మార్కెట్ యార్డ్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు ఉప సర్పంచ్ శ్వేతా మల్లికార్జున్ గౌడ్,కు వార్డు సభ్యులు సందీప్, హరీష్, ఎస్సై అమరేందర్ రెడ్డి,కి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్, మాట్లాడుతూ... మార్కెట్ యార్డ్ గణేష్ ఉత్సవ కమిటీ తరఫున కౌడిపల్లి మార్కెట్ యార్డులో మొట్ట మొదటిసారిగా శ్రీకరి జ్యువెలర్స్, పూర్తి సహకారంతో గణేషుడిని ఏర్పాటు చేయడం సంతోషకరమని శ్రీకరి జ్యువెలర్స్ యజమాని నాగరాజు చారిని అభినందించారు. ఇలాగే గ్రామంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలకు దాతలు ముందుకొచ్చి మండపాల నిర్మాణం నుంచి నిమజ్జనం వరకు అందరూ కలిసి చేయి చేయి కలిపి భక్తిశ్రద్ధలతో గణేశుడిని ఏర్పాటు చేసుకొని నవరాత్రులు పూజలు అందించి నిమర్జనానికి ఎలాంటి లోటు పాట్లు కలగకుండా పోలీసుల ఆంక్షల మేరకు నిమజ్జనాలు చేసుకోవాలన్నారు. ఎస్ ఐ అమరేందర్ మాట్లాడుతూ... గణేష్ మండపాలు భక్తిశ్రద్ధలతో ఏర్పాటు చేసి కాలనీవాసులు అందరూ కలిసికట్టుగా ఆ గణనాధుడికి ప్రత్యేక పూజలు అందిస్తున్నందుకు గ్రామస్తులందరినీ అభినందించారు. అలాగే నిమజ్జన సమయంలో మద్యపానం సేవించి ఊరేగింపులో పాల్గొంటే ఇతరులకు ఇబ్బంది కలగడమే కాకుండా ఆ భగవంతుడికి నవరాత్రులు పూజలు అందించి చేసే నిమజ్జన కార్యక్రమాన్ని ఆ భగవంతుడు కూడా మెచ్చాలన్నారు. అనంతరం నాగరాజు చారి, మాట్లాడుతూ... నేను అన్నిటికంటే ఎక్కువగా దైవాన్ని నమ్ముతా ఆ భగవంతుడు నాకు కలిగించిన దాంట్లో కొంత భగవంతుడికి సేవ చేయడం కోసం ఖర్చు చేయడంలో మనసుకు మానసిక ప్రశాంతత దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఉపసర్పంచ్ శ్వేతా మల్లికార్జున్ గౌడ్, వార్డు సభ్యులు సందీప్ కుమార్,హరీష్, చిప్ప శ్రీనివాస్,దశరథ్,యాదగిరి, డాక్టర్ శ్రీనివాస్,సాయి చరణ్,నవీన్,డాకయ్య, మనీష్,నాని, వార్డు సభ్యులు గుడ్డంల శరత్,రెడ్డి మహేష్, తోపాటు పోలీస్ అధికారులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# హైదర్‌నగర్‌లో ఘనంగా బాల గణేష్ అన్నదాన కార్యక్రమం

## 2,000 మందికి అన్నప్రసాదం పంపిణీ

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 19 (మీడియా టుడే ప్రతినిధి):**



హైదర్‌నగర్‌లోని బాల గణేష్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వినాయక మండపం వద్ద ఏర్పాటు చేసిన ఈ అన్నదాన కార్యక్రమానికి భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. గణనాథుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. సుమారు 2,000 మంది భక్తులకు అన్నప్రసాదం అందించినట్లు తెలిపారు.కార్యక్రమంలో సూర్యోదయం తెలుగు దినపత్రిక తెలంగాణ ఎడిటర్ భాషా మరియు వారి బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు వారిని శాలువాతో సత్కరించి, అనంతరం స్వామివారి అన్నప్రసాదాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ప్రమోద్ గౌడ్, పోతుల రాజేందర్, హబీబ్ భాయ్, యాసిన్ భాయ్, శ్రీను, మహేష్, సురేష్, విలేకరులు శ్యాంసుందర్, సునీల్ కుమార్, క్రాంతి, బాల తదితరులు పాల్గొన్నారు.

# ఎంబీబీఎస్ విద్యార్థినికి కవ్వంపల్లి చేయూత

## -రూ.1,29,500ఆర్థికసాయం -చదివించే బాధ్యత నాదేనని హామీ



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్**
**మీడియా టుడే , సెప్టెంబర్ 19 :**
నిరుపేద ఎంబీబీఎస్ విద్యార్థిని వడ్డేపల్లి రహేల్‌కు టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆర్థిక చేయూత అందించారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్య విద్యను కొనసాగించలేనేమోనని ఆందోళన చెందుతున్న వరంగల్ జిల్లా చెన్నారెడ్డిపల్లి లేబర్ కాలనీకి చెందిన రహేల్ పరిస్థితి గురించి తెలుసుకున్న కవ్వంపల్లి వెంటనే స్పందించారు. వైద్య విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలన్న రహేల్ సంకల్పానికి అండగా నిలిచిన ఆయన, ఎంబీబీఎస్ చదువు కోసం రూ.1,29,500 ఆర్థిక సాయం అందించారు. ఈ మేరకు శనివారం రహేల్ కుటుంబ సభ్యులను హైదరాబాద్‌కు పిలిపించి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకుల సమక్షంలో రూ.1,29,500 విలువైన రెండు చెక్కులను ఆమెకు అందజేశారు.

**ఆర్థిక పరిస్థితులు చదువుకు అడ్డంకి కాకూడదు**

ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పేద కుటుంబాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువును మధ్యలోనే నిలిపివేయాల్సిన పరిస్థితి రాకూడదన్నారు. ముఖ్యంగా వైద్య విద్య వంటి ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు అవసరమైన సమయంలో ప్రజా ప్రతినిధులు, సేవా సంస్థలు, రాజకీయ నాయకులు తమ వంతు సహకారం అందించాలని సూచించారు. రహేల్ ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఎంబీబీఎస్ విద్యను కొనసాగించి వైద్యురాలిగా ఎదగాలని ఆకాంక్షించారు. ఆమె చదువుకు తన వంతు సహాయం కొనసాగిస్తానని స్పష్టం చేసిన కవ్వంపల్లి, అవసరమైన పూర్తి చదువు పుస్తకాల బాధ్యత కూడా తానే తీసుకుంటానని హామీ ఇచ్చారు.అదేవిధంగా టీపీసీసీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పోలేపక జీవన జ్యోతి కూడా రహేల్ ఎంబీబీఎస్ చదువుకు తన వంతుగా ఆర్థిక సాయం అందించారు.

కృతజ్ఞతలు తెలిపిన రహేల్ కుటుంబ సభ్యులుతమ కుమార్తె వైద్య విద్యకు ఆర్థిక సాయం అందించి అండగా నిలిచిన డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు రహేల్, ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. తన వంతు సహాయం అందించిన పోలేపక జీవన జ్యోతికి కూడా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్లు బత్తుల పర్శరాములు, డా. కొలపురి చంద్రశేఖర్, చెన్నారెడ్డిపల్లి లేబర్ కాలనీకి చెందిన గ్రామస్తులు, విద్యార్థిని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకం

## భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే సెప్టెంబర్ 19:**
సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని భూపాలపల్లిశాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్నిపురస్కరించుకునిశనివారంఐడిఓసికార్యాలయంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యా యుల సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి డా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాలలు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువును మించిన దైవం లేదని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంల ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల బోధన, మార్గనిర్దేశంతో ఎంతోమంది విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్‌లు, వైద్యులు, ఇంజినీర్లు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు తదితర రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదుగుతున్నారని తెలిపారు. లితనచిన్న నాటివిద్యాభ్యాసాన్ని గుర్తుచేసుకున్న ఎమ్మెల్యే" గణపురం ప్రభుత్వ పాఠశాలలో మాస్టర్‌గా పనిచేసిన తన గురువు గోపాల్‌రావు ఉచితంగా ట్యూషన్ చెప్పి తన విద్యాభివృద్ధికి తోడ్పడ్డారని తెలిపారు. తాను సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో 8, 9, 10 తరగతులు చదువుకున్నానని, ఈ స్థాయికి ఎదగడానికి తన గురువులు అందించిన విద్య, మార్గదర్శకత్వమే ప్రధాన కారణమని పేర్కొన్నారు.గత పదేళ్లుగా నిలిచిపోయిన డీఎస్సీ నియామకాలను పునరుద్ధరించి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో 11 వేలకుపైగా ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఉపాధ్యాయులు గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తూ తల్లిదండ్రులను ప్రోత్సహిం చాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం బోధన, ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు అల్పాహారం, విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనం వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలని కోరారు.విద్యార్థుల అభివృద్ధితో పాటు సమాజ పురోగతిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబంలో తల్లిదండ్రుల తర్వాత పిల్లలు పాఠశాలలో ఉపాధ్యాయులనే ఆదర్శంగా భావిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థుల్లో మంచి గుణాలు, క్రమశిక్షణ, విలువలు పెంపొందించడంతో పాటు వారి వ్యక్తిత్వ వికాసానికి ఉపాధ్యాయులు దిశానిర్దేశం చేస్తారని అన్నారు. గురువుల బోధన, మార్గదర్శకత్వంతో విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దబడటమే కాకుండా కుటుంబం, సమాజం, దేశం అభివృద్ధి చెందుతాయని తెలిపారు. తాను కూడా ఉపాధ్యాయ కుటుంబం నుంచి వచ్చినవాడినని కలెక్టర్ గుర్తుచేసుకున్నారు. తన తండ్రి రిటైర్డ్ ప్రిన్సిపల్‌గా, తల్లి రిటైర్డ్ లెక్చరర్ గా సేవలందించారని తెలిపారు.



ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఉపాధ్యాయులు ఎల్లప్పుడూ ఆకాంక్షిస్తారని స్పష్టం చేశారు. మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వంటి మహనీయులు సైతం బోధనా వృత్తిని ఎంతో గౌరవించి, ప్రేమించారని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ఉపాధ్యాయులు యువతను సన్మార్గంలో నడిపిస్తూ, మెరుగైన భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. ఇదే స్ఫూర్తితో విద్యార్థులను ఉన్నత లక్ష్యాల వైపు నడిపించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఉత్తమ సేవలందిస్తున్న ఉపాధ్యాయులను శాలువా, మెమెంటోలతో సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కోట రాజబాబు గౌడ్, జిల్లా విద్యాశాఖ అధికారి లలిత, మున్సిపల్ ఛైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్,వైస్ ఛైర్మన్ అంబాల శ్రీనివాస్ అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సేవకు గౌరవం.. నాంపల్లిలో ఆకట్టుకుంటున్న 'పెన్షనర్ వినాయకుడు'!




**మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ 19**
హైదరాబాద్,ఉద్యోగుల జీవితకాల సేవకు గౌరవం, పదవీ విరమణ అనంతరం పెన్షన్ ద్వారా లభించే ఆర్థిక భద్రత, ఆత్మగౌరవంతో కూడిన జీవనానికి ప్రతీకగా హైదరాబాద్‌లో కొలువుదీరిన 'పెన్షనర్ వినాయకుడు'అందరినీ విశేషంగాఆకట్టుకుంటున్నాడు. నాంపల్లిలోని పెన్షన్ పేమెంట్ ఆఫీస్ (పీపీఓ) ప్రాంగణంలో జాయింట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో ఈ వినూత్న వినాయక మండపాన్ని ఏర్పాటు చేశారు.ఆకట్టుకుంటున్న వినూత్న థీమ్: సంప్రదాయ భక్తి భావానికి ఆధునిక సామాజిక స్పృహను జోడిస్తూ నిర్వాహకులు ఈ థీమ్‌ను తీర్చిదిద్దారు. 'సేవ -- పదవీ విరమణ - పెన్షన్ - భద్రత - గౌరవప్రదమైన జీవితం' అనే అర్థవంతమైన నినాదాన్ని ప్రతిబింబించేలా ఈ మండప అలంకరణ సాగింది. జీవితాంతం ప్రజా సేవలో తరించి పదవీ విరమణ పొందిన పెన్షనర్ల శ్రమను, వారి ఆత్మగౌరవాన్ని గౌరవిస్తూ నివాళిగా ఈ విగ్రహాన్ని, సెట్టింగ్‌ను రూపొందించారు.విఘ్నాలను తొలగించే గణనాథుడు ప్రతి పెన్షనర్‌కు ఆయురారోగ్యాలు, మానసిక ప్రశాంతత, ఆర్థిక సుస్థిరత ప్రసాదించాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. ప్రభుత్వ ఉద్యోగులకే కాక, సామాన్య భక్తులకు సైతం విశేషంగా నచ్చిన ఈ 'పెన్షనర్ వినాయకుడి'ని దర్శించుకునేందుకు నగరవాసులు, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు.

# ఈ రోజు మండల పరిషత్ ఉన్నత స్థాయి సమావేశంలో రాయికల్ సర్పంచ్ చాడ

## అఖిల పలు సమస్యలు అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగింది ఇందులో

**మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ 19**
వెన్కేపల్లి గ్రామంలో సైదాపూర్ మండల కేంద్రం లోని మండల పరిషత్ ఇందులో ముఖ్యంగా ప్రధాన సమస్యగాగౌరవెల్లి కెనాల్ ప్రస్తుతం తీస్తున్న కాలువల ద్వారా (మ్యాపింగ్ ద్వారా) రాయికల్ ముఖ్య చెరువు అయినా మోదిన్ చెరువులోకి, నీరు వెళ్లడం లేదు అదే విధంగా ఆకునూర్ పెద్ద చెరువులోకి కూడా నీరు వెళ్లడం లేదు. ఇదే కెనాల్ కాలువలో చిన్న మార్పు ద్వారా రాయికల్ మోదిన్ చెరువు లోకి మరియు ఆకునూర్ పెద్ద చెరువులోకి నీరు వెళ్లే అవకాశం ఉంది. ఇట్టి కాలువలో చిన్న మార్పు జిల్లెల గడ్డ నుండి నేరుగా దాదాపు రెండు కిలోమీటర్లు దూరం నూతన కాలువ ఏర్పాటు చేసినట్లయితే మా రాయికల్ మోదిన్ చెరువులోకి నీరు వస్తుంది. మోదిన్ చెరువు పక్కన వాటర్ ఫాల్స్ కలదు కావున ఇది పర్యాటక ప్రాంత అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది.మోదిన్ చెరువులోకి నీరు వస్తే అక్కడనుండి నల్లాని తండా మీదుగా ఆకునూర్ చెరువులోకి కూడా నీరు వెళ్లే అవకాశం ఉంటుంది. కావున రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గారు మరియు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఈ కాలువను తీసుకువస్తే రాయికల్ బొమ్మకల్ గోడిశాల నలరాములపల్లి గొలుసుకట్టు చెరువులన్నీ ఫీడర్ ఛానల్ (పాత పీడర్ ఛానెల్ ద్వారానే ఎం ల్యాండ్ ఆక్వేషన్ లేకుండా ) ద్వారా నింపే అవకాశం ఉంటుంది అన్ని గ్రామాలలో పూర్తి ఆయకట్టుకు నీరు అందించిన వారు అవుతాం అదేవిధంగా రాయికల్ తండా, ఘనపూర్ ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీరు అందించుకుంటూ ఆకునూరు చెరువులో నీరు చేరడం జరుగుతుంది. ఆకునూరు చెరువు నింపితే..ఈ ఆకునూరు చెరువు నింపితే ఆకునూర్ గొల్లగూడెం వెంకటేశ్వర పల్లి వెనకపల్లి, సైదాపూర్ ఆరేపల్లి, సోమవారం ( ఎటువంటి ల్యాండ్ యాక్టివేషన్




లేకుండా ) పాత ఫీడర్ ఛానల్ ద్వారానే వివిధ గ్రామాలకు గౌరవెల్లి ప్రాజెక్టు ద్వారా ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీరు అందించిన వాళ్ళం అవుతాం. అనగా దాదాపు సైదాపూర్ మండలం 70% ఆయకట్టుకు ఈ మార్పు ద్వారా నీరందించిన వారం అయితమని పేర్కొనడం జరిగింది. రాయికల్ గ్రామంలో వెటర్నరీ సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరనైనది

# భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ

## పాల్గొన్న 40 మంది మహిళలు



**పాలడుగుల నాగరాజు,మీడియా టుడే, నర్సంపేట,సెప్టెంబర్ 19**
పట్టణంలోని తెలంగాణ కాలనీలో విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కుంకుమ పూజా కార్యక్రమాన్ని శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.విఘ్నేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం 40 మంది మహిళలు భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలో పాల్గొన్నారు. మహిళలు మంగళకరమైన కుంకుమ పూజ నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఉత్సవ కమిటీ సభ్యులు మహిళలకు అవసరమైన ఏర్పాట్లు చేసి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విఘ్నేశ్వర స్వామివారి కృపకు పాత్రులు కావాలని కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.

# నిర్మల్‌లో యువతకు ఉచిత పోలీస్ ఉద్యోగ శిక్షణ

**ఈ నెల 28 నుంచి తరగతులు ప్రారంభం**

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సహకారంతో నిర్వహణ:**

**జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల**



**నిర్మల్ జిల్లా: (మీడియా టుడే) జర్నలిస్ట్ విలాస్: సెప్టెంబర్ 19, 2026**
పోలీస్ ఉద్యోగాలను లక్ష్యంగా చేసుకుని పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు అండగా నిలిచేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సహకారంతో ఉచిత ప్రీ రిక్రూట్‌మెంట్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల తెలిపారు. ఈ నెల 28వ తేదీ సోమవారం నుంచి నిర్మల్‌లో శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు పోటీ పరీక్షలకు సంబంధించిన వివిధ సబ్జెక్టులపై శిక్షణ, పరీక్షల విధానంపై అవగాహనతో పాటు అవసరమైన మార్గదర్శకత్వం అందించనున్నట్లు తెలిపారు.పోలీస్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న ఆసక్తి గల అభ్యర్థులు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓను సంప్రదించి బయోడేటాను సమర్పించి శిక్షణలో అడ్మిషన్ పొందాలని ఎస్పీ సూచించారు. శిక్షణకు సంబంధించిన పూర్తి వివరాలను సంబంధిత పోలీస్ స్టేషన్‌లో తెలుసుకోవచ్చని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు.పోలీస్ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో సిద్ధమవుతున్న నిర్మల్ జిల్లా యువత ఈ ఉచిత శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, క్రమశిక్షణతో శిక్షణ పొంది పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు.

# విక్రమ్ శిలా బుద్ధ విహారంలో ఉపోసథ కార్యక్రమం

**ఉపవాస ధారణతో ధమ్మ ఆచరణ.బుద్ధ వందనలు, ధ్యానం, అన్నదాన కార్యక్రమాలు**



**ముధోల్ సెప్టెంబర్ 19 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**
రాంటెక్ గ్రామంలోని విక్రమ్ శీలా బుద్ధ విహారంలో ఉపోసథ కార్యక్రమాన్ని బౌద్ధ సంప్రదాయాల ప్రకారం బౌద్ధబౌద్ధ సంప్రదాయాలతో నిర్వహించారు. రాంటెక్ ఇలేగాంగ్రామానికి చెందిన ఉపాసకులు, ఉపాసికలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉపవాస ధారణ పాటిస్తూ ధమ్మ ఆచరణలో భాగస్వాములయ్యారు. విహార ప్రాంగణం బుద్ధ వందనలు, ధమ్మ పఠనంతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.కార్యక్రమంలో భాగంగా ముందుగా భగవాన్ బుద్ధుడి విగ్రహానికి కొవ్వొత్తులు వెలిగించి, పుష్పాలు సమర్పించి ప్రత్యేకంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. బుద్ధ వందనాలు నిర్వహించిన అనంతరం ధమ్మ పఠనం, ధ్యానం వంటి కార్యక్రమాలను చేపట్టారు. ఉపోసథ ఉపవాస ధారణలో పాల్గొన్న ఉపాసకులు, ఉపాసికలు బుద్ధుని బోధనలను స్మరించుకుంటూ ధమ్మ మార్గంలో పయనించాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు.బౌద్ధ సంప్రదాయంలో ఉపోసథానికి ప్రత్యేక ప్రాధాన్యం ఉందని కార్యక్రమంలో పాల్గొన్న వారు తెలిపారు. ఉపవాస ధారణతో పాటు మనస్సును ప్రశాంతంగా ఉంచడం, ధ్యానం చేయడం, బుద్ధ ధమ్మాన్ని అధ్యయనం చేయడం, సత్ప్రవర్తనను అలవర్చుకోవడం వంటి ఆచరణలకు ఉపోసథం వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఉపోసథ కార్యక్రమం అనంతరం విహారానికి వచ్చిన బౌద్ధ ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇలేగాం గ్రామానికి చెందిన కాంబ్లే అనితాబాయి బాబు అన్నదానాన్ని నిర్వహించారు. ఉపాసకులు, ఉపాసికలకు భోజనం అందించి దాన పరంపరను కొనసాగించారు. ధమ్మ ఆచరణతో పాటు సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా సమాజంలో పరస్పర సహకారం, ఐక్యత మరింత బలోపేతం అవుతుందని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా వాగ్మారే నారాయణ్ మాట్లాడుతూ వర్షావాస కార్యక్రమానికి బౌద్ధ సంప్రదాయంలో ప్రత్యేక స్థానం ఉందన్నారు. వర్షావాస కాలంలో ధమ్మ ఆచరణతో పాటు దానధర్మాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ధమ్మానుయాయుల్లో సేవాభావం, ఐక్యత పెంపొందుతాయని తెలిపారు. వర్షావాస సమయంలో అన్నదానం నిర్వహించడం సత్కార్యమని పేర్కొన్నారు.బుద్ధుని బోధనలు సమాజంలో శాంతి, మైత్రి, కరుణ, సమానత్వం వంటి విలువలను పెంపొందించేందుకు మార్గదర్శకంగా నిలుస్తాయని వాగ్మారే నారాయణ్ అన్నారు. ప్రతి ఒక్కరూ బుద్ధుని బోధనలను ఆచరిస్తూ సమాజంలో సౌభ్రాతృత్వాన్ని పెంపొందించాలని సూచించారు.విక్రమశీల బుద్ధ విహారంలో నిర్వహించిన ఉపోసథ కార్యక్రమంలో ఉపాసకులు, ఉపాసికలు పెద్ద సంఖ్యలో పాల్గొని బుద్ధ వందనలు, ధమ్మ పఠనం, ధ్యానం, ఉపవాస ధారణలో భాగస్వాములయ్యారు. భక్తిశ్రద్ధలతో సాగిన కార్యక్రమం ధమ్మ ఆచరణతో పాటు దానధర్మం, సేవా స్ఫూర్తికి ప్రతీకగా నిలిచింది.

# సైదాపూర్ మండల సభలో 'ప్రోటోకాల్' రగడ

**సభా వేదికపై చైర్మన్ల కూర్చునే అంశంపై సర్పంచుల అభ్యంతరం**

**విద్యుత్, తాగునీటి సమస్యలపై అధికారుల నిలదీత**

**ఫోన్ లైన్లో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్**



**మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ 19**
సైదాపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన మండల స్థాయి సర్వసభ్య సమావేశం వాడివేడిగా సాగింది. సమావేశం ప్రారంభమైన కొద్దిసేపటికే సభా వేదికపై ఆసీనులయ్యే విషయంలో ప్రోటోకాల్ రగడ చెలరేగింది. సొసైటీ చైర్మన్లు కొత్త తిరుపతి రెడ్డి, పంతంగి రవీందర్ వేదికపై కూర్చోవడం పట్ల బీఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచులు తొంట రజినీకాంత్, మొలుగూరి చిరంజీవి, మాచమల్ల శ్రీకాంత్, మేడవేణి గోపాల్, చాడ అఖిల-ప్రకాష్, పోల్సాని రవీందర్ రావు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఏ ప్రోటోకాల్ ప్రకారం వారిని వేదికపై కూర్చోబెట్టారని అధికారులను నిలదీశారు. దీంతో కాసేపు సభలో గందరగోళ వాతావరణం నెలకొంది. వెంటనే ఏఎంసీ చైర్మన్ దొంత సుధాకర్ కల్పించుకుని సమస్యను పరిష్కరించే దిశగా చైర్మన్లను సభా ప్రాంగణం నుంచి కిందకు వెళ్లాల్సిందిగా సూచించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సర్పంచులు మాట్లాడుతూ, చైర్మన్లను అవమానించాలని తమ ఉద్దేశం కాదని, కానీ ప్రతీ సమావేశంలో ప్రోటోకాల్ ఖచ్చితంగా పాటించి తమకు సరైన గౌరవ మర్యాదలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పార్టీలకు అతీతంగా మండల అభివృద్ధికి అందరూ పాటుపడాలని ఏఎంసీ చైర్మన్ దొంత సుధాకర్ సూచించడంతో వివాదం సద్దుమణిగింది.?అనంతరం వివిధ శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలు చదివి వినిపించగా, గ్రామాల్లోని సమస్యలపై సర్పంచులు ప్రశ్నల వర్షం కురిపించారు. మండలంలో విద్యుత్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని వెంకటేశ్వర్లపల్లి సర్పంచ్ రాయిశెట్టి చంద్రయ్య, అమ్మనగుర్తి సర్పంచ్ కదిరె రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న సమస్యలు వచ్చినా లైన్మెన్లు పట్టించుకోవడం లేదన్నారు. ఏఈలు కనీసం అందుబాటులో ఉండటం లేదని, ఫ్యూజ్ వైర్లు కూడా దొరకడం లేదని, వంగిపోయిన విద్యుత్ స్తంభాలను సరిచేయడం లేదని జాగీరిపల్లి సర్పంచ్ తొంట రజినీకాంత్ ధ్వజమెత్తారు. కరెంటు కోతల వల్ల ఇళ్లలోని పరికరాలు, మోటార్లు కాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే సోమారం ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం అసంపూర్తిగా వదిలేసిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని సర్పంచ్ కందుల అనిత డిమాండ్ చేశారు. ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు నెలకొంటే, విద్యుత్ అధికారుల తీరుతో రైతులు మరింత నష్టపోతున్నారని సర్పంచ్ రాయిశెట్టి చంద్రయ్య అన్నారు. సాయంత్రం 5 గంటలకు రావాల్సిన వ్యవసాయ కరెంటు రాత్రి 7, 8 గంటలకు వస్తోందని, బిల్లులు కట్టకపోతే వైర్లు కత్తిరించే సిబ్బంది నాణ్యమైన కరెంటు ఎందుకు ఇవ్వడం లేదని నిలదీశారు. దుద్దునపల్లిలో తాగునీటి సమస్య అధికంగా ఉందని, నిరంతరం నీరు అందించేలా చొరవ చూపాలని సర్పంచ్ ఉడిగె విజయ కోరారు. ?మరోవైపు, గౌరవెల్లి ప్రాజెక్టు ద్వారా సైదాపూర్ మండలంలోని 70 శాతం ఆయకట్టుకు నీరు అందుతుందని, మండలం సస్యశ్యామలం కానుందని సర్పంచ్ చాడ అఖిల-ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. రాయికల్, బొమ్మకల్, ఆకునూర్ తదితర గ్రామాలకు సాగు, తాగునీరు అందించాలని ఇప్పటికే మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతులు ఇచ్చామని, అధికారులు సైతం త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఆమె విజ్ఞప్తి చేశారు. సమావేశం కొనసాగుతుండగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఫోన్ ద్వారా సభను ఉద్దేశించి మాట్లాడారు. సైదాపూర్ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు పూర్తి కావడానికి కొంత సమయం పడుతుందని, మండల ప్రజలు, నాయకులు సహకరించాలని ఆయన కోరారు. ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, రోడ్ల నిర్మాణంలో మంత్రి ప్రత్యేక చొరవ చూపుతున్నారని ఏఎంసీ చైర్మన్ సుధాకర్ సభలో గుర్తు చేశారు. ?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏడీఏ సునీత మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో వరి దిగుబడులు తగ్గే అవకాశం ఉన్నందున రైతులు ప్రత్యామ్నాయంగా పామాయిల్ సాగుపై దృష్టి సారించాలని, సబ్సిడీలు ఉన్నందున అధిక లాభాలు పొందవచ్చని సూచించారు. పాఠశాలల్లో ఉదయం అల్పాహారం అందించే పథకంతో విద్యార్థుల హాజరు శాతం పెరుగుతుందని ఎంఈవో రవీంద్రాచారి ఆశాభావం వ్యక్తం చేశారు. చివరగా, గ్రామాల అభివృద్ధికి అధికారులు, సర్పంచులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని, సర్పంచుల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని ఎంపీడీవో కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌కు శ్రీశైలం నిర్వాసితుల 98 జీవో ఉద్యోగుల కొరకు వినతి

**కేటీఆర్‌ను కలిసి గోడు వెళ్లబోసుకున్న శ్రీశైలంనిర్వాసితులు!**

**చిన్నంబావి మండల నాయకుల చొరవతో కేటీఆర్‌కు నిర్వాసితుల వినతి**

**98 జీవో పరిధిలో 2 వేల ఉద్యోగాలు కల్పించాలని శ్రీశైల నిర్వాసితులవిజ్ఞప్తి!**



**చిన్నంబావి మీడియా టుడే సెప్టెంబర్ 19**
చిన్నంబావి: శ్రీశైలం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యను పరిష్కరించి 98 జీవో పరిధిలో 2 వేల ఉద్యోగాలు కల్పించాలని కోరుతూ శ్రీశైలం నిర్వాసితులు కేటీఆర్‌కు వినతిపత్రం అందజేశారు. ఉద్యోగాల కోసం ఏళ్లుగాఎదురుచూస్తున్నామని, పలువురు మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించాలని కేటీఆర్‌ను కోరారు. చిన్నంబావి మండల నాయకుల ఆధ్వర్యంలో: అభిలాష్‌రావు, మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ, జడ్పీటీసీ వెంకటరమణమ్మ, మాజీ సర్పంచ్ గోవిందు, శ్రీధర్‌రెడ్డి తదితర మండల నాయకుల ఆధ్వర్యంలో నిర్వాసితులు కేటీఆర్‌ను కలిశారు. తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు చొరవ చూపిన మండల నాయకులకు నిర్వాసితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నిర్వాసితులు వివరించిన సమస్యలను కేటీఆర్ సానుకూలంగా విన్నారని, 98 జీవో నిర్వాసితుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు అసెంబ్లీలో ప్రస్తావించే విషయంపై సానుకూలంగా స్పందించారని నిర్వాసితులు తెలిపారు. తమ సమస్యను ఓపికగా విని సానుకూలంగా స్పందించిన కేటీఆర్‌కు శ్రీశైలం నిర్వాసితులు కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లాలో అటవీ రెవెన్యూ నీటిపారుదల శాఖల పరిధిలోని సమస్యలను పరస్పర సమన్వయంతో పరిష్కరించాలి



**భూపాలపల్లి మీడియాటుడే సెప్టెంబర్ 19:**
జిల్లాలో అటవీ, రెవెన్యూ, నీటిపారుదల శాఖల పరిధిలోని సమస్యలను పరస్పర సమన్వయంతో పరిష్కరించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు .శనివారం ఐడిఓసికార్యాలయంలో జిల్లాలో అటవీ భూముల సరిహద్దులు,భూ రికార్డుల నిర్వహణ,ఆక్రమణల నియంత్రణ,చెరువులు, సరస్సుల పరిరక్షణతో పాటు పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై రెవెన్యూ,అటవీ,ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.గ్రామాల వారీగా చేపడుతున్న సర్వే ఆధారంగా అటవీ భూముల విస్తీర్ణం,సర్వే నంబర్లు, సరిహద్దులవివరాలను పక్కాగా నమోదు చేయాలని సూచించారు. అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి భవిష్యత్తులో భూ వివాదాలకు తావులేకుండా స్పష్టమైన రికార్డులను సిద్ధం చేయాలని తెలిపారు.కొత్తగా అడవులను నరికివేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అటవీ ప్రాంతాల్లో నిరంతరం పర్యవేక్షణ చేపట్టి, అక్రమంగా చెట్ల నరికివేతకు పాల్పడే వారిపై నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే పట్టా భూములు కలిగి ఉన్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, అదే సమయంలో కొత్తగా జరిగే ఆక్రమణలనుఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదని స్పష్టం చేశారు.సుప్రీంకోర్టుమార్గదర్శకాలకు సంబంధి .ంచిన అంశాలపై సబ్‌డివిజన్ స్థాయిలో ఆర్‌డీవో,ఎఫ్‌డీవోల కమిటీల ద్వారా అసైన్‌మెంట్ భూముల వివరాలను సేకరించి,జిల్లా కమిటీఆఎ ాదంతోప్రభుత్వానికి నివేదికలు పంపే ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. పూజారులకు అవసరమైన వసతులతో పాటు ఇతర మౌలిక సదుపాయాలను కూడా అభివృద్ధి చేయాలని సూచించారు.పాండవుల గుట్ట సహజ,చారిత్రక ప్రాధాన్యతను దృష్టిలోఉంచుకునిపర్యాటకులను ఆకర్షించేలా అభివృద్ధి పనులు చేపట్టాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ పర్యాటక సౌకర్యాలనుమెరుగుపరచాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలోని వెట్‌లాండ్స్‌ను గుర్తించి వాటి హద్దులను డీమార్కేషన్ చేయాలని రెవెన్యూ, నీటిపారుదల శాఖల అధికారులను ఆదేశించారు. నీటి వనరుల పరిరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.జిల్లాలోని పాండవుల గుట్ట ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సూచించారు. సెప్టెంబర్ 27న ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా పాండవుల గుట్టలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పర్యాటకుల సౌకర్యార్థం టెంట్లు, రహదారి మరమ్మతులు, తాగునీరు, మరుగుదొడ్లు తదితర మౌలిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో పర్యాటకులు అక్కడే విడిది చేసేలా పర్మినెంట్ కాటేజీల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో ఎస్పి సిరిశెట్టి సంకీర్త్, అటవీ శాఖ అధికారి కిష్టా గౌడ్, ఆర్‌డీఓ హరికృష్ణ, నీటిపారుదల శాఖ అధికారులు తధితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పబ్లిక్ స్కూల్ లో సమస్యల వలయం

**-రవాణా సౌకర్యం లేక విద్యార్థుల అవస్థలు --విజిలెన్స్ అధికారికి ఫిర్యాదు చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు**



**మర్కుక్,,సెప్టెంబర్ 19, మీడియా టుడే**
మర్కుక్ మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో నెలకొన్న సమస్యలపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ పాఠశాలలో సుమారు 580 మంది విద్యార్థులు చదువుకుంటుండగా కనీస వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆరోపిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులు లింగని కుమార్ శనివారం కలెక్టర్ కార్యాలయంలో రీజినల్ విజిలెన్స్ ఆఫీసర్ కు వినతి పత్రం అందజేశారు.కుమార్ ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం పాఠశాలలో తాగునీటి సౌకర్యం సరిగ్గా లేదని,విద్యార్థులకు రవాణా సౌకర్యం లేక అవస్థలు పడుతున్నారని,అంతేకాకుండా ఉపాధ్యాయులు లేక సరైన విద్యా బోధన జరగడం లేదని,విద్యార్థులు రోజూ పాఠశాలకు వచ్చి తిరిగి వెళ్తున్నారే తప్ప ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.పాఠశాలలో నెలకొన్న సమస్యలపై సత్వరమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని,580 మంది విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తాగునీరు,రవాణా సౌకర్యం తగు సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని వినతి పత్రంలో కోరారు.

మీడియా టుడే

ఆదివారం, సెప్టెంబర్ 20, 2026

# లిఐడీఏ బొల్లారం రోడ్డుపై ఆక్రమణల తొలగింపు

**అమీన్‌పూర్, సెప్టెంబర్ 19(మీడియా టుడే):**





అమీన్‌పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్‌కుమార్ ఆదేశాల మేరకు ఐడీఏ బొల్లారం రోడ్డుపై ఆక్రమణలు తొలగించారు. అమీన్‌పూర్ సర్కిల్--47 పరిధిలో రహదారి మార్గాన్ని ఆక్రమించి ఏర్పాటు చేసిన నిర్మాణాలు, ఇతర ఆక్రమణలను అధికారులు తొలగించారు.రహదారి రాకపోకలకు ఆటంకంగా ఉన్న ఆక్రమణలను తొలగిస్తూ రహదారి స్థలాన్ని ఖాళీ చేయించారు. ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా రహదారులను అందుబాటులో ఉంచే చర్యల్లో భాగంగా ఈ తొలగింపు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.రహదారి స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. ఆక్రమణల తొలగింపు ప్రక్రియను నిరంతరం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# ముందే నమోదు చేసుకోవాలి



**జగదేవ్ పూర్ : సెప్టెంబర్ 19, (మీడియా టూడే)**

జగదేవ్‌పూర్: మండలంలోని వట్టిపల్లి గ్రామంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం పంటల వివరాల నమోదు కార్యక్రమం చేపట్టారు. సర్వేయర్ ఉద్రమారి సిద్ధార్థ్ గ్రామంలోని రైతుల వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి పంటల వివరాలను నమోదు చేశారు. ఇందులో భాగంగా రైతు గోలి శ్రీను పొలంలో పంట వివరాలను నమోదు చేసుకున్నారు. పంటలను విక్రయించే సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి రైతు తమ పంట వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సర్వేయర్ సూచించారు. పంటల నమోదు ప్రక్రియకు రైతులందరూ సహకరించాలని కోరారు.

# 22-ఏ నిషేధిత జాబితాతో భూ యజమానులకు ఇబ్బందులు

### బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ద్రోణచారి

**మల్లంపల్లి,: సెప్టెంబర్ 19 ( మీడియా టుడే)**



తెలంగాణలో భూమి 22-ఏ నిషేధిత జాబితాలో చేరితే అమ్మకం, బదిలీ, రిజిస్ట్రేషన్ వంటి లావాదేవీలకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ద్రోణచారి తెలిపారు. అయితే 22-ఏలో భూమి ఉండటం అంటే ప్రతి సందర్భంలో అది ప్రభుత్వ భూమి అని అర్థం కాదన్నారు.భూమి ఏ కారణంతో నిషేధిత జాబితాలోకి చేరిందో ముందుగా తెలుసుకోవాలని సూచించారు.భూ భారతి రికార్డుల్లో సర్వే నంబర్‌ను పరిశీలించి,పట్టాదారు పాస్‌బుక్,హక్కు పత్రాలు, పాత రిజిస్ట్రేషన్ పత్రాలు, రెవెన్యూ, మ్యుటేషన్ రికార్డులు తదితర ఆధారాలను సిద్ధం చేసుకోవాలన్నారు .భూమి పొరపాటున 22-ఏ జాబితాలో చేర్చినట్లు భావిస్తే భూ భారతి ద్వారా సంబంధిత ఫిర్యాదు దాఖలు చేసి,అవసరమైన పత్రాలను సమర్పించవచ్చు...

# మల్లంపల్లిలో పైడాకుల అశోక్ జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**జేడీ మల్లంపల్లి సెప్టెంబర్ 19 (మీడియా టుడే )**



ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ జన్మదిన వేడుకలను మల్లంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ ాయకులు మూల గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అశోక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామస్థాయి కార్యకర్తగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎదిగిన పైడాకుల అశోక్ పార్టీ బలోపేతానికి,కార్యకర్తల సంక్షేమానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.మంత్రి సీతక్క నాయకత్వంలో పార్టీ కోసం పనిచేస్తూ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని అన్నారు.అశోక్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో దీర్ఘకాలం ప్రజాసేవ చేయాలని నాయకులు, కార్యకర్తలు ఆకాంక్షించారు. కార్యక్రమంలో మల్లంపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీకాంత్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు పొనుగంటి రవీందర్,జిల్లా మెడికల్ హెల్త్ వింగ్ చైర్మన్ ఆనందపు రవిబాబు,ఉపసర్పంచ్ అంకం సురేష్,వార్డు సభ్యులు జింక వేణు,దయ్యాల చంద్రమౌళి,నాయకులు గొర్రె కుమార్ స్వామి,చందా రాము,కొలిపాక శ్రీను,క్లాసిక్ రవి, మహిళా నాయకురాళ్లు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐలు జిల్లా ద్వితీయ మహాసభలో నూతన కమిటీ ఎన్నిక.

### - గౌరవ అధ్యక్షుడిగా ఎం.వి. ప్రసాదరావు.. అధ్యక్షుడిగా పొనుగోటి కిషన్‌రావు.

**మణుగూరు, సెప్టెంబర్ 19(మీడియా టుడే):**



మణుగూరులో శనివారం నిర్వహించిన ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ద్వితీయ మహాసభలో నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షుడిగా ఎం.వి. ప్రసాదరావు, అధ్యక్షుడిగా పొనుగోటి కిషన్‌రావు, ప్రధాన కార్యదర్శిగా కిలారు పురుషోత్తంరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షులుగా జి.కె. అన్నపూర్ణ, బండారు అరుణ్‌చంద్, మారం సతీష్‌కుమార్ బాబు ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా పాయం రవివర్మ, తెల్లబోయిన రమేష్, సుడిగాలి వెంకట నర్సయ్య, కోశాధికారిగా ఉప్పు అరుణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.వీరితో పాటు మరో 26 మంది జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు.అదేవిధంగా ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా విభాగం కన్వీనర్‌గా జి.కె. అన్నపూర్ణ, కో-కన్వీనర్‌గా దాసరి కవిత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు మహాసభలో పాల్గొన్న న్యాయవాదులు అభినందనలు తెలిపారు.

### భూపాలపల్లి పట్టణ సమగ్ర అభివృద్ధి మౌలిక వసతులు కల్పనకు చేపట్టిన

# పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలి

### భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు



**భూపాలపల్లి డెస్క్ మీడియా టుడే సెప్టెంబర్19**

భూపాలపల్లి పట్టణ సమగ్ర అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు చేపట్టిన పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని భూపాలపల్లి శాసన సభ్యులుగండ్రసత్యనారాయణ రావు అధికారులను ఆదేశించారు. పట్టణంలో రహదారుల విస్తరణ, జంక్షన్ల అభివృద్ధి, ట్రాఫిక్ సిగ్నల్స్ పునర్వ్యవస్థీకరణ, తాగునీటి పైప్‌లైన్లు, విద్యుత్ లైన్ల తరలింపు తదితర అంశాలపై శనివారం ఐడీఓసీ కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.సమావేశంలో ఎమ్మెల్యే గండ్రసత్యనారాయణ రావు,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, అటవీశాఖ అధికారి కిష్టా గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్, అదనపు కలెక్టర్ మున్సిపల్, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్, పబ్లిక్ హెల్త్, సింగరేణి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.పట్టణ ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టనున్న రహదారుల విస్తరణ పనులను త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలని సూచించారు. అంబేద్కర్ జంక్షన్ నుంచి కృష్ణా కాలనీ వరకు, అంబేద్కర్ జంక్షన్ నుంచి ఓసీ-2 వరకు రహదారి విస్తరణ పనులకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.విద్యుత్‌స్తంభాలతరలింపునకు అంచనాలురహదారి విస్తరణ పరిధిలో ఉన్న విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లను గుర్తించి,వాటిని తరలించేందుకు అవసరమైన అంచనాలను వెంటనే సిద్ధం చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. సిద్ధం చేసిన అంచనాలను మున్సిపల్ కమిషనర్‌కు అందించి తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు.విస్తరణ పనులకు అడ్డుగా ఉన్న మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్, సింగరేణి, జెన్‌కోకు సంబంధించిన నీటి పైప్‌లైన్లను గుర్తించి, వాటి మార్పునకు అవసరమైన అంచనాలను తక్షణమే సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డా బిఆర్ అంబేద్కర్, కృష్ణ కాలనీ రాజీవ్ సర్కిల్, ఓసి 2, హనుమాన్ జంక్షన్, బస్టాండ్, మంజూరు నగర్ కూడళ్లు అభివృద్ధికి ప్రణాళిక తయారు చేయాలని స్పష్టం చేశారు.భూపాలపల్లి పట్టణాన్ని సుందరమైన నగరంగా తీర్చిదిద్దేందుకు చేపట్టినఅభివృద్ధి పనుల్లో జాప్యం చేయొద్దని పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంజూరైన పనులకు టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభించాలని తెలిపారు. శాఖల మధ్య సమన్వయ లోపం వల్ల పనుల్లో జాప్యం జరగకూడదని, అవసరమైన సాంకేతిక అనుమతులు, అంచనాలు, వర్క్ స్లిప్పులు తదితర ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రభుత్వం కేటాయించిన ప్రత్యేక నిధులను సమర్థంగా వినియోగించి భూపాలపల్లి పట్టణ రూపురేఖలు మారేలా సమగ్ర అభివృద్ధి చేపట్టాలని కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు.లిఎస్పి సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ"ట్రాఫిక్ సిగ్నల్స్ పునర్వ్యవస్థీకరణరహదారుల విస్తరణకు అనుగుణంగా పట్టణంలోని ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించేందుకు పోలీస్, మున్సిపల్ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన అంచనాలు రూపొందించాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నిర్వహణకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అటవీ అధికారి కిష్టా గౌడ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్,కమిషనర్ ఉదయ్ కుమార్, సింగరేణి జీఎం రాజేశ్వర రెడ్డి, విద్యుత్తు, పీఆర్, ప్రజారోగ్య, జాతీయ రహదారులు, ఆర్ అండ్ బి, మిషన్ భగీరథ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ జనగణనలో బీసీలకు ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయాలి

### కేంద్రంపై ఒత్తిడికి జాతీయ స్థాయి ఉద్యమం చేపట్టాలి -మంత్రి పొన్నం ప్రభాకర్‌కు జాతీయ బీసీ దళ్ వినతి

**మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి ెప్టెంబర్ 19**

హైదరాబాద్ జాతీయ జనగణనలో బీసీ/ఓబీసీల కోసం ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేసి, కులాల వారీగా సమగ్ర వివరాలు సేకరించాలని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు, బీసీ రిజర్వేషన్ సాధన సమన్వయ జేఏసీ చైర్మన్ దుండ్ర కుమారస్వామి డిమాండ్ చేశారు. శనివారం ఆయన తెలంగాణ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా దుండ్ర కుమారస్వామి మాట్లాడుతూ... జాతీయ జనగణనలో బీసీలను చేర్చాలని కోరుతూ తెలంగాణ అసెంబ్లీ తీర్మానం చేయడం హర్షణీయమన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి దేశవ్యాప్తంగా ఉన్న బీసీ సంఘాలు, సామాజిక సంస్థలు, ప్రజాప్రతినిధులు, అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని జాతీయ స్థాయిలో మహా ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.రాబోయే జాతీయ జనగణనలో బీసీ/ఓబీసీలకు ప్రత్యేక కేటగిరీని చేర్చడం ద్వారా వారి సామాజిక, ఆర్థిక, విద్యా స్థితిగతులపై స్పష్టమైన గణాంకాలు వెలుగులోకి వస్తాయని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించిన బీసీ కులాల జాబితాల ఆధారంగానే ఈ వివరాలను నమోదు చేయాలని కోరారు.బీసీ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి, అన్ని పక్షాలను ఒకే తాటిపైకి తీసుకురావాలని ఆయన సూచించారు. తెలంగాణలో నిర్వహించిన సమగ్ర కుల సర్వే అనుభవాలను పరిగణనలోకి తీసుకొని, శాస్త్రీయ పద్ధతిలో ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలన్నారు. 2011 నాటి సామాజిక, ఆర్థిక కుల గణనలో తలెత్తిన సాంకేతిక లోపాలు పునరావృతం కాకుండా



కేంద్రం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని గుర్తుచేశారు. విద్య, ఉపాధి, సంక్షేమ పథకాలు, సామాజిక న్యాయం చేకూరాలంటే బీసీల కచ్చితమైన లెక్కలు తప్పనిసరని, హక్కుల సాధన కోసం ప్రజాస్వామ్యబద్ధమైన ఉద్యమాలకు అందరూ కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# బాయ్ బాయ్ గణేశా.. మళ్లీ రావయ్యా!

### - గణేష్ బస్తీలో ఘనంగా గణనాథుడి నిమజ్జన ఊరేగింప



**మణుగూరు సెప్టెంబర్ 19 (మీడియా టుడే):**

మణుగూరు మండలం మేదర్‌బస్తీలోని గణేష్ బస్తీలో గణనాథుని నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ముగిశాయి. ఐదు రోజుల పాటు ప్రత్యేక పూజలు, వివిధ కార్యక్రమాలతో ఉత్సవాలను నిర్వహించారు. శనివారం గణేశుడి నిమజ్జనాన్ని పురస్కరించుకుని ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. గణనాథుడి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి భక్తుల కోలాహలం మధ్య నిమజ్జనానికి తరలించారు. డప్పుల మోతలు, భక్తిగీతాలు, యువత నృత్యాలతో ఊరేగింపు సందడిగా సాగింది. భక్తులు గణపతి బప్పా మోరియా అంటూ నినాదాలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. గణేష్ బస్తీలో పండుగ వా తావరణం నెలకొంది. ఐదు రోజుల పాటు గణనాథుడికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిం చేందుకు కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేశారు. నిమజ్జన ఊరేగింపులో కమిటీ సభ్యులు కురిమిల్ల శ్రీను, ఉపేందర్, దేనికైనా శ్రీను పాల్గొన్నారు. అలాగే కందిమల్ల సతీష్, కందిమల్ల మొరేష్‌రావు, తుంగల రాము తదితరులు పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో కొనసాగింది. దీంతో గణేష్ బస్తీలో ఐదు రోజుల గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి.

# శ్రీనగర్‌లో ఘనంగా పోషణ్ మాసం కార్యక్రమం

**పోషకాహార లోప నివారణకు అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి**

**చిన్నారుల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి - పోషకాహారంపై తల్లులకు అవగాహన కల్పించిన అధికారులు**

**చిన్న పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమంలో పాల్గొన్నా సర్పంచ్ మల్లేశం**

**(మీడియా టుడే) జేడీ మల్లంపల్లి, సెప్టెంబర్ 19:** పోషణ్ మాసం సందర్భంగా శనివారం శ్రీనగర్ గ్రామపంచాయతీ అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.జిల్లా సంక్షేమ అధికారి ప్రేమలత,సీడీపీఓ శిరీష,సూపర్‌వైజర్ కమరున్నీసా,సర్పంచ్ ఆకుల మల్లేష్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మల్లేష్ మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తల్లిపాలు,పౌష్టికాహారం ఎంతో ముఖ్యమని అన్నారు.తల్లిదండ్రులు చిన్నారులకు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడంతోపాటు వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.జిల్లా సంక్షేమ అధికారి ప్రేమలత మాట్లాడుతూ చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిల్లల తల్లులకు సూచించారు. అనంతరం చిన్న పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం



నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం స్వాతి, అంగన్వాడీ టీచర్ ఉమారాణి, ఆశా వర్కర్ జ్యోతి, ఉపసర్పంచ్ అరుణ, వార్డు సభ్యురాలు సంధ్య, చిన్నారులు, వారి తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి

**భూపాలపల్లి మీడియా టుడే సెప్టెంబర్ 19:**

భూపాలపల్లి పట్టణంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో వరంగల్ మాజీ జడ్పీ చైర్‌పర్సన్, భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గణనాథుడికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి, ప్రజలందరికీ సుఖసం తోషాలు ,ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తూ, భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నప్రసాదవిత రణకార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గణేష్ ఉత్సవాలు భక్తి, ఆధ్యాత్మికతతో పాటు ప్రజల మధ్య ఐక్యత,సోదరభావాన్నింపొందించే లానిర్వహిం



చుకోవాలన్నారు.ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు భక్తిశ్రద్ధలతో పూజ మరియు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించడాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళా.. కోదాడకు పోటెత్తిన యువత

తొలి రెండు గంటల్లోనే 700 మందికి ఉద్యోగాలు.

సూర్యాపేట, నల్లగొండ సహా ఐదు జిల్లాల నుంచి భారీగా తరలివచ్చిన యువత.

ఐటీ, ఫార్మా, తయారీ, విమానయానం, వైద్యం, బ్యాంకింగ్ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు.

యువతకు ఉద్యోగ అవకాశాలను ఇంటి ముంగిటకు తీసుకురావడమే లక్ష్యం: మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి.



**సూర్యాపేట బ్యూరో, సెప్టెంబర్ 19 (మీడియా టుడే):**
అన్ని దారులూ కోదాడ వైపే అన్నట్లుగా శనివారం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు వేలాది మంది యువత తరలివచ్చారు. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల నుంచి భారీ సంఖ్యలో ఉద్యోగార్థులు రావడంతో కోదాడ పట్టణం కిక్కిరిసిపోయింది. వివిధ రంగాలకు చెందిన సుమారు 350 కంపెనీలు పాల్గొన్న ఈ భారీ నియామక కార్యక్రమంలో మొత్తం 32 వేల మందికి పైగా యువత నమోదు చేసుకోగా, 5,620 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు షార్ట్‌లిస్ట్ అయ్యారు. వీరిలో 3,500 మందికి పైగా ఉద్యోగాలు పొందే అవకాశం ఉన్నట్లు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు.జాబ్ మేళాకు ముందుగానే 22 వేల మందికి పైగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోగా, కార్యక్రమ ప్రాంగణంలో మరో 10 వేల మందికి పైగా పేర్లు నమోదు చేసుకున్నారు. దీంతో మొత్తం రిజిస్ట్రేషన్ల సంఖ్య 32 వేలు దాటింది. గ్రామీణ ప్రాంతంలో ఇంత భారీ స్థాయిలో నిర్వహించిన నియామక కార్యక్రమాల్లో కోదాడ మెగా జాబ్ మేళా ప్రత్యేక గుర్తింపు పొందింది.జాబ్ మేళా ప్రారంభమైన తొలి రెండు గంటల్లోనే 700 మందికి పైగా యువత ఉద్యోగాలు సాధించారు. ఇంటర్వ్యూలు, స్క్రీనింగ్ పరీక్షలు పూర్తయిన వెంటనే పలువురు అభ్యర్థులకు కంపెనీల ప్రతినిధులు నియామక పత్రాలు అందజేశారు. రోజంతా ఎంపిక, షార్ట్‌లిస్టింగ్ ప్రక్రియ కొనసాగడంతో మరింత మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు.సమాచార సాంకేతికత, ఫార్మా, తయారీ, విమానయానం, మౌలిక సదుపాయాలు, వైద్యం, బ్యాంకింగ్, రిటైల్ తదితర రంగాలకు చెందిన సుమారు 350 కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొన్నాయి. ఫాక్స్‌కాన్, ఎల్అండ్‌టీ, ఎంఐఏఎల్, మహీంద్రా, టాటా, అరవింద్, ఎంఎస్ఎన్, మెట్రో, గూగుల్, ఇండిగో, అపోలో, మెడ్‌ప్లస్‌తో పాటు పలు ప్రముఖ, వర్ధమాన సంస్థలు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ముందుకొచ్చాయి.ఉద్యోగార్థులు తమ అర్హతలకు అనుగుణంగా కంపెనీలను సులభంగా గుర్తించేందుకు జాబ్ మేళా ప్రాంగణంలోని స్టాళ్లతో పాటు అధికారిక వెబ్‌సైట్‌లోనూ పాల్గొన్న కంపెనీల లోగోలను ప్రదర్శించారు. అభ్యర్థులు ఒకే వేదికపై పలు కంపెనీల ఉద్యోగ అవకాశాలను పరిశీలించుకునేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎల్అండ్‌టీ సంస్థ 40 మంది యువకులను ఎంపిక చేసి, సగటున నెలకు రూ.21 వేల వేతనం అందించనున్నట్లు తెలిపింది. ఇతర కంపెనీల ప్రతినిధులు కూడా సాంకేతిక, సాంకేతికేతర ఉద్యోగాల కోసం రోజంతా ఇంటర్వ్యూలు నిర్వహించారు.విమానయానం, అనుబంధ సేవల్లో ఉద్యోగాలు కోరుకునే యువత ఉపాధి సామర్థ్యాన్ని పెంచేందుకు ఈ ప్రాంతంలో పెద్దఎత్తున నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఇండిగో సంస్థ ప్రతినిధులు సూచించారు.తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, కోదాడ ఎమ్మెల్యే ఎన్.పద్మావతిరెడ్డి జాబ్ మేళాను సందర్శించారు. కంపెనీల ప్రతినిధులు, ఉద్యోగార్థులు, ఎంపికైన అభ్యర్థులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఉద్యోగాలు సాధించిన యువతకు నియామక పత్రాలు అందజేసి అభినందించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల యువతకు వారి సొంత ప్రాంతాలకు దగ్గరలోనే ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ముందుకొచ్చిన కంపెనీలను ప్రశంసించారు.మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ, మెగా జాబ్ మేళాకు లభించిన అపూర్వ స్పందన తెలంగాణ గ్రామీణ యువత ఆకాంక్షలకు, వారిలోని అపారమైన సామర్థ్యానికి నిదర్శనమన్నారు. అర్హత కలిగిన ఉద్యోగార్థులు, ప్రముఖ కంపెనీల మధ్య ఉన్న దూరాన్ని తగ్గించి, ఉద్యోగ అవకాశాలను యువత ఇంటి ముంగిటకే తీసుకురావాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ఉదయం నుంచే జాబ్ మేళా ప్రాంగణం యువతతో కిక్కిరిసిపోయింది. అభ్యర్థులు తమ అర్హతలకు అనుగుణమైన కంపెనీల స్టాళ్లను సందర్శిస్తూ స్క్రీనింగ్ పరీక్షలు, సాంకేతిక పరీక్షలు, వ్యక్తిగత ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. వివిధ రంగాలకు సంబంధించిన ఎంపిక, షార్ట్‌లిస్టింగ్ ప్రక్రియ రోజంతా కొనసాగింది. కంపెనీలు ధ్రువీకరణ ప్రక్రియను పూర్తి చేసిన అనంతరం ఉద్యోగాలు పొందే అభ్యర్థుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు.

## సూర్యాపేట బంద్‌కు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు.



**సూర్యాపేట, సెప్టెంబర్ 19 (మీడియా టుడే):**
సూర్యాపేట పట్టణంలో శుక్రవారం నిర్వహించిన బంద్‌కు పూర్తిస్థాయిలో సహకరించిన అన్ని వర్గాల ప్రజలకు బుల్లెట్ ట్రైన్ సాధన సమితి జేఏసీ ధన్యవాదాలు తెలిపింది. శనివారం సుధా బ్యాంక్ ఆడిటోరియంలో నిర్వహించిన సమావేశంలో జేఏసీ నాయకులు మాట్లాడుతూ, ఎండలను సైతం లెక్కచేయకుండా పెద్ద ఎత్తున ప్రజలు బంద్‌లో పాల్గొని తమ మద్దతు తెలిపారని అన్నారు.బంద్‌కు సహకరించిన వర్తక, వ్యాపార వర్గాలు, హోటళ్ల యజమానులు, మెకానిక్‌లు, న్యాయవాదులు, పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయ సంఘాలు, బీసీ సంఘాలు, వివిధ ప్రజా సంఘాలకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. బ్యాంకులు, కార్పొరేట్ సంస్థలు, షాపింగ్ మాల్స్ సైతం స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొనడం సూర్యాపేట ప్రజల ఐక్యతకు నిదర్శనమన్నారు.సూర్యాపేట ప్రజల ఐకమత్యాన్ని బంద్ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేశామని నాయకులు పేర్కొన్నారు. సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్ ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌కు ప్రజల నుంచి ఉన్న మద్దతును ఈ బంద్ స్పష్టం చేసిందన్నారు. బుల్లెట్ ట్రైన్ సాధన ఉద్యమంలో సూర్యాపేట బంద్ ఒక కీలకమైన సంఘటనగా నిలిచిందని తెలిపారు.బుల్లెట్ ట్రైన్ సాధన కోసం అన్ని వర్గాల ప్రజలు ఇదే ఐక్యతను కొనసాగించాలని నాయకులు పిలుపునిచ్చారు. ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ సాధించే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో వివిధ పార్టీల నాయకులు పెద్దిరెడ్డి రాజా, నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మల్లు, నాగార్జునరెడ్డి, నెమ్మది వెంకటేశ్వర్లు, బూర వెంకటేశ్వర్లు, మందాడి డేవిడ్, కొత్తపల్లి శివకుమార్, చల్లమల్ల నరసింహ, సలిగంటి వీరేంద్ర, ఎల్గూరి రామ్మూర్తి, కర్నాటి కిషన్, పెద్దిరెడ్డి గణేష్, బుల్లెట్ ట్రైన్ సాధన సమితి కన్వీనర్ ఆరుట్ల జానకిరామిరెడ్డి, భూపతి రాములు తదితరులు పాల్గొన్నారు.

# దేశం లోనే కోదాడ జాబ్ మేళా అతి పెద్ద జాబ్ మేళా

తెలంగాణలో రైతులు భూములు అమ్ముకొని పిల్లల్ని చదివించారు....

మట్టిలో మాణిక్యాల కు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికే ఎంతో కష్టపడి జాబ్ మేళా నిర్వహించాం...

దేశంలోనే పేరుగాంచిన 350 కంపెనీలు జాబ్ మేళ లో వచ్చాయి...-30 వేల పైచిలుకు నిరుద్యోగులు జాబ్ మేళాకు తరలివచ్చారు...

తెలంగాణలో మళ్లీ కాంగ్రెస్ - ప్రభుత్వమే వచ్చి తీరుతుంది....

కోదాడ హుజూర్నగర్ నియోజక వర్గాల ప్రజలే మా కుటుంబ సభ్యులు... జాబ్ మేళాలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి...



**కోదాడ, సెప్టెంబర్ 19 (మీడియా టుడే)–:**
కోదాడలో నిర్వహించిన జాబ్ మేళా దేశంలోనే అతిపెద్ద జాబ్ మేళాగా నిలిచిందని రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. తెలంగాణలో రైతులు తమ భూములను అమ్ముకుని తమ పిల్లలను చదివించారని, వారి కష్టానికి తగిన ఫలితం దక్కేలా మట్టిలో మాణిక్యాలుగా ఉన్న యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఎంతో కష్టపడి ఈ జాబ్ మేళాను నిర్వహించామని తెలిపారు.కోదాడ పట్టణంలో శనివారం ఎమ్మెల్యే, జాబ్ మేళా ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ పద్మావతి రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శాసన మండలి స్పీకర్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, అనిల్ కుమార్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ నరసింహ తదితరులతో కలిసి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. దేశంలోనే పేరుగాంచిన 350 కంపెనీలు జాబ్ మేళాకు తరలివచ్చాయని, 30 వేల మందికి పైగా నిరుద్యోగ యువత హాజరై ఉద్యోగాల కోసం తమ అర్హతలను నమోదు చేసుకున్నారని పేర్కొన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల ప్రజలే తమ కుటుంబ సభ్యులని పేర్కొన్నారు. గత 34 ఏళ్ళు గా 6సార్లు ఎమ్మెల్యే గా, రెండు సార్లు మంత్రి గా,2 సార్లు ఎంపీగా ప్రజా సేవా లో ప్రజల ఆదరాభిమానాలు పొందు తున్నఅన్నారు. ప్రస్తుతం జాబ్ మేళా లో కొందరికి ఆర్డర్లు ఇస్తున్నామని, మరి కొంత మందికి కంపెనీ లు తమ సంస్థల్లో పూర్తి స్థాయిలో ఇంటర్వ్యూలు చేసి ఉద్యోగాలు ఇస్తాయనీ, ఎవరికి ఏ సమస్య ఉన్న తన కార్యాలయం లో సంప్రదించాలన్నారు.

**నిరుద్యోగ యువత జీవితాల్లో కొత్త అధ్యాయానికి కోదాడ జాబ్ మేళా నాంది.**

**ప్రజా ప్రభుత్వం 60 వేల ఉద్యోగాలు కల్పించింది... గడ్డం ప్రసాద్...**

కోదాడలో నిర్వహించిన మెగా జాబ్ మేళా నిరుద్యోగ యువత జీవితాల్లో కొత్త అధ్యాయానికి నాంది పలికిందని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ అన్నారు. యువతకు విద్యతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారి భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు సుమారు 60 వేల ఉద్యోగాలు కల్పించిందని పేర్కొన్నారు. నిరుద్యోగ యువతకు ప్రైవేటు రంగంలోనూ విస్తృత అవకాశాలు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో కోదాడలో కనీవినీ ఎరుగని రీతిలో జాబ్ మేళా నిర్వహించడం అభినందనీయమన్నారు. భారీ సంఖ్యలో కంపెనీలు, ఉద్యోగ అవకాశాలను ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా యువతకు నేరుగా ఉద్యోగావకాశాలు పొందే అవకాశం కల్పించారని తెలిపారు. రాజ్యాంగం కల్పించిన విద్య, ఉపాధి హక్కులను సమర్థవంతంగా అమలు చేయడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని గడ్డం ప్రసాద్ స్పష్టం చేశారు. యువత తమ విద్యార్హతలు, నైపుణ్యాలను మెరుగుపరచుకుని అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**కోదాడ హుజూర్‌నగర్ నియోజకవర్గాల అభివృద్ధికి నిరంతర కృషీవలురు ఉత్తమ్ పద్మావతి దంపతులు...**

నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని తపన ఆ దంపతుల్లో ఉంది....

ఉమ్మడి నల్గొండ జిల్లాలో రూ.10 వేల కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్, రోడ్ల అభివృద్ధికి మంత్రి ఉత్తమ్ కృషి... శాసన మండలి చైర్మన్ స్పీకర్ గుత్తా కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల అభివృద్ధికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి దంపతులు నిరంతరం కృషి చేస్తున్నారని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గాల ప్రజల సమస్యలను పరిష్కరించడంతో పాటు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే తపన ఉత్తమ్,పద్మావతి దంపతుల్లో ఉందన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కోదాడలో భారీ స్థాయిలో జాబ్‌మేళా నిర్వహించడంఅభినందనీయమని పేర్కొన్నారు.ఉమ్మడి నల్గొండ జిల్లాలో సాగునీటి రంగంతో పాటు రహదారుల అభివృద్ధికి సుమారు రూ.10 వేల కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కృషి చేస్తున్నారని గుత్తా సుఖేందర్‌రెడ్డి తెలిపారు. ముఖ్యంగా రైతుల పంటలను కాపాడేందుకు సాగునీటి వనరుల అభివృద్ధిపై మంత్రి నిరంతరం దృష్టి సారిస్తున్నారని అన్నారు. రైతుల ప్రయోజనాల కోసం 24 గంటలు శ్రమించే వ్యక్తిగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపనిచేస్తున్నారని ొనియాడారు. పౌరసరఫరాల శాఖ మంత్రిగా గత మూడేళ్లుగా రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకున్నారని గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. రైతులకు పంటకు గిట్టుబాటు ధర, ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు లేకుండా చూడటంతో పాటు రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రైతుల సమగ్ర అభివృద్ధే తమ అందరి లక్ష్యమని స్పష్టం చేశారు. రైతు సంక్షేమం, సాగునీటి సదుపాయాల కల్పన, రహదారుల అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాల్లో ప్రభుత్వం ముందుకు సాగుతోందని గుత్తా సుఖేందర్‌రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు మార్కెట్ కమిటీ చైర్మన్ కోదాడ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లీశ్వరి , టీ పీసీసీ కార్యదర్శి సి.హెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి బీసీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీకాంత్, ఏఐసీసీ సభ్యులు సర్వోత్తమ్ రెడ్డి , సూర్యాపేట డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న నల్లగొండ డిసిసి అధ్యక్షులు వెంకటేశ్వర్లు, కైలాష్, టూరిజం మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, కోదాడ జాబ్ మేళాలో వివిధ విభాగాల్లో బాధ్యతలు తీసుకున్న నాయకులు కేఎల్ఎం ప్రసాద్ బషీర్, ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, కోదాడ మున్సిపల్ కౌన్సిలర్లు, ఫ్లోర్ లీడర్ , కందుల కోటేశ్వరరావు, గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఆర్డీఓ సూర్య నారాయణ, రెవిన్యూ, పోలీస్, హెల్త్, పంచాయతీ రాజ్ సిబ్బంది, సర్పంచ్ లు వార్డు సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ, మండల శాఖ ల, మహిళా సంఘాల నాయకులు ఉన్నారు.

# యువత జీవితాల్లో కొత్త అధ్యాయానికి కోదాడ జాబ్ మేళా నాంది

కోదాడలో మెగా జాబ్ మేళా. - రైతులు భూములు అమ్ముకుని పిల్లలను చదివించారు.

వారి కష్టానికి తగిన ఫలితం అందించాలన్నదే లక్ష్యం. - 350 కంపెనీలు.. 30 వేల మందికి పైగా నిరుద్యోగుల హాజరు.

ప్రజా ప్రభుత్వం 60 వేల ఉద్యోగాలు కల్పించింది: గడ్డం ప్రసాద్ - ఉత్తమ్--పద్మావతి దంపతుల కృషి అభినందనీయం: గుత్తా సుఖేందర్‌రెడ్డి

ఉమ్మడి నల్గొండలో రూ.10 వేల కోట్లతో అభివృద్ధి పనులకు కృషి: ఉత్తం కుమార్ రెడ్డి.



**సూర్యాపేట బ్యూరో, సెప్టెంబర్ 19 (మీడియా టుడే):**
కోదాడలో నిర్వహించిన మెగా జాబ్ మేళా దేశంలోనే అతిపెద్ద జాబ్ మేళాగా నిలిచిందని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో రైతులు తమ భూములను అమ్ముకుని తమ పిల్లలను చదివించారని, వారి కష్టానికి తగిన ఫలితం అందించాలనే ఉద్దేశంతో మట్టిలో మాణిక్యాలుగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఎంతో కష్టపడి ఈ జాబ్ మేళాను నిర్వహించామని తెలిపారు.కోదాడ పట్టణంలో శనివారం ఎమ్మెల్యే, జాబ్ మేళా ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ పద్మావతి రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, అనిల్‌కుమార్, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ నరసింహ తదితరులతో కలిసి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు.దేశంలోనే పేరుగాంచిన 350 కంపెనీలు ఈ జాబ్ మేళాకు తరలివచ్చాయని, 30 వేల మందికి పైగా నిరుద్యోగ యువత జాబ్ మేళాకు హాజరై వివిధ కంపెనీల్లో ఉద్యోగాల కోసం తమ అర్హతలను నమోదు చేసుకున్నారని మంత్రి తెలిపారు. కొందరు అభ్యర్థులకు జాబ్ మేళాలోనే ఉద్యోగ నియామక పత్రాలు అందిస్తున్నామని, మరికొందరికి ఆయా కంపెనీలు పూర్తి స్థాయిలో ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలు కల్పిస్తాయని చెప్పారు. ఉద్యోగాలకు ఎంపికయ్యే విషయంలో లేదా ఇతర సమస్యలు ఎదురైతే తన కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితులను మెరుగుపర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల ప్రజలే తమ కుటుంబ సభ్యులని పేర్కొన్నారు. గత 34 ఏళ్లుగా ఆరు సార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు మంత్రిగా, రెండు సార్లు ఎంపీగా ప్రజా సేవలో ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్నానని తెలిపారు.తెలంగాణలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు.

**నిరుద్యోగ యువత జీవితాల్లో కొత్త అధ్యాయానికి నాంది :**

కోదాడలో నిర్వహించిన మెగా జాబ్ మేళా నిరుద్యోగ యువత జీవితాల్లో కొత్త అధ్యాయానికి నాంది పలికిందని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు.యువతకు విద్యతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారి భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు సుమారు 60 వేల ఉద్యోగాలు కల్పించిందని తెలిపారు. నిరుద్యోగ యువతకు ప్రైవేటు రంగంలోనూ విస్తృత అవకాశాలు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో కోదాడలో కనీవినీ ఎరుగని రీతిలో జాబ్ మేళా నిర్వహించడం అభినందనీయమన్నారు.భారీ సంఖ్యలో కంపెనీలు, ఉద్యోగ అవకాశాలను ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా యువతకు నేరుగా ఉద్యోగ అవకాశాలు పొందే అవకాశం కల్పించారని అన్నారు. రాజ్యాంగం కల్పించిన విద్య, ఉపాధి హక్కులను సమర్థవంతంగా అమలు చేయడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. యువత తమ విద్యార్హతలు, నైపుణ్యాలను మరింత మెరుగుపరుచుకుని అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**కోదాడ, హుజూర్‌నగర్ అభివృద్ధికి ఉత్తమ్--పద్మావతి దంపతుల కృషి**

కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల అభివృద్ధికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి దంపతులు నిరంతరం కృషి చేస్తున్నారని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గాల ప్రజల సమస్యలను పరిష్కరించడంతో పాటు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే తపన ఉత్తమ్, పద్మావతి దంపతుల్లో ఉందన్నారు.యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కోదాడలో భారీ స్థాయిలో జాబ్ మేళా నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో సాగునీటి రంగంతో పాటు రహదారుల అభివృద్ధికి సుమారు రూ.10 వేల కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు.ముఖ్యంగా రైతుల పంటలను కాపాడేందుకు సాగునీటి వనరుల అభివృద్ధిపై మంత్రి నిరంతరం దృష్టి సారిస్తున్నారని గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. రైతుల ప్రయోజనాల కోసం 24 గంటలు శ్రమించే వ్యక్తిగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పనిచేస్తున్నారని కొనియాడారు.పౌరసరఫరాల శాఖ మంత్రిగా గత మూడేళ్లుగా రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకున్నారని తెలిపారు. రైతులకు పంటకు గిట్టుబాటు ధర కల్పించడం, ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు లేకుండా చూడటంతో పాటు రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రైతుల సమగ్ర అభివృద్ధే తమ అందరి లక్ష్యమని స్పష్టం చేశారు.రైతు సంక్షేమం, సాగునీటి సదుపాయాల కల్పన, రహదారుల అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాల్లో ప్రభుత్వం ముందుకు సాగుతోందని గుత్తా సుఖేందర్‌రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం, మార్కెట్ కమిటీ చైర్మన్, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లీశ్వరి, టీపీసీసీ కార్యదర్శి సీహెచ్ లక్ష్మీనారాయణరెడ్డి, బీసీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీకాంత్, ఏఐసీసీ సభ్యులు సర్వోత్తమ్‌రెడ్డి, సూర్యాపేట డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న, నల్లగొండ డీసీసీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, టూరిజం మాజీ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి, కోదాడ జాబ్ మేళాలో వివిధ విభాగాల్లో బాధ్యతలు నిర్వహించిన కేఎల్ఎం ప్రసాద్, బషీర్, ఓరుగంటి శ్రీనివాస్‌రెడ్డి, కోదాడ మున్సిపల్ కౌన్సిలర్లు, ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు, గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఆర్డీఓ సూర్యనారాయణ, రెవెన్యూ, పోలీస్, హెల్త్, పంచాయతీరాజ్ శాఖల సిబ్బంది, సర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ, మండల శాఖల నాయకులు, మహిళా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అస్మిత ఖేల్ ఇండియా రగ్బీ టోర్నీ ఘనంగా ప్రారంభం

## కోచుల కొరతతో క్రీడలు వెనుకంజ




**నిజామాబాదు సెప్టెంబర్ 19 (మీడియా టుడే ప్రతినిధి):**

జిల్లాలో క్రీడల పరిస్థితి దయనీయంగా తయారైందని కూర్చున్న కొరతతో క్రీడలు కూనారిలుతున్నాయని జిల్లా ఒలింపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నరసయ్య ఉద్ఘాటించారు శనివారం జిల్లా కేంద్రంలోని గిర్రాజ్ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి అస్మిత రద్దీ సిటీ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. జిల్లాలో క్రీడల ప్రగతికి క్రీడా సంఘాలు తమ వంతు తోడ్పాటును అందిస్తున్నాయని చెప్పారు. సౌకర్యాల లేని మధ్య క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయికి ఎదిగి తమ సత్తాను చాటుతున్నారని చెప్పారు. అర్జున అవార్డు సైతం జిల్లాకు దక్కె అన్నారు. క్రీడా సంఘాలు వ్యాయామ ఉపాధ్యాయులు తమ నిరంతర శ్రమ శిక్షణ తో క్రీడాకారులను తయారు చేస్తున్నారని కితాభించారు ప్రభుత్వాలు క్రీడలకు చేయూతని వ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు క్రీడా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వాలు కృషిచేస్తేనే క్రీడలు క్రీడాకారులు ఎదుగుతారని చెప్పారు. జిల్లాలో క్రీడా దాతల సహకారంతో టోరీల నిర్వహణ కొనసాగించడం జరుగుతుందని వివరించారు. జిల్లా రఘువీ అసోసియేషన్ పోషకులు డాక్టర్ మారయ్య గౌడ్ మాట్లాడుతూ క్రీడల్లో అందరూ భాగస్వామ్యం కావాలని మానసిక ఉల్లాసానికి శారీరయానికి దోహదపడతాయని చెప్పారు. క్రమశిక్షణకు మారుపేరుగా క్రీడలు నిలుస్తాయని చెప్పారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా రద్దీ అసోసియేషన్ అధ్యక్షులు రేంజర్ల నరేష్ మాట్లాడుతూ లబ్బి క్రీడను జిల్లాకు పరిచయం చేసి ఈ క్రీడను అందరికీ చేరువ చేసే దిశలో జిల్లా సంఘం కృషి చేస్తుందని గుర్తు చేశారు. ఒక కొత్త పీడను జిల్లాకు పరిచయం చేసిన ఘనత దక్కిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం క్రీడల ఉన్నతికి బాట వేసి దిశలో అస్మిత కిలో ఇండియా కార్యక్రమాన్ని చేపట్టి 31 గిటాంశాల్లో ఆటలను క్షేత్రస్థాయి నుంచి నిర్వహిస్తుందని గుర్తు చేశారు అమ్మాయిలను ఆటల్లో ప్రోత్సహించాలన్న సంకల్పం కు ఈ క్రీడలు మరింత ఊతమిస్తున్నాయని చెప్పారు. ఆటలు పాఠశాల స్థాయికి పరిమితమవుతున్నాయని కళాశాల స్థాయి యూనివర్సిటీ స్థాయిలో మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రాథమిక ఉన్నత స్థాయి నుంచి యూనివర్సిటీ స్థాయి వరకు వ్యాయామ ఉపాధ్యాయులను నియమించి ఆటలను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉందని ఉద్ఘాటించారు. గ్లాస్ కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులకు ఎదుగుదలకు తూర్పాట్లు అందిస్తాయని ధైర్యసాహసాలను నేర్పిస్తాయని చెప్పారు నిరంతరం శ్రమిస్తేనే విజయాలు సొంతమవుతాయని పేర్కొన్నారు కార్యక్రమంలో జిల్లా రబ్బీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పల్లిపాడు అబ్బయ్య మాట్లాడుతూ లబ్బి ఆటను జిల్లాలు పరిచయం చేసి నేడు ఈ టోర్నీలో 31 జట్లు పోటీపడే స్థాయికి ఆటను తీసుకురావడం జరిగింది అని చెప్పారు అందరి సహకారంతో భవిష్యత్తులోనూ మరిన్ని క్రీడా పోటీలను నిర్వహించేందుకు సంఘం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు కార్యక్రమంలో గిర్రాజ్ కళాశాల వ్యాయామ అధ్యాపకురాలు ప్రొఫెసర్ డాక్టర్ బాలమణి, రెడ్మీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు స్వామి యాదవ్, శ్రీకాంత్ లతోపాటు జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవీందర్, జిల్లా పిడి పిటిల అసోసియేషన్ అధ్యక్షులు నాంచార శ్రీనివాస్, కార్యదర్శి రంగు కృష్ణంరాజు గౌడ్ పలువురు టిడిపి ఇట్లు పాల్గొన్నారు. అనంతరం అతిథులు క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు

# వినాయక నిమజ్జనోత్సవానికి విస్తృత ఏర్పాట్లు

### శోభాయాత్ర మార్గాన్ని పరిశీలించిన కలెక్టర్, సీపీ

### ప్రమాదాలకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు చేపట్టాలని అధికారులకు ఆదేశం

**నిజామాబాదు సెప్టెంబర్ 19 (మీడియా టుడే ప్రతినిధి):**

: ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ గణేష్ నిమజ్జనోత్సవం జరుపుకోవాలని కలెక్టర్ భవేష్ మిశ్రా సూచించారు. పోలీస్ కమిషనర్ పి.సాయిచైతన్య, ఇతర అధికారులతో కలిసి ప్రత్యేక బస్సులో కలెక్టర్ శనివారం గణేష్ శోభాయాత్ర కొనసాగే మార్గాలను పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని దుబ్బ ప్రాంతం నుండి శోభాయాత్ర ప్రారంభం కానుండగా, భారీ విగ్రహాలను నిమజ్జనం చేసే యంచ శివారులోని గోదావరి బ్రిడ్జి వరకు గల మార్గాన్ని, నందిపేట మండలం ఉమ్మెడ గోదావరి పరీవాహక ప్రాంతాన్ని, ఆర్మూర్ లోని గుండ్ల చెరువును కలెక్టర్, సీ.పీ నిశితంగా పరిశీలన జరిపారు. అక్కడక్కడా గుంతలు పడిన రోడ్లను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయించాలని పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. శోభాయాత్రకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా రోడ్లకు ఇరువైపులా అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని, తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను పైకి భిగించాలని సూచించారు. జానకంపేట్ రైల్వే క్రాసింగ్ మీదుగా ఎనిమిది అడుగులకు పైబడి ఎత్తు కలిగిన విగ్రహాలను తరలించే వీలు లేకపోవడంతో ప్రత్యామ్నాయ మార్గంగా నందిపేట మండలంలోని ఉమ్మెడ గోదావరి బ్రిడ్జి వద్ద భారీ విగ్రహాలను నిమజ్జనం చేయాలని సూచించారు. యంచ గోదావరి బ్రిడ్జి తో పాటు, ఉమ్మెడ వద్ద భారీ విగ్రహాల నిమజ్జనం కోసం సరిపడా క్రేన్లను అందుబాటులో ఉంచాలని, తగిన లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని, జనరేటర్, అంబులెన్సు, మెడికల్ క్యాంపు లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిమజ్జనోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తుగానే భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. కాగా, నిజామాబాద్ నగరంలో శోభాయాత్ర కొనసాగే దుబ్బా ప్రాంతం నుండి వినాయకుల బావి వరకు గల ప్రాంతాలను సైతం కలెక్టర్, సీ.పీలు సందర్శించారు. వినాయక బావి వద్ద సార్వజనిక్ గణేష్ మండలి ప్రతినిధులతో కలిసి నిమ్మజన ఏర్పాట్ల విషయమై కలెక్టర్, సీ.పీ సమాలోచనలు జరిపారు. వినాయక నిమజ్జన శోభాయాత్రకు అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. ప్రధానంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా, నీటిలో మునిగి గల్లంతు కావడం, రోడ్డు ప్రమాదాలకు గురి కావడం వంటి ఘటనలు ఎక్కువగా జరిగేందుకు ఆస్కారం ఉన్నందున అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. పోలీస్, ఫైర్, ఆర్ అండ్ బీ, ట్రాన్స్కో, పంచాయతీరాజ్,



ఫిషరీస్, రెవెన్యూ తదితర శాఖలన్నీ సమన్వయంతో పని చేస్తున్నాయని తెలిపారు. జానకంపేట్ రైల్వే క్రాసింగ్ వద్ద హై వోల్టేజ్ విద్యుత్ లైన్ ఉన్నందున ఎనిమిది అడుగుల కంటే ఎక్కువ ఎత్తు కలిగిన భారీ విగ్రహాలను ప్రత్యామ్నాయ మార్గం ద్వారా నిమజ్జనానికి ఉమ్మెడ గోదావరికి తరలించాలని సూచించారు. ఈ మేరకు ఉమ్మెడ వద్ద కూడా నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. పోలీసులతో సమన్వయం చేసుకుని, వారి సూచనలు పాటిస్తూ, నిర్దేశించిన మార్గం మీదుగా శోభాయాత్ర జరపాలని గణేష్ మండపాల నిర్వాహకులను కలెక్టర్ కోరారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వియా, అదనపు డీసీపీ శుభం నగ్రాలే, ట్రైనీ కలెక్టర్ సురేష్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఏసీపీలు ప్రకాష్ యాదవ్, వెంకటేశ్వర్ రెడ్డి, మస్తాన్ అలీ, మున్సిపల్, ఆర్ అండ్ బీ, అగ్నిమాపక, ఫిషరీస్, పంచాయతీరాజ్, రెవెన్యూ, రవాణా, విద్యుత్, వైద్యారోగ్య తదితర శాఖల అధికారులు ఉన్నారు.

# రైస్ మిల్లర్ల సమస్యలు పరిష్కరించాలి

### ఓటీఆర్‌కు టెస్ట్ మిల్లింగ్ నిర్వహించాలి - పది రోజులుగా సమ్మె.. తహసీల్దార్‌కు వినతి




**పిట్టల క్రాంతి కుమార్ సిద్దిపేట జిల్లా**
**హుస్నాబాద్, సెప్టెంబరు 18 :**

రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ హుస్నాబాద్, అక్కన్నపేట రైస్ మిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మిల్లర్లు పది రోజులుగా సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం హుస్నాబాద్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. ఒక క్వింటాల్ ధాన్యానికి 67 కిలోల బియ్యం రావాలనే నిబంధనను పునఃపరిశీలించి టెస్ట్ మిల్లింగ్ నిర్వహించాలని కోరారు. ఎఫ్‌సీఐ నిబంధనలను కొంత సడలించాలని, నాణ్యత ప్రమాణాలకు అనుగుణమైన ధాన్యం నాణ్యత కలిగిన ధాన్యాన్ని సరఫరా చేయాలని కోరారు. ధాన్యం నాణ్యత ఆధారంగా బియ్యం దిగుబడి నిష్పత్తిని నిర్ణయించాలని తెలిపారు. ఓటీఆర్ ను ఖరీఫ్, రబీ సీజన్లకు వేర్వేరుగా టెస్ట్ మిల్లింగ్ ఆధారంగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. క్వింటాలుకు ప్రస్తుతం ఇస్తున్న మిల్లింగ్ ఛార్జీని రూ.10 నుంచి రూ.150కు పెంచాలని, ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న ఛార్జీలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. పౌరసరఫరాల శాఖ కు సంబంధించిన పెండింగ్ మిల్లింగ్, రవాణా, డ్రయేజీ, కస్టోడియన్ ఛార్జీలు చెల్లించాలని, 25 శాతం జరిమానా, 12 శాతం వడ్డీని మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. పాత గన్నీ సంచుల ధరను రూ.11గా నిర్ణయించాలని కోరారు.రైస్ మిల్లులను వ్యవసాయ అనుబంధ పరిశ్రమలుగా గుర్తించి తక్కువ వోల్టేజీ విద్యుత్ సరఫరా కేటగిరీలో 200 హెచ్‌పీ వరకు విద్యుత్ అందించాలని కోరారు. 2022--23 రబీ టెండర్ ధాన్యానికి న్యాయమైన ధర నిర్ణయించాలని, సీఎంఆర్ ఒప్పందాన్ని మిల్లర్లకు ఆమోదయోగ్యంగా రూపొందించాలని కోరారు.రబీ ధాన్యం అధిక ఉష్ణోగ్రతలో రావడంతో హెడ్‌రైస్ దిగుబడి తగ్గుతోందని పేర్కొన్నారు. మరపట్టే సమయంలో వచ్చే సహజ నష్టాలను కొరతగా పరిగణించకుండా నిబంధనల్లో గుర్తించాలని కోరారు.గతంలో కేంద్ర ఆహార సాంకేతిక పరిశోధనా సంస్థ, మైసూరు నిర్వహించిన టెస్ట్ మిల్లింగ్ ఫలితాలను విడుదల చేసి, వాటి ఆధారంగా ఓటీఆర్ నిర్ణయించాలని కోరారు. ప్రభుత్వ ధాన్యంతో తయారయ్యే ఉడికించిన బియ్యాన్ని ఎఫ్‌సీఐకి అప్పగించేందుకు అవసరమైన నిల్వ స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ తనిఖీల సందర్భంగా మిల్లర్లతో చర్చించి సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఈ వినతిపత్రం సమర్పించిన వారిలో అసోసియేషన్ అధ్యక్షుడు తేరాల మారుతి, కార్యదర్శి గౌరిశెట్టి చందు, కోశాధికారి చందుపట్ల నాగరాజు, సభ్యులు గౌరిశెట్టి శ్రీనివాస్, నీరుమల్ల నాగరాజు, బేజుగం శ్రీనివాస్, వనపర్తి ఉదయ్, తరుణ్, వరుణ్, రాములు, శ్రావణ్ ఉన్నారు.

## వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి

**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 19:**

రాయికల్ పట్టణంలో వినాయక నిమజ్జన ఉత్సవాలు ఈనెల 23, 24, 25లలో నిర్వహించాలని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ తెలిపారు. పోలీసుల ఆదేశాల మేరకు పట్టణంలో గణేష్ నిమజ్జన ఉత్సవాలు ఈనెల 23, 24, 25లలో జరుగునని... మున్సిపల్ ఆధ్వర్యంలో అన్ని రకాల వసతులతో పాటు భారీ గణపతి విగ్రహాలను నిమజ్జనం చేయడానికి క్రేన్ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.



సూచించిన తేదీలలో మాత్రమే వసతులు సమకూర్చడం జరుగుతుందని, అటు తర్వాత కల్పించబడవని దీనిని మండపాల నిర్వహకులు గమనించాలని కోరారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా గణేష్ మండప నిర్వాహకులు నిమజ్జన కార్యక్రమాలను చేపట్టాలన్నారు.

## ఐ.డీ.ఓ.సీలో వినాయకునికి ప్రత్యేక పూజలు పాల్గొన్న కలెక్టర్, సీపీ



**నిజామాబాదు సెప్టెంబర్ 19 (మీడియా టుడే ప్రతినిధి):**

: వినాయక చవితి వేడుకల్లో భాగంగా నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ప్రాంగణం(కలెక్టరేట్)లో ప్రతిష్ఠించిన వినాయకుడికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కలెక్టర్ భవేష్ మిశ్రా, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్ వి.భుజంగరావు గణనాథుడిని దర్శించుకుని అన్న ప్రసాద వితరణలో పాల్గొన్నారు. ట్రేసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణ్ రెడ్డి అన్న ప్రసాద వితరణ గావించగా, డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీఎం ప్రవీణ్ సహకారం అందించారు. ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, అదనపు డీసీపీ శుభం నగ్రాలే, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ బాలరాజు, సూపరింటెండెంట్ శ్రీనివాస్, ప్రశాంత్, భాస్కర్, అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నూకల రంగారావు.

**పాల్వంచ, సెప్టెంబర్ 19(మీడియా టుడే):**



పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నూకల రంగారావునియమితులయ్యారు. కాంగ్రెస్ పార్టీకి మొదటి నుంచి విధేయుడిగా ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న ఆయనకు మరోసారి ఈ బాధ్యతలు అప్పగించారు.ఈ సందర్భంగా నూకల రంగారావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా పార్టీతోనే కొనసాగుతానన్నారు. పార్టీ ఆదేశాల మేరకు కార్యక్రమాల్లో పాల్గొంటూ పాల్వంచ పట్టణంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించానని తెలిపారు.రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్రతో పాటు పార్టీ బహిరంగ సభల్లో జన సమీకరణకు కృషి చేశానన్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పాల్వంచలో కాంగ్రెస్ పార్టీ విజయానికి తనవంతు కృషి చేశానని తెలిపారు.తనపై నమ్మకంతో రెండోసారి బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్నకు కృతజ్ఞతలు తెలిపారు.పాల్వంచలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని నూకల రంగారావు తెలిపారు.

## అస్వస్థతకు గురైన విద్యార్థినులను పరామర్శించిన ఆర్డీవో

### జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఘటనపై సమగ్ర విచారణ

**నారాయణపేట, సెప్టెంబర్ 19,**
**మీడియా టుడే ప్రతినిధి:**



ధన్వాడ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ కాలేజ్ బాలికల హాస్టల్‌లో శనివారం ఉదయం కలుషిత అల్పాహారం తీసుకున్న పలువురు విద్యార్థినులు అస్వస్థతకు గురై జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో ఆర్డీవో రమేష్ ఆసుపత్రిని సందర్శించి విద్యార్థినులను పరామర్శించారు. ప్రతి విద్యార్థిని వద్దకు వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఆర్డీవో, మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఘటనపై సమగ్ర విచారణ చేపట్టినట్లు ఆర్డీవో తెలిపారు. విచారణ అనంతరం బాధ్యులైన వంట ఏజెన్సీని, కేర్‌టేకర్/వార్డెన్ ను తొలగించినట్లు వెల్లడించారు. కాగా విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా, మెరుగ్గా ఉందని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంపత్ కుమార్ తెలిపారు.

## మణుగూరు డిపో నుంచి హైదరాబాద్, తిరుపతికి బస్సు సర్వీసులు.

**మణుగూరు, సెప్టెంబర్ 19(మీడియా టుడే):**



ప్రయాణికుల సౌకర్యార్థం మణుగూరు డిపో నుంచి హైదరాబాద్ బిహెచ్ఈఎల్, తిరుపతికి బస్సు సర్వీసులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ కె. శ్యాంసుందర్ తెలిపారు. మణుగూరు నుంచి ఏటూరునాగారం, హనుమకొండ మీదుగా బిహెచ్ఈఎల్‌కు ప్రతిరోజూ రాత్రి 7, 8 గంటలకు రెండు సర్వీసులు నడుస్తాయని తెలిపారు. మరో బస్సు రాత్రి 9 గంటలకు మణుగూరు నుంచి బయలుదేరి హైదరాబాద్ ఎంజీబీఎస్‌కు వెళుందని పేర్కొన్నారు.హైదరాబాద్ నుంచి మణుగూరుకు రాత్రి 8, 8.45, 9 గంటలకు తిరుగు సర్వీసులు అందుబాటులో ఉంటాయని తెలిపారు.అలాగే తిరుపతి వెళ్లే భక్తుల కోసం ప్రతిరోజూ మధ్యాహ్నం 3 గంటలకు మణుగూరు నుంచి తిరుపతికి బస్సు సర్వీసు నడుస్తుందని చెప్పారు.మణుగూరు, అశ్వాపురం, పినపాక, కరకగూడెం మండలాల ప్రజలు ఈ బస్సు సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ కె. శ్యాంసుందర్ కోరారు.

## గౌడన్ భూమి పూజ కార్యక్రమం లో పాల్గొన్న మానాల మోహన్ రెడ్డి

**నిజామాబాదు సెప్టెంబర్ 19(మీడియా టుడే ప్రతినిధి):**



రుద్రంగి మండలం ఉమ్మడి మానాల గ్రామంలో నూతనంగా మంజూరైన 30 లక్షల విలువగల ఐకేపీ గౌడన్ కి ఈరోజు భూమి పూజ చేసి పనులు ప్రారంభించిన మాజీ డిసిసి అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి ఈ కార్యక్రమంలో రిటైడ్ ఏ ఈ డి లక్ష్మణ్ ఉప సర్పంచ్ దాసర అశోక్ తూమ్ జలపతి జక్కు మోహన్ కొండ రాజేందర్ జక్కు వంశీ జూల దిలీప్ కొమ్ముల రవీందర్ లక్కాకుల శ్రీనివాస్ జక్కు లింగారెడ్డి జక్కుల లక్ష్మీ నరసయ్య పండుగ గంగాధర్ తిక్క భూమయ్య ఇండ్ల లక్ష్మయ్య క్యాతం పెద్ద గంగాధర్ లకావత్ బాలు చెదలు నవీన్ ఉమ్మడి మానాల సర్పంచ్లు ఉపసర్పంచ్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సాంస్కృతిక ప్రతిభ పురస్కార్ ఆవార్డులు

**రాయికల్-మీడియా టుడే- సెప్టెంబర్ 19:**



రాయికల్ మండల వ్యాప్తంగా ఉన్న నూతన కళాకారులు, కళారంగంలో ఇప్పటికే రాణిస్తున్న కళాకారులను ప్రోత్సహించేందుకు ప్రజా చైతన్య వేదిక- రాయికల్ ఆధ్వర్యంలో సాంస్కృతిక ప్రతిభ పురస్కార్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సంస్థ వ్యవస్థాపకులు చింతకుంట సాయికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాకారులు పాల్గొని తమలోని కళా ప్రతిభను ప్రదర్శించేందుకు చక్కటి అవకాశం కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గాయకులు, నృత్యకారులు, నటులు, దర్శకులు, రచయితలు తమ ప్రతిభను ప్రదర్శించి కళారంగంలో మరింతగా రాణించాలని ఆయన కోరారు. నటన, గాయకులు, నృత్యం, రచన వంటి వాటితో పాటు ఇతర కళ ప్రతిభ ఉన్న ఎంపిక చేసి ప్రదర్శనకు అవకాశం కల్పిస్తామని అన్నారు. ఎంట్రీ ఫీజు సింగిల్ కు 200, గ్రూప్ కు 500 చెల్లించాలని...ఎంట్రీ ఫీజు చెల్లించే స్తోమత లేని కళాకారులకు ఉచితంగా అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. ప్రతిభ ఉన్న ప్రతి కళాకారుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని... మరిన్ని వివరాల కోసం 9849909634 నంబర్‌ను సంప్రదించాలని అన్నారు.

# పోషకాలు కలిగిన ఆహారం అందించాలి



**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 19:**

పోషకాలు కలిగిన ఆహారం అందించాలని డిడబ్ల్యుఓ భాస్కర్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ తురగ సౌజన్య సూచించారు. రాయికల్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మనకు అందుబాటులో ఉన్న ఆకుకూరలు, ఆకుపచ్చ రంగులో ఉండే కూరగాయలు, బెల్లంతో కూడుకున్న పదార్థాలు, పల్లీలు, నువ్వులు బాలామృతంతో అనేక రకాలైన పదార్థాలు తయారు చేసుకోవచ్చని...అయోడిన్ ఉప్పు, చిరుధాన్యాలు ఎక్కువ మోతాదులో తీసుకోవాలని సూచించారు. పోషకాలు కలిగిన ఆహారం తీసుకుంటే ఆరోగ్యానికి శ్రేయస్కరం అన్నారు. అనంతరం క్విజ్ కార్యక్రమాన్ని నిర్వహించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తోపారపు ప్రశాంతి, బత్తిని మహేశ్వరి, సిడిపిఓ జయప్రద, డిస్టిక్ కోఆర్డినేటర్ మధు కుమార్, సూపర్వైజర్లు పద్మావతి, రాధా, అనూహ్యా, భాగ్యలక్ష్మి, మెప్మా టిఎంసి రాధ, అంగన్వాడీ టీచర్లు, ఆశాలు, గర్భిణీలు, బాలింతలు, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# ఎవరు ఎన్ని విమర్శలు చేసినా అభివృద్ధి మాత్రం ఆగదు



**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 19:**

ఎవరు ఎన్ని విమర్శలు చేసినా రాయికల్ అభివృద్ధి మాత్రం ఆగదని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ పట్టణంలో లోవోల్టేజీ సమస్య పరిష్కారానికి 30లక్షల వ్యయంతో నాలుగు డీటీఆర్‌లు ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమానికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. పేదలకు గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు అమలు చేస్తున్నారని... రాయికల్ పట్టణ, మండల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఎవరు ఎన్ని విమర్శలు చేసినా రాయికల్ అభివృద్ధి మాత్రం ఆగదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, సర్పంచులు, నాయకులు, విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పరామర్శ



**రాయికల్-మీడియా టుడే- ెప్టెంబర్ 19:**

రాయికల్ మండలం కొత్తపేట వడ్డెర కాలనీలో అనారోగ్యంతో శివరాత్రి సుమ మృతి చెందగా శనివారం బాధిత కుటుంబ సభ్యులను మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ ప్రదానకార్యదర్శి జీవన్ రెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. వీరి వెంట మున్సిపల్ చైర్మెన్ కట్కం రవీందర్, బర్కం మల్లేష్, గోపి రాజారెడ్డి, గంగాధర్ తదితరులున్నారు.

# గుడికోటలో ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు

## జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 19:**



రాయికల్ పట్టణంలోని శ్రీ చెన్న కేశవనాథ ఆలయం (త్రికూటాలయం) గుడికోటలో ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు ఈ నెల 27న ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్యాటక రంగం ప్రాధాన్యత, ఆర్థిక అభివృద్ధి, ఉపాధి కల్పన, సాంస్కృతిక మార్పిడి, సుస్థిర అభివృద్ధిలో పర్యాటక రంగం పోషించే కీలక పాత్రపై ప్రజల్లో అవగాహన కల్పించడం పర్యావరణ దినోత్సవ ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. 2026 సంవత్సరానికి "డిజిటల్ అజెండా మరియు కృత్రిమ మేధస్సుతో పర్యాటక రంగం పునర్‌రూపకల్పన" అనే థీమ్‌ను నిర్ణయించినట్లు....ఈ నేపథ్యంలో జిల్లాలోని పర్యాటక ప్రదేశాల ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేస్తూ, పర్యాటక రంగాన్ని ప్రోత్సహించే విధంగా వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

# మహ్మదాపూర్‌లో పాడి పశువుల మెగా హెల్త్ క్యాంప్

## కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో నిర్వహణ -- పశుపోషకులకు అవగాహన




మహ్మదాపూర్ గ్రామంలో పాడి రైతుల సంక్షేమం, పాడి పశువుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో మహ్మదాపూర్ గ్రామంలో పాడి పశువుల మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రేమ్ కుమార్ డిడిహెచ్ పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన చికిత్సలు, మందులు అందించారు.పశువుల ఆరోగ్యం, పాడి పరిశ్రమ అభివృద్ధి కోసం రైతులు పశువుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని కార్యక్రమ నిర్వాహకులు సూచించారు. పశువులకు సకాలంలో టీకాలు, వైద్య పరీక్షలు చేయించడంతో పాటు పౌష్టికాహారం అందించడం ద్వారా అధిక పాల ఉత్పత్తిని సాధించవచ్చని అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఎంపీఐ అధ్యక్షుడు పిట్టల క్రాంతి కుమార్ సూపర్వైజర్ రవి మాట్లాడుతూ పాడి రైతులకు అండగా నిలవడం, పశువులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఇలాంటి ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పశు వైద్య సేవలను రైతులకు మరింత చేరువ చేయాల్సిన అవసరం ఉందన్నారు. మెగా హెల్త్ క్యాంప్‌కు గ్రామంలోని పాడి రైతులు, పశుపోషకులు హాజరై తమ పశువులకు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమం పట్ల రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పిట్టల శ్రీనివాస్ విఏ తిరుపతి విఎ నరేష్ సెక్రటరీ బుర శ్రీకాంత్ టెస్టర్ సంఘం వెంకటేష్ గ్రామ రైతులు పాల్గొన్నారు

# సీనియర్ పాత్రికేయులు సయ్యద్ రసూల్ కు సన్మానం


**రాయికల్-మీడియా టుడే- సెప్టెంబర్ 19:**

రాయికల్ పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు సయ్యద్ రసూల్ ను ప్రముఖ రచయిత వేముల ప్రభాకర్ గౌడ్ ఘనంగా సన్మానించారు. రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి సహకార సంఘాల సబ్ రిజిస్ట్రార్ గా పదవీ విరమణ పొందిన రచయిత ప్రభాకర్ గౌడ్ తాను విద్యనభ్యసించిన పాఠశాలను చూడడానికి వచ్చిన సందర్భంలో పాఠశాలలో తాగునీటి సౌకర్యం ఏర్పాటుకై నిధులు విరాళంగా అందజేస్తానని ప్రకటించారు. పాఠశాల పూర్వ విద్యార్థి పత్రిక విలేఖరిగా రాణిస్తున్న సయ్యద్ రసూల్ ను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాపు




శ్రీనివాస్, ఉపాధ్యాయులు పి.రాజశేఖర్, చెరుకు మహేశ్వర శర్మ, పి రమేష్, జి తరంగిణి, ఎం రమ, పి సృజన, సిఆర్పి కె.రవీందర్, జూనియర్ అసిస్టెంట్ శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# 152 మీటర్లతో ముంపు ఉండదు



**హైదరాబాద్, సెప్టెంబరు 19**

ప్రాణహిత-చేవెళ్ల సుజల స్రవంతిలో భాగంగా తుమ్మిడిహెట్టి వద్ద 152 మీటర్ల ఎత్తుతో బ్యారేజీ నిర్మిస్తే మహారాష్ట్రలో ఒక్క గ్రామం కూడా ముంపునకు గురికాదని తెలంగాణ పేర్కొంది. 152 మీటర్ల ఎత్తునకు అనుమతించాలని కేంద్ర జలవనరుల సంఘం (సీడబ్ల్యూసీ)ను, మహారాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు ఈ నెల 1న జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాల ప్రకారం 150 మీటర్లు, 151 మీటర్లు, 152 మీటర్ల ఎత్తుతో బ్యారేజీ కడితే ముంపు లేదని నిర్ధారించే కాంటూరు మ్యాపులతోపాటు అధ్యయన నివేదికలను సీడబ్ల్యూసీకి, మహారాష్ట్ర ప్రభుత్వానికి పంపించింది. ముంపునకు సంబంధించి ఈ అధ్యయనాన్ని కేంద్ర నీటి, విద్యుత్ పరిశోధన కేంద్రం (సీడబ్ల్యూపీఆర్ఎస్) నిర్వహించింది. ఇక హైడ్రాలజీ డేటాలో మరికొన్ని మార్పులు చేసి, ఆ వివరాలను కూడా సీడబ్ల్యూసీకి, మహారాష్ట్ర ప్రభుత్వానికి పంపించనున్నారు. కాగా, వెన్‌గంగ, వార్ధా నది సంగమ ప్రాంతంలో రెండు బ్యారేజీలు కూడా ఒకే కాంప్లెక్స్‌గా ఉండనున్నాయి నది ప్రవాహానికి అడ్డంగా లంబాకారంలో బ్యారేజీల నిర్మాణం చేపట్టనున్నారు. వెన్‌గంగపై 1113.50 మీటర్ల పొడవుతోచ వార్ధాపై 867 మీటర్ల పొడవుతో బ్యారేజీ కట్టనున్నారు. ఇక తుమ్మిడిహెట్టి బ్యారేజీని 152 మీటర్ల ఎత్తుతో పట్టుబట్టి... చివరికి 150 మీటర్ల ఎత్తుకైనా మహారాష్ట్రను ఒప్పించాలని ప్రభుత్వం యోచిస్తోంది. తుమ్మిడిహెట్టి బ్యారేజీని 150 మీటర్ల ఎత్తుతో కట్టుకోవడానికి అనుమతినిప్పించాలని కోరుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీకి జూన్ 11న సీఎం రేవంత్‌రెడ్డి రాసిన లేఖ నేపథ్యంలో ఈ నెల 1నన్యూఢిల్లీలో మహారాష్ట్ర, తెలంగాణ నీటి పారుదలశాఖ కార్యదర్శులతో సీడబ్ల్యూసీ కీలక సమావేశం నిర్వహించింది. ఆ సమావేశంలో తీసుకున్న నిర్ణయాయాలను సీడబ్ల్యూసీకి పంపిపంది. 1975లో మూడు సంయుక్త ప్రాజెక్టులు1975 అక్టోబరు 6న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రల మధ్య లెండి ప్రాజెక్టు, లోయర్ పెన్ గంగా, ప్రాణహిత ప్రాజెక్టుల నిర్మాణం కోసం ఒప్పందం జరిగిందని తెలంగాణ గుర్తు చేసింది. 1978 ఆగస్టు 7న జరిగిన అంతర్రాష్ట్ర ఒప్పందం (మహారాష్ట, ఆంధ్రప్రదేశ్) ప్రకారం.. ప్రాణహితపై అనువైన స్థలంలో బ్యారేజీ నిర్మించాలనే నిర్ణయం జరిగిందని పేర్కొంది. 2010లో తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణం కోసం అవసరమైన డీపీఆర్ కోసం సీడబ్ల్యూసీ కూడా అనుమతినిచ్చిందని తెలిపింది. వాస్తవానికి తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీని 148 మీటర్ల ఎత్తుతో కట్టుకోవడానికి 2016 మార్చి 8న మహారాష్ట్రతో ఒప్పందం కూడా జరిగిన విషయం విదితమే. దీనిని అప్పట్లో 165 టీఎంసీలతో చేపట్టగా, 2015 ఫిబ్రవరి 13న హైడ్రాలజీ అనుమతి కూడా లభించింది. ఇరిగేషన్ ప్లానింగ్, అంతరాష్ట్ర క్లియరెన్స్, సెంట్రల్ సాయింట్ మెటీరియల్ రిసేర్చ్ స్టేషన్, సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు, కన్‌స్ట్రక్షన్ మిషనరీ కన్సలెన్సీ మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ అనుమతులూ వచ్చాయి. ఇక పర్యావరణ అనుమతి కోసం తెలంగాణలో 2011 ఏప్రిల్‌లో బహిరంగ విచారణ జరగగా.. మహారాష్ట్రలో మాత్రం ఈ పని పూర్తికాలేదు. హైడ్రాలజీ డేటాకు తుదిరూపునీటి లభ్యత అధ్యయనాల నివేదికకు అధికారులు తుదిరూపునిచ్చే పనిలో పడ్డారు. సీడబ్ల్యూసీ అధ్యయనాల ప్రకారమే తుమ్మిడిహెట్టి వద్ద 235 టీఎంసీల దాకా నీటి లభ్యత ఉందని తేలడంతో.. మరిన్ని వివరాలు జోడించి ఈ నివేదికను త్వరలోనే మహారాష్ట్ర, సీడబ్ల్యూసీకి ఇవ్వనున్నారు. ఆ తర్వాత ప్రాజెక్టు ప్రాథమిక సాధ్యాసాధ్యాల నివేదిక(పీఎఫ్ఆర్)ను సీడబ్ల్యూసీకి అందించి, అనుమతి సాధించిన అనంతరం డీపీఆర్‌ను దాఖలు చేయనున్నారు. ఈ ప్రక్రియ అంతా నిర్ణీత వ్యవధిలోగా పూర్తి చేయాలని నీటిపారుదలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులకు ప్రత్యేకంగా ఆదేశాలు జారీ చేయడంతో శరవేగంగా పనులు జరుగుతున్నాయి. ఇక తదుపరి సమావేశం( తెలంగాణ, మహారాష్ట్ర, సీడబ్ల్యూసీ మధ్య) ఈ నెలాఖరులో జరిగే అవకాశాలున్నాయి. ఈలోగా వివరాలన్నీ నవీకరించే పనిలో అధికారులు ఉన్నారు.

# సిలిండర్ ప్లీజ్..!!

**జనగామ, సెప్టెంబరు 19**

స్వామి, భవ్య కొత్త దంపతులు.. పెళ్లయి నాలుగు నెలలైంది. ఉద్యోగులైన వీరిద్దరూ హైదరాబాద్‌లో కొత్తగా కాపురం పెట్టారు. ఇంట్లో అన్ని వసతులున్నా వంట చేసుకునేందుకు గ్యాస్ సిలిండర్ లేదు. సరే కొత్త గ్యాస్ కనెక్షన్ తీసుకుందామంటే గ్యాస్ ఏజెన్సీలు కనెక్షన్లు ఇవ్వడం లేదు. ఫలితంగా తెలిసిన వారి దగ్గరి నుంచి అధిక మొత్తానికి సిలిండర్ తెచ్చుకొని పొదుపుగా వాడుకుంటున్నారు. వీలు చిక్కినప్పుడల్లా గ్యాస్ ఏజెన్సీల చుట్టూ తిరుగుతున్నారు. ఈ జంట మాత్రమే కాదు.. వారిలా కొత్త కాపురం పెట్టిన అనేక కొత్త జంటలు, ఉద్యోగ, ఉపాధి నిమిత్తం సొంతూళ్ల నుంచి నగరానికి, పట్టణాలకు కొత్తగా వలస వచ్చిన చాలామంది గ్యాస్ ఏజెన్సీల చుట్టూ తిరుగుతున్నారు. గ్యాస్ ఏజెన్సీలు ఆరు నెలలుగా కొత్త గ్యాస్ కనెక్షన్లు ఇవ్వకపోవడమే ఇందుకు కారణం.పశ్చిమాసియా యుద్ధ నేపథ్యంలో నిలిచిపోయిన కొత్త గ్యాస్ కనెక్షన్‌ల జారీ ప్రక్రియను ఆరు నెలలైనా ఇంకా పునరుద్ధరించలేదు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు కోటి 30 లక్షలకు పైగా గృహ వినియోగ గ్యాస్ కనెక్షన్లు ఉండగా నెలకు సగటును 58 లక్షల పైన బుకింగ్స్ జరుగుతున్నాయి. అయితే, అమెరికా-ఇరాన్ యుద్ధం మొదలైన రెండు వారాల తర్వాత దేశంలో గ్యాస్ నిల్వలు, ఇంధన నిల్వలు తగ్గిపోయాయి. దీంతో ఉన్న నిల్వలను జాగ్రత్తగా వినియోగించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ క్రమంలోనే కమర్షియల్ సిలిండర్ల జారీని కూడా కట్టడి చేసింది. అలాగే, ఇప్పటికే కనెక్షన్ కలిగిన గృహ వినియోగదారులకు ఇబ్బంది తలెత్తకుండా ఉండేందుకు గాను మార్చి నెలలో కొత్త కనెక్షన్ల జారీని ఆపేసింది.ఈ నిర్ణయం తీసుకొని ఆరు నెలలు దాటుతున్నా కొత్త కనెక్షన్ల జారీ పునరుద్ధరణపై ఇప్పటిదాకా స్పష్టత లేదు. ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చే వరకు కొత్త కనెక్షన్ జారీ చేయలేమని ఏజెన్సీల నిర్వాహకులు చేతులెత్తేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన చాలామంది ఉపాధి నిమిత్తం పట్టణ, నగర ప్రాంతాలకు వలస వెళు తున్నారు. వీరితోపాటు పెళ్లి అయి వేరు కాపురం పెట్టిన కుటుంబాలు కూడా కొత్త గ్యాస్ కనెక్షన్ల కోసం



ఎదురుచూస్తున్నాయి. తక్కువ మంది ఉన్న కుటుంబాలకు సిలిండర్ల అవసరం తక్కువగా ఉంటుంది. దీంతో చాలామంది అలాంటి వారిని గుర్తించి వారి పేరు మీద గ్యాస్ బుకింగ్ చేసుకొని వచ్చిన సిలిండర్ వాడుకుంటున్నారు. ఇందుకు గాను కనెక్షన్ దారుడికి సిలిండర్ ధరకు అదనంగా రూ.200 దాకా ఇస్తున్నారు.అప్లికేషన్‌లు బంద్‌కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, హిందుస్థాన్ పెట్రోలియం లిమిటెడ్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ కంపెనీలు ఆ అప్లికేషన్ సైట్‌ను 6నెలలుగా ఆపేశాయి. అలాగే, కొత్త దరఖాస్తులతోపాటు డబుల్ సిలిండర్ల జారీపైనా ఆంక్షలు అమలు చేస్తున్నట్టు సమాచారం. డబుల్ సిలిండర్ కనెక్షన్‌ఉన్న పలువురు అవసరానికి మించి సిలిండర్ బుక్ చేసుకొని వాణిజ్య అవసరాలకు ఇస్తున్నట్లు తెలియడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.